అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 09-5-2024

సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 10 సంచిక : 129

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

16 పేజీలు వెల : 6.50



రైతులన్నా, రాష్ట్రమన్నా.. ప్రధానికి లెక్కేలేదు



(మొదటిపేజీ తరువాయి)

మోడీ మళ్లీ హామీ ఇస్తున్నారు. గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్‌లో మాట ఇస్తే వాయిదాలు వేస్తుండేనా..? రైతులన్నా.. మన రాష్ట్రం అన్నా.. మోడీకి లెక్క లేదు. నమ్మించి మోసం చేయొచ్చని అనుకుంటున్నారు. రైతాంగానికి మాట ఇచ్చి మోసం చేసిన కవితను బండ కేసి కొట్టిర్రు. ఈసారి అరవింద్‌కు కర్రుకాల్చి వాత పెట్టాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం ఆర్మూర్, నిజామాబాద్‌లో నిర్వహించిన రోడ్‌షోలు, కార్నర్ సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

దేవుడి పేరుతో ఓట్లు అడగడం ప్రలోభ పెట్టడం బీజేపీకి భావ్యమా అని ప్రశ్నించారు. తాము దేవుళ్లను కొలువలేమా.. ఎల్లమ్మకు, పోశమ్మకు, మైసమ్మకు కోడిని కోసినం.. కల్లు పోసినం.. భక్తి గురించి, పూజ గురించి బీజేపీ వాళ్లే మనకు చెప్పాలా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిని, మనలను మోసం చేయాలని చూస్తున్నారని, మరొక్కసారి చెప్తున్నా.. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలని, బజార్ల దేవుడి ఫొటో పెట్టి ఓట్లు అడిగేవాడిని బిచ్చగాడు అంటారని ఎద్దేవా చేశారు. ధర్మాన్ని కాపాడుకోవాలన్నా, రైతుల సమస్యలు తీర్చుకోవాలన్నా, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

6వ తేదీనే రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు

రైతు భరోసా నిధులు వస్తలే అని కేసీఆర్ అంటున్నాడని, 9వ తేదీలోగా వేయకపోతే అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలని, వేస్తే తాను ముక్కురాస్తానని కేసీఆర్ సవాల్ విసిరారని, 9వ తేదీ కాదు.. 6వ తేదీనే రాష్ట్రంలో ఉన్న 69 మంది లక్షల రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు వేశామని తెలిపారు. సవాల్ విసురుడు కాదు.. సవాల్ మీద నిలబడాలని అన్నారు. రైతుభరోసా నిధులు వేసినం.. రైతుల ఖాతాల్లో చూడండి. మాట ఇస్తే.. తల తెగిపడ్డా వెనక్కు తీసుకోనని స్పష్టంచేశారు. ఎన్ని కేసులు పెట్టినా.. జైలుకు పంపినా నిటారుగా నిలబడి కొట్లాడి ఇందిరమ్మ రాజ్యం తెచ్చినట్టు తెలిపారు. హరీశ్‌రావు రైతు రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారని, పంద్రాగస్టులోగా చేస్తానని మాట ఇచ్చినట్టు చెప్పారు. కానీ హరీశ్‌రావు చేయలేవని అంటున్నాడని, పంద్రాగస్టున దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్టు రైతులకు నిధులు వేసి సిద్దిపేటకు పట్టిన శనీశ్వర్‌రావును వదిలిస్తానని స్పష్టం చేశారు. నాయకులు వచ్చి రైతు సమస్య పరిష్కరిస్తామని, కొట్లాడుతామని అంటున్నారని, జీవన్‌రెడ్డి స్వతహాగా రైతు అని, చీకటి పడితే ఎక్కడున్నా ఇంటికి వెళ్లి సాగు పనులు చూసుకుంటుండేవాడని తెలిపారు. ఆయనకు మించి రైతుల గురించి ఇంకా ఎవరికి ఎక్కువ తెలుసని ప్రశ్నించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలు చేస్తే.. హర్యానా, పంజాబ్ నుంచి లక్షలాది మంది రైతులు మోడీ మెడలు వంచారని గుర్తుచేశారు. అలాంటి తెగువ నిజామాబాద్, ఆర్మూర్ ప్రాంత రైతులకు ఉందని, ఆత్మగౌరవం కోసం ఆఖరి వరకు కొట్లాడుతారని అన్నారు. కాబట్టి రైతు పక్షపాతి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్నర్ మీటింగ్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్వర్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీకి రాహుల్ గుబులు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపింది. కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, పేద కుటుంబాల్లో వృద్ధ మహిళలకు నగదు బదిలీ వంటి హామీలను కూడా కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో చేర్చింది. కాగా భాగస్వామ్యపక్షమైన జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ రాసలీలల వీడియోలపై ప్రధాని ఇప్పటి వరకూ పెదవి విప్పలేదు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు టిక్కెట్ ఇస్తే విమర్శలొస్తాయని... ఆయన కుమారుడిని బీజేపీ పోటీకి దింపింది. ఇలాంటప్పుడు బీజేపీ తన మ్యానిఫెస్టోలో మహిళలకు ఎలాంటి హామీలు ఇవ్వగలదని ఆశించగలం? దేశంలో కులగణనను, సామాజిక-ఆర్థిక సర్వేను చేపడతామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. మోడీ మాత్రం తాను ఓబీసీననే విషయాన్ని ప్రతిపక్షం గుర్తించడం లేదని వాపోతున్నారు.

బీజేపీ దృష్టంతా '400 ప్లస్' పైనే

బీజేపీ తన ఎన్నికల ప్రచారాన్ని ప్రతిపక్షాలపై దాడికే పరిమితం చేస్తోంది తప్ప ప్రజా సమస్యలను పట్టించు కోవడం లేదు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం డిమాండ్ చేస్తుంటే ఆ పార్టీ తన మ్యానిఫెస్టోలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి నిర్దిష్ట ప్రణాళికను వివరించలేదు. ధరల పెరుగుదలను కూడా బీజేపీ నేతలు పట్టించుకోవడం లేదు. ఆ పార్టీ నాయకుల మాటలన్నీ '400 ప్లస్' పైనే. కాంగ్రెస్ పార్టీ కనీసం 272 సీట్లకు కూడా పోటీ చేయడం లేదని, అలాంటప్పుడు ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందని మోడీ ప్రశ్నించారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ 320 స్థానాల్లో పోటీ చేస్తోంది. మిగిలిన స్థానాలను ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు వదిలేసింది. అదే ఇప్పుడు మోడీని భయపెడుతోంది.

40 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి

- పీఆర్సీ చైర్మెన్‌కు టీఆర్టీఎఫ్ ప్రతిపాదనలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 40 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పీఆర్సీని ఇవ్వాలని టీఆర్టీఎఫ్ కోరింది. ఈ మేరకు పీఆర్సీ చైర్మెన్ ఎన్ శివశంకర్, సభ్యులు బి రామయ్యకు మంగళవారం హైదరాబాద్‌లో వేతన సవరణ ప్రతిపాదనలను ఆ సంఘం గౌరవాధ్యక్షులు మానేటి ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, చీఫ్ ప్యాటర్న్ లక్కిరెడ్డి సంజీవరెడ్డి నేతృత్వంలో సమర్పించారు. 2022-23 జాతీయ వార్షిక ద్రవ్యోల్బణ రేటు 6.8 శాతం, తెలంగాణలో 8.7 శాతం ఉందని తెలిపారు. ఈ కారణంగా వస్తువు సేవల ధరలు ఊహించనంతగా పెరిగాయని పేర్కొన్నారు. కొనుగోలు శక్తి తగ్గి ఉద్యోగులు, ఉపాధ్యాయుల నిజవేతనాలు పడిపోతున్నాయని వివరించారు. సీపీఎస్ రద్దుకు పీఆర్సీ కమిటీ సిఫారసు చేయాలని కోరారు. సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్ల మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని తగ్గించాలని సూచించారు. రిటైర్మెంట్ గ్రాట్యుటీ రూ.28 లక్షలుండాలని తెలిపారు. అప్రయత్న పదోన్నతి 5/10/15/20/25 ఏండ్లుగా మార్చాలని పేర్కొన్నారు. హెచ్‌ఆర్‌ఏ పాత పద్ధతిని పునరుద్ధరించి మారుమూల ప్రాంతాల్లో ఉన్న నాలుగో తరగతి ఉద్యోగులకు ప్రత్యేక అలవెన్సు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్టీఎఫ్ నాయకులు సుంకిశీల ప్రభాకర్‌రావు, మారెడ్డి అంజిరెడ్డి తున్నూరి సురేష్, షద్రక్, కుషాల్, ప్రణీత్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానిపై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

- ఆర్‌ఆర్ ట్యాక్స్ పేరిట మోడీ తప్పుడు ఆరోపణలు చేశారని వినతి
- కాళేశ్వరం కామెంట్లపైనా కంప్లైంట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాని మోడీపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. బుధవారం కరీంనగర్‌లో జరిగిన సభలో ప్రధాని తప్పుడు ఆరోపణలు చేశారని ఆ పార్టీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మెన్ జి.నిరంజన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో నాణ్యతా లోపాలు, అవినీతిపై కాంగ్రెస్ ఎలాంటి చర్యలు తీసుకోలేదంటూ మోడీ చేసిన ఆరోపణలను ఖండించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి కాళేశ్వరానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. విజిలెన్స్, న్యాయ విచారణలు కొనసాగుతున్నాయనీ, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వాస్తవాలు తెలుసుకోకుండా ప్రధాని నిరాధారమైన ఆరోపణలు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఆర్‌ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారని పరోక్షంగా రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ పై ప్రధాని వ్యక్తిగత దూషణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక ఆర్ ఇక్కడ వసూలు చేసి ఢిల్లీలోని మరో ఆర్‌కి పంపుతున్నారన్నారని కాంగ్రెస్ నాయకుల ప్రతిష్టను దెబ్బతీసేలా మోడీ విమర్శలు చేశారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రమాదం పొంచివుందనీ, ఆయా వర్గాలకు చెందిన రిజర్వేషన్లను ముస్లింలకు బదిలీ చేశారంటూ మోడీ తప్పుడు ఆరోపణలు చేశారని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ప్రధానీ చేసిన వ్యాఖ్యలను గమనించి, ఆయనపై తగిన చర్య తీసుకోవాలని ఈసీని కోరారు.

వాసవీ శ్రీనిలయం ప్లాట్ ఓనర్స్ మెయింటనెన్స్ కమిటీ ఏర్పాటు

- మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా కట్టా భరత్ : ఉపాధ్యక్షునిగా గర్లపాటి రవీందర్ రెడ్డి





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ ఎల్.బీ.నగర్‌లోని ఆర్టీసీ కాలనీ చింతల్‌కుంటలో గల వాసవీ శ్రీనిలయం ప్లాట్ ఓనర్స్ మెయింటనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీకి ఇటీవల పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. మొత్తం 12 మందితో గల ఈ పాలకవర్గంలో అధ్యక్షునిగా కట్టా భరత్, ఉపాధ్యక్షునిగా గర్లపాటి రవీందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. వీరిద్దరే ప్రస్తుతానికి ఆఫీస్ బేరర్లుగా ఉన్నారు. ఈ పాలకవర్గం పదవిలో మూడేండ్ల పాటు ఉంటుంది. డి.హర్షవర్ధన్ రెడ్డి, కొత్త శ్రీకాంత్, అలకొండ వెంకట్ రెడ్డి, ఎం.ఎస్.బాలాజీ, గోవిందు ఉమ, తోట విజయలక్ష్మి, అక్బర్ షేక్, తిరునగరి వెంకట అచ్యుతరాం, తుంగతుర్తి సంజీవరావు, చావ పరమేశ్వరీ పాలకవర్గంలో ఉన్నారు. ఈ సందర్భంగా కట్టా భరత్ మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న సొసైటీ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననీ, దాని అభివృద్ధికి శాయశక్తులా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. కాగా ఈ ఎన్నికల్లో కట్టా భరత్‌కు అత్యధికంగా 333 ఓట్లు, డి.హర్షవర్ధన్ రెడ్డికి 322, గర్లపాటి రవీందర్ రెడ్డికి 306, కొత్త శ్రీకాంత్ కు 299, అలకొండ వెంకట్ రెడ్డికి 270, ఎం.ఎస్.బాలాజీకి 263, గోవిందు ఉమకు 242, తోట విజయలక్ష్మికి 240, అక్బర్ షేక్‌కు 230, తిరునగరి వెంకట అచ్యుతరాంకు 230, తుంగతుర్తి సంజీవ రావుకు 225, చావ పరమేశ్వరికి 216 ఓట్లు వచ్చాయి.


అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 09-05-2024 సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 129 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు వెల : 6.50



బీజేపీ ఓటమి స్పష్టం
వారితో కలవడం టీడీపీకే నష్టం

- కమలానికి జగన్ సహకరిస్తున్నారు : తాడేపల్లి, గన్నవరం సభల్లో ఏచూరి

అమరావతి : దేశంలో మోడీ ఓటమి స్పష్టమైందని, అందుకనే ఆయన మిత్రులైన అదానీ, అంబానీలను తిట్టడం మొదలుపెట్టారని, మూడు దశలుగా జరిగిన పోలింగులో మోడీ ప్రభావం పూర్తిగా తగ్గిందనేది తేలిపోయిందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. కాంగ్రెస్, సీపీఐ, ఇండియా వేదిక పార్టీలు బలపరిచిన సీపీఐ(ఎం) మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంటు సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, గన్నవరం సీపీఐ(ఎం) అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ బుధవారం గన్నవరం, తాడేపల్లిలో జరిగిన సభల్లో ఆయన పాల్గొన్నారు. తాడేపల్లిలో సీపీఐ(ఎం) గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, గన్నవరంలో కృష్ణా జిల్లా కార్యదర్శి వై నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. తొలుత 'నయవంచన' పుస్తకాన్ని ఆవిష్కరించారు. దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నా, లౌకిక ప్రజాతంత్ర పునాదులను కాపాడుకోవాలన్నా ఇండియా వేదికలోని పార్టీల అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. దేశాన్ని కాపాడుకోవాలంటే ఇండియా వేదిక తప్ప మరొకటి లేదని ...7లో



మోడీకి రాహుల్ గుబులు పట్టుకున్నట్టుంది. పడుకున్నా..నిద్ర లేచినా ఉలిక్కిపడుతున్నట్టుంది. అందుకే ప్రచారసభల్లో అభివృద్ధి అంశాలు ప్రస్తావించకుండా.. రాహుల్ ప్రసంగాలు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోపైనే ఫోకస్ చేస్తున్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న మోడీ సర్కార్‌ను హిందూత్వ అంశం గట్టెక్కిస్తుందనుకుంటే..ఇపుడు ప్రజాసమస్యల ముందు బీజేపీకి పరాభవం తప్పదన్న సంకేతాలొస్తున్నాయి.

మోడీకి రాహుల్ గుబులు
రాముడు గట్టెక్కించలేడని డౌట్..!

- ప్రజాసమస్యల ముందు కొట్టుకుపోయిన హిందూత్వ
- కాంగ్రెస్ మ్యానిఫెస్టోపైనే ఫోకస్

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. ఇప్పటికే మూడు దశల పోలింగ్ పూర్తయింది. పోలింగ్ సరళిని గమనించిన బీజేపీలో '400 ప్లస్' ఆశలు పూర్తిగా సన్నగిల్లిపోయాయి. అందుకే ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా 'సంపద పంపిణీ'పై కాంగ్రెస్ మ్యానిఫెస్టోను లక్ష్యంగా ఎంచుకొని ఆరోపణలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల సంపదను, ఆస్తులను గుంజుకొని వాటిని దేశంలోని ముస్లింలకు పంపిణీ చేస్తుందని ఆయన ఆరోపిస్తున్నారు. సంపద పంపిణీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గతంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ మెజారిటీ హిందువుల ఓట్లను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఏముంది?

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో సంపద పున:పంపిణీపై నేరుగా ప్రస్తావన లేదు. ఆ పార్టీ ఎన్నికల ప్రణాళిక ఏం చెప్పిందంటే.... " సంపద, ఆదాయాల్లో పెరుగుతున్న అసమానతలను రాజకీయాల్లో అవసరమైన మార్పులు తీసుకు రావడం ద్వారా నివారిస్తాం. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా సామాజిక-ఆర్థిక, కులగణన చేపడుతుంది. కులాలు, ఉప కులాలు, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను గణించడానికి ఈ సర్వే చేపడతాము. ఈ సమాచారం ఆధారంగా కార్యాచరణకు ఎజెండాను రూపొందిస్తాము." అని చెప్పింది.

ఇవే అంశాలను రాహుల్ ప్రజలకు వివరిస్తున్నారు. కులగణన నుండి తీసుకున్న సమాచారం సంక్షేమ, సామాజిక భద్రతా పథకాల అమలుకు దోహదపడుతుందని అంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోటాను పెంచుతామని హామీ ఇస్తున్నారు.

> దేశాన్ని దశాబ్ద కాలం పాలించిన ప్రధాని మోడీ ముచ్చటగా మూడోసారి తనకు ఓటేసేందుకు ప్రజలకు ఓ కారణం చెప్పారు. అదే 'జోడెద్దులు'. ఇదేం కారణమని అంటారా? మోడీ ఈ నెల 1న గుజరాత్‌లోని బనస్కాంతలో ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించారు. అందులో ఆయన ఏమన్నారంటే... " మీకు రెండు ఎద్దులు ఉన్నాయనుకోండి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే వాటిలో ఒక దానిని తీసుకుంటుంది. అప్పుడు మీ దగ్గర ఒకటే మిగులుతుంది. మీ పిల్లలకు మిగిలిన ఆ ఒక్కదానినే ఇవ్వాల్సి ఉంటుంది.... " ఇది మోడీ చెప్పిన ఎద్దుల కథ. ఈ కథకు ఆయన అనేక విశేషణాలు కూడా జోడించారు. 'మీ భూమిని కాంగ్రెస్ లాక్కుంటుంది. మీ బంగారాన్ని గుంజుకుంటుంది. మీ మంగళసూత్రాలు తీసుకుంటుంది. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇవన్నీ ఉన్నాయి' అని ఆయన చెప్పుకొచ్చారు. దీనిని బట్టి మనకు అర్థమవుతోంది ఏమంటే ఈ ఎన్నికల పోరు ఒకే ఒక మ్యానిఫెస్టో... అది కూడా కాంగ్రెస్ మ్యానిఫెస్టోపైనే జరుగుతోంది. బీజేపీ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలనే కథలుగా వక్రీకరించి చెబుతోంది

మోడీ వక్రభాష్యం

కాంగ్రెస్ పార్టీ వైఖరి ఇంత స్పష్టంగా ఉన్నప్పటికీ ఆ పార్టీ మ్యానిఫెస్టోను, రాహుల్ ప్రసంగాలను మోడీ వక్రీకరిస్తున్నారు. ప్రజల సంపదను, హిందూ మహిళల బంగారు ఆభరణాలను గుంజుకొని ముస్లింలకు పంపిణీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద కుట్ర పన్నిందని ఆయన ఆరోస్తున్నారు. పనిలో పనిగా ముస్లింలను ఆయన చొరబాటుదారులు, అధిక సంతతి కలిగిన వారుగా నిందిస్తున్నారు. నిరుద్యోగం, అధిక ధరలు వంటి సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే మోడీ ఇలా అబద్ధాలు చెబుతున్నారని, విద్వేష ప్రసంగాలు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పట్టభద్రులు, డిప్లొమా హోల్డర్లకు అప్రెంటీస్‌షిప్, 30 లక్షల ప్రభుత్వోద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో నిర్దిష్టమైన హామీ ఇచ్చింది. బీజేపీ యువతకు ఉద్యోగావకాశాలు పెంచుతానని మాత్రమే చెప్పింది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పిస్తానని కాంగ్రెస్ చెబుతుంటే రైతులకు ఏటా ఇస్తున్న ఆరు వేల రూపాయల సాయాన్ని కొనసాగిస్తానని బీజేపీ ...2లో

రైతులన్నా, రాష్ట్రమన్నా.. ప్రధానికి లెక్కేలేదు
నమ్మించి మోసం చేయొచ్చనుకుంటుండు

- ఓటుతో కర్రుకాల్చి వాత పెట్టాలి
- 6వ తేదీనే 69 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు
- కేసీఆర్ ముక్కు నేలకు రాస్తావా..?
- మాట ఇస్తే తలనరుక్కుంటా
- పంద్రాగస్టుకు రైతు రుణమాఫీ : ఆర్మూర్, నిజామాబాద్ కార్నర్ సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-ఆర్మూర్, నిజామాబాద్‌సిటీ

"పోయిన సారి ఎన్నికల్లో ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని గుండు అరవింద్ బాండ్ పేపర్ రాసిచ్చిండు. రాజ్‌నాథ్ సింగ్‌ను పిలిపించి మాట ఇచ్చిండు. ఆయన గెలిచి ఐదేండ్లయింది. మోడీ గెలిచి పదేండ్లయింది. కానీ ఇప్పటికీ పసుపు బోర్డు రాలేదు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు వచ్చినయ్. ఈసారి పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ...2లో



మళ్లీ అదే తీరు..
తెలంగాణకు ఏం చేస్తారో చెప్పని మోడీ..

- అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధమని ఎద్దేవా
- దేశవ్యాప్తంగా రేవంత్, రాహుల్ ట్యాక్స్‌పైనే చర్చంటూ వ్యాఖ్య
- వేములవాడ రాజన్న ఆలయంలో మోడీ ప్రత్యేక పూజలు
- దక్షిణకాశీ వేములవాడకు కనీస హామీనివ్వని ప్రధాని
- శామ్ పిత్రోడా వ్యాఖ్యలపై ఖండన
- వరంగల్, మహబూబాబాద్, కరీంనగర్ సభల్లో ప్రధాని

నవతెలంగాణ - కరీంనగర్, వరంగల్ ప్రాంతీయ ప్రతినిధులు / వరంగల్ / వేములవాడ / వేములవాడ రూరల్

రాష్ట్రంలో అవినీతికి కేరాఫ్‌గా మారిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధమని, ఇక్కడ సంపదంతా ఆర్ఆర్ (రేవంత్, రాహుల్) ట్యాక్స్ పేరుతో సగం హైదరాబాద్‌కు, మరోసగం ఢిల్లీకి చేరుతోందని ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. వర్ణ వివక్షను సహించేది లేదని, రాష్ట్రపతి ...7లో

భువనగిరిలో సీపీఐ(ఎం)ను గెలిపించాలి
మోడీ మళ్ళీ గెలిస్తే రాజ్యాంగానికి ప్రమాదం

- దేశంలో ఇక ఎన్నికలనేవే ఉండవు
- ప్రజాస్వామ్య భారతం ప్రశ్నార్థకమవుతుంది
- అందుకే బీజేపీని చిత్తుగా ఓడించాలి
- బీజేపీ తేవాలనుకున్న కార్పొరేట్ రాజ్యాన్ని అడ్డుకోవాలి
- మిగిలిన 16 స్థానాల్లో కాంగ్రెస్‌ను బలపరుస్తున్నాం..: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- ఇబ్రహీంపట్నంలో అభ్యర్థి జహంగీర్‌తో కలిసి రోడ్‌షో



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

దేశంలో మూడోసారి మోడీ గెలిస్తే భారత రాజ్యాంగానికి ప్రమాదమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఇక ఎన్నికలనేవే ఉండబోవని చెప్పారు. ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, అందుకే బీజేపీని చిత్తుగా ఓడించాలని తెలిపారు. భువనగిరిలో సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో అభ్యర్థి జహంగీర్‌తో కలిసి రోడ్డు షో నిర్వహించారు. ఉదయం ఇబ్రహీంపట్నం మండలం నాగన్‌పల్లిలో ప్రారంభమైన బైక్ ర్యాలీ.. పోల్కంపల్లి, జాజోని బావులు, నెర్రపల్లి, దండుమైలారం, ముకునూరు, రాయపోలు గ్రామాల్లో ప్రచారం చేసింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ...7లో

కమలం ఎజెండాలో పేదల సంక్షేమమేది?
అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్

- ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క హామీ నెరవేర్చలే
- ఈ వయస్సులో ఏం సాధిస్తానని మదన్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లాడు
- వెంకట్రామిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయం: గజ్వేల్, నర్సాపూర్, దుండిగల్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్



నవతెలంగాణ-నర్సాపూర్/దుండిగల్

"అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. మరోవైపు కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ఎజెండాలో పేదల సంక్షేమమే లేదు.." అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పార్లమెంట్ ...6లో

జేపీ నడ్డాకు సమన్లు

- వారం రోజుల్లోగా బెంగళూరులో విచారణకు హాజరవ్వాలని ఆదేశం వివరాలు 6లో
- అమిత్ మాలవియా, విజయేంద్రకూ నోటీసులు

కూలిన బతుకులు

- భారీ వర్షానికి గోడకూలి ఏడుగురు కార్మికులు మృతి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో ఘటన
- మరో చోట నాలాలో కొట్టుకొచ్చిన రెండు మృతదేహాలు వివరాలు 6లో

హర్యానాలో రాజకీయ సంక్షోభం

- మెజారిటీ కోల్పోయిన బీజేపీ సర్కార్
- ప్రభుత్వాన్ని రద్దు చేసి, ఎన్నికలు జరపాలని కాంగ్రెస్ డిమాండ్
- కుర్చీ వదలబోనన్న సీఎం సైనీ

వివరాలు 6లో

నవతెలంగాణ

ప్రవర్తన అద్దం లాంటిది. ప్రతి మనిషి ప్రతిబింబం అందులో కనిపిస్తుంది - గోథె

గురువారం 9 మే 2024
www.navatelangana.com

సంపాదకీయం

నిగ్గు తేల్చాలి...



అన్నం ఉడికిందా, లేదా? అని తెలియడానికి ఒక్క మెతుకు పట్టుకుంటే తేలిపోతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి చూస్తే గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో నిర్మితమైన ప్రాజెక్టుల బాగోతం బయటపడుతుంది. వచ్చే వర్షాకాలాన్ని తట్టుకోలేదని జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ(ఎన్‌డీఎస్ఏ) స్పష్టం చేసింది. అవినీతి, అవకతవకలు జరిగాయని విజిలెన్స్ ఇప్పటికే చెప్పేసింది. దాదాపు రూ. లక్ష కోట్ల విలువైన ప్రజాధనాన్ని ఖర్చుచేసి

> 'తిలాపాపం తలా పిడికెడు' అన్నట్టు బీఆర్ఎస్ సర్కారు పాపంలో కేంద్రంలోని బీజేపీ సర్కారుకూ భాగముంది. ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చేక్రమంలో డీపీఆర్‌ను సరిగ్గా పరిశీలించ లేదు. క్షేత్రస్థాయి సందర్శన అసలే లేదు. తీరా బ్యారేజీలో పగుళ్లు, బుంగలు బయటపడ్డాక గగ్గోలు పెడుతున్నదా పార్టీ. సరైన సమాచారం ఇవ్వలేదంటూ నోరుపారేసు కుంటున్నది. అందులో సీడబ్ల్యూసీ, ఎన్‌డీఎస్ఏతో పాటు నదుల అనుసంధాన సంస్థకు చైర్మెన్‌గా ఉంటూ బీజేపీకి కొమ్ముకాస్తున్న వ్యక్తి ఒకరు.

కేసీఆర్ సర్కారు కట్టిన ప్రాజెక్టు పేకమేడ కావడం ఆశ్చర్యం, ఆందోళనకు గురిచేస్తున్నది. కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నయా తెలంగాణకు దిష్టిబొమ్మలుగా మిగిలిపోనున్నాయా? లేక రూ.8 వేల కోట్లతో ప్రాణహితకు మేడిగడ్డ వద్దే మళ్లీ పాత పథకానికి శ్రీకారం చుడతారా అనేది తేలాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ఒక విధానం నిర్ణయం తీసుకుంటేగాని స్పష్టత రాదు.

వచ్చే వానాకాలం వరదలకు మేడిగడ్డ బ్యారేజీ నిలబడుతుందనే గ్యారంటీ లేదనీ, గేట్లు తెరిచే ఉంచాలని ఎన్‌డీఎస్ఏ పేర్కొన్నది. దీంతో అవినీతి, అవకతవకల స్థాయి ఏపాటిదో ఇట్టే అర్థమవుతున్నది. బ్యారేజీ రేడియల్ గేట్లలో రెండు పూర్తిగా తెరుచుకునే అవకాశం లేదు. సిమెంటు కాంక్రీట్(సీసీ) బ్లాకులు తీసేసి మళ్లీ కొత్తగా అమర్చాల్సి ఉంది. అప్రాన్, గ్రౌటింగ్ తదితర పునరుద్ధరణ పనులతోపాటు ఇసుక మేటలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ వరద నీటిని సజావుగా సాగేలా చూడాలని ఎన్‌డీఎస్ఏ సూచించింది. కానీ, పరిస్థితి చేయిదాటిపోయి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. మరో రెండు,మూడు రోజులూ పడే అవకాశమూ ఉంది. అటు గోదావరి, ఇటు ప్రాణహితకు వరదలు భారీగానే ఉంటాయని ఎన్‌డీఎస్ఏ సైతం చెప్పింది. ఇంత స్వల్ప సమయంలో మరమ్మతులు చేయడం సాధ్యమా? సాగునీటి పారుదల శాఖ యుద్ధ ప్రాతిపదికన చేయించగలదా? చేస్తే పాత కాంట్రాక్టర్‌తో చేయిస్తారా ? లేక సర్కారు మరోసారి ప్రజాధనాన్ని అప్పనంగా కుమ్మరించాలా? అనే అనుమానాలు, ప్రశ్నలు ప్రజల మెదళ్లను తొలుస్తున్నాయి.

2019నుంచే మేడిగడ్డకు నష్టం వాటిల్లిడం ప్రారంభమైందని నివేదిక పేర్కొన్నది. నదులకే నడక నేర్పామంటూ జబ్బలు చరుచుకున్న కేసీఆర్ సర్కారు, ఇప్పుడు ఏమని సమాధానం చెబుతుంది? కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) ప్రకారం కాళేశ్వరానికి రూ. లక్ష కోట్లు ఖర్చుపెట్టారు. ఇంకా రూ.45 వేల కోట్లు సర్దితేగాని ప్రాజెక్టు పూర్తికాదని చెప్పింది. ఇప్పుడీ పగుళ్లు, బుంగలతో అనుకోని ఉపద్రవం ముందుకొచ్చింది. అనధికారిక అంచనా ప్రకారం మరో రూ. 20 వేల నుంచి రూ. 25 వేల కోట్లు మరమ్మతుల కోసం ఈ ప్రాజెక్టుకు అవసరపడతాయని సమాచారం. ఈ నేపథ్యంలో ఈ నిధులతో ఉమ్మడి రాష్ట్రం నుంచి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిగా చేపట్ట వచ్చని ఐదునెలల రేవంత్ సర్కారు తొలి నుంచి అంటూనే ఉంది. రూ.లక్షల కోట్లు వ్యయం చేసి కట్టిన ప్రాజెక్టులు గాలివాటానికి కొట్టుకుపోతుంటే గుడ్లప్పగించి చూడాల్సిన పనిలేదు.

శరవేగంగా, న్యాయబద్ధంగా ఆయా కమిటీలు, జ్యూడిషియల్ విచారణ నివేదికలు తెప్పించుకుని అక్రమార్కుల భరతం పట్టాలి. అంతుతేల్చాలి, ఆటకట్టించాలి. ప్రాజెక్టు డిజైన్లు, ప్రణాళికల దగ్గర నుంచి అప్రమత్తంగా ఉండాల్సిన అధికారగణం, పాలకుల అడుగులకు మడుగులొత్తి తెలంగాణకు కడుపుకోతను మిగిల్చారు. 'తిలాపాపం తలా పిడికెడు' అన్నట్టు బీఆర్ఎస్ సర్కారు పాపంలో కేంద్రంలోని బీజేపీ సర్కారుకూ భాగముంది. ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చేక్రమంలో డీపీఆర్‌ను సరిగ్గా పరిశీలించ లేదు. క్షేత్రస్థాయి సందర్శన అసలే లేదు. తీరా బ్యారేజీలో పగుళ్లు, బుంగలు బయటపడ్డాక గగ్గోలు పెడుతున్నదా పార్టీ. సరైన సమాచారం ఇవ్వలేదంటూ నోరుపారేసు కుంటున్నది. అందులో సీడబ్ల్యూసీ, ఎన్‌డీఎస్ఏతో పాటు నదుల అనుసంధాన సంస్థకు చైర్మెన్‌గా ఉంటూ బీజేపీకి కొమ్ముకాస్తున్న వ్యక్తి ఒకరు.

తెలంగాణ పట్ల, రాష్ట్రానికి ఇచ్చే నిధుల పట్ల పదేండ్లుగా మోడీ సర్కారు చూపుతున్న వివక్ష అంతా ఇంతాకాదు. చివరకు కాళేశ్వరం, మిషన్ భగీరథకు నిధులివ్వా లంటూ నిటి ఆయోగ్ సిఫారసు చేసినా, మోడీ సర్కారు పెడచెవిన పెట్టింది. అయినా అలయ్, బలయ్ చేసుకుంటూ తొమ్మిదేండ్లు సహవాసం చేసిన కేసీఆర్ చివర్లో మేల్కొంటే ఎలా? మతోన్మాద పిశాచిని నెత్తినెక్కించు కుని దొంగ దొస్తానా చేస్తే ఫలితం ఇలాగే ఉంటుంది. తాజా ఎన్నికల బస్సుయాత్రలో మొత్తుకుంటే ఎవరికి ప్రయోజనం? కాళేశ్వరం అవకతవకలను సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకిని చంద్రఘోష్ నేతృత్వంలోని జ్యుడిషియల్ కమిషన్ నిగ్గు తేల్చేనా?

ఎన్నాళ్లో వేచిన
ఉదయం ఇది!
కొత్తగా తెల్లారినా
కొత్త పొద్దు కోసం
కోటీ ఆశలతో ఉత్కంఠ భరిత
మనసుల్ని గుప్పిట బిగించి
ఎన్నికల రణక్షేత్రానికి తరలి
వస్తున్నారంతా

సిబ్బంది పోలింగ్ సామాగ్రి
సిద్ధం చేసుకొంటుంటే
సీలు వేసిన ఇనుప బ్యాలెట్
బాక్సులు శూన్యాన్ని కండ్లుగా
చేసికొని ఖాళీ పొట్టలతో
అవురావురంటున్నాయి.

'నవోదయం'




రాలే ఓటు ఫలాల కోసం
ఎదురుచూస్తున్నాయి!
డబ్బై ఏడేండ్ల
స్వేచ్ఛా విహంగం
ఒక్కసారి వెనుతిరిగి
చూసుకుంటే
వంకర టింకర
అపభ్రంశ ముళ్లబాటల
పయనంలో వెనుకబాటు,
గాయాల ఆనవాళ్లే
ఎక్కువ వెక్కిరిస్తున్నాయి..
పాత తప్పిదాలకు పాతరేసే
సరైన సమయమిదే!

బాధ్యతగల రాజకీయాలకు
నిస్వార్థప్రజాఆకాంక్షలు తోడైతే
బ్యాలెట్ బాక్సుల్లో
వెలుగులు చిమ్ముతూ
మనం కలలుగనే
నవభారతం
తప్పక ఉదయిస్తుంది..!!

-భీమవరపు పురుషోత్తమ్
సెల్ : 9949800253

ఫాసిజాన్ని ఓడించగలిగేది సోషలిజమే



ఆర్. రఘు
9490098422

నేడు ప్రపంచ వ్యాపితంగానే ఫాసిస్టు శక్తులు విజృంభిస్తున్నాయి. పచ్చిమితవాద, నయా ఫాసిస్టు శక్తులు మన దేశంలో లాగానే టర్కి, నెదర్‌ల్యాండ్స్, ఇజ్రాయిల్, అర్జెంటీనా వంటి దేశాల్లో అధికారంలోకి వచ్చాయి. అభివృద్ధి చెందిన ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, అమెరికా వంటి దేశాలలో సైతం మితవాదులు బలపడుతున్నారు. ఉదారవాద ప్రజాస్వామ్యం ఈ క్రమంలో బలహీనపడుతున్నది. దాని స్థానంలో మితవాద, నయాఫాసిస్టు శక్తులకు దారి కల్పించడం 21వ శతాబ్దంలో ఓ ముఖ్య పరిణామం. ఈ నేపథ్యంలో ఫాసిజంను ఎదుర్కోవడం, తుదముట్టించడం గురించి తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. తీవ్రమైన కృషి కూడా జరుగుతున్నది. అందువలన ఈ సందర్భంలో 'మే 9 విక్టరీడే' గురించి ఒకసారి మననం చేసుకోవాలి.

విక్టరిడే కు - ప్రపంచ జేజేలు

ప్రతిదేశంలోనూ విక్టరీ డేలు వుంటాయి. కాని మే 9 ప్రపంచ మనవాళి యావత్తు విజయోత్సవం జరుపుకోవాల్సిన రోజు. ఆరేండ్లు సాగిన రెండో ప్రపంచ యుద్ధం 1945 మే 9న ముగిసింది. సోవియట్ ఎర్రసైన్యం నాజీ ఫాసిస్టు హిట్లర్ (జర్మనీ) సైన్యాన్ని తరిమి తరిమి కొట్టింది. ప్రంపచాన్నే గడగడలాడిస్తున్న జర్మనీ ఫాసిస్టు సైన్యం ఎర్రసైన్యం దాడికి మే 9న లొంగిపోయింది. నరరూప రాక్షసుడు హిట్లర్ ఓటమి భరించలేక తన ప్రియురాలితో కలిసి ఆత్మహత్య చేసుకుని చచ్చాడు. యావత్ ప్రపంచం ఊపిరి పీల్చుకుంది. ఫాసిస్టు హిట్లర్ ఆక్రమించుకున్న 10 దేశాలను, దాదాపు 12 కోట్ల మంది జనాభాని సోవియట్ యూనియన్ తొలి కార్మిక వర్గ రాజ్యం విముక్తి చేసింది. మే8 వ తేదీన బ్రిటన్ అధినేత చర్చిల్ సోషలిస్టు రష్యా ప్రజలకు పంపిన సందేశంలో "నాజీ నియంతను మీ భూ భాగం నుండి తరిమికొట్టడంలో సాధించిన విజయాలకు హృదయ పూర్వకంగా మా అభినందనలు తెలుపుకొంటున్నాను." అని పేర్కొన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ "మార్షల్ స్టాలిన్, ఐరోపా ఖండంలో యుద్ధం విజయవంతంగా ముగించినందుకు మీ దేశ ప్రజల ధైర్య, సాహసాలకు ప్రశంశలు, ప్రేమభిమనాలు పంపుతున్నాను" అన్నారు. సామ్రాజ్యవాద దేశాల నాయకులే కాదు విముక్తి చెందిన దేశాల నాయకులు కూడా సోషలిస్టు రష్యాకి అశేషత్యాగాలు గావించిన సోవియట్ ప్రజలను లేనోళ్ల పొగడటం జరిగింది. యూగోస్లావియా నాయకుడు జోసఫ్ టిటో " మానవ జాతిని కాపాడి, దానికి మంచి భవిష్యత్‌ను ప్రసాదించిన ఎర్రసైన్యానికి , రష్యా ప్రజలకు మా దేశ ప్రజల జేజేలు" అన్నారు. ఆస్ట్రియా దేశాధినేత " రష్యాలోని సోషలిస్టు వ్యవస్థ, ఎర్రసైన్యం మమ్మల్ని ప్రపంచాన్ని కాపాడినందుకు మేము మా భవిష్యత్ తరాలు కూడా ఎంతో రుణపడి వుంటాము." అని నాడు ప్రకటించారు. ఇటలీ, ఈ యుద్ధంలో హిట్లర్ పక్షాన వుండింది. సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్స్ సాధించిన ఈ ఘన విజయం సందర్భంగా రష్యన్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నాము" అని ఆ దేశ ప్రజలు ప్రకటించారు.

ఫాసిజం - సామ్రాజ్యవాదం - సోషలిజం

ఈ మూడు విడదీయరానివి. సామ్రాజ్యవాద దశను వివరిస్తూ లెనిన్ "ఇది పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అత్యున్నత దశ, ఇది సోషలిస్టు విప్లవాల దశ" అని నిర్వచించారు. సోషలిజాన్ని, సోషలిస్టు వ్యవస్థను అంతం చేయాలన్నది ఫాసిస్టు లక్ష్యం. దాని పుట్టుక నుండి ఇది కనబడుతూనే వుంది. 1939-45వరకు ఆరేండ్లపాటు సాగిన రెండో ప్రపంచ యుద్ధంలో నాలుగేండ్లు (22జూన్ 1941 నుండి) ఫాసిస్టు జర్మనీకి, సోషలిస్టు రష్యాకు మధ్యే యుద్ధం సాగింది. రెండు శిబిరాలుగా ఏర్పడి తమ లాభార్జనకు, భూమండలాన్ని పంచుకోవడానికి సాగిన మొదటి ప్రపంచ యుద్ధం (1914-18) ముగిసిన 20 ఏండ్లలోనే సామ్రాజ్య వాదులు తమలో తాము తన్నుకుని మరల ప్రపంచాన్ని భయానకమైన యుద్ధంలోకి లాగారు. అమెరికా, ఇంగ్లండ్ ఫ్రాన్స్‌లు ఒక వైపు, జర్మనీ, ఇటలీ, జపాన్‌లు మరోవైపు. ఆనాటికి జరిగిన మరో ముఖ్యమైన రెండు పరిణామాలు మన దృష్టిలో వుండాలి. 1. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసేనాటికి (1917) తొలి కార్మికరాజ్యం, సోషలిస్టు వ్యవస్థ రష్యాలో ఏర్పడి వున్నాయి. నిజానికి ఈ తొలి కార్మిక రాజ్యం అవతరించగానే తమ దేశం ప్రపంచం యుద్ధం నుండి వైదొలుగుతుందని ప్రకటించడం తోనే యుద్ధం ముగిసింది. ఇక రెండవది ఫాసిజం పుట్టుక, రష్యాలో సోషలిస్టు విప్లవం జయప్రదమై రష్యా అప్రతిహతంగా ముందుకు సాగుతుంటే పెట్టుబడిదారి ప్రపంచం ఆర్థిక సంక్షోభంలోకి దొర్లిపోయింది. ప్రపంచ మానవాళి చూపు సోషలిజం వైపు మళ్లింది. అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు ఆవిర్భవించాయి. మార్క్సిస్టు సిద్ధాంతం ఔన్నత్యం విస్తరించనారంభించింది. ఈ పురోగమనాన్ని నిలువరించడానికి సామ్రాజ్య వాదం పుట్టించిన సిద్ధాంతమే ఫాసిజం. కమ్యూనిస్టు పార్టీలకు ప్రతిగా అనేక దేశాల్లో ఫాసిస్టు పార్టీలు పుట్టుకొచ్చాయి. ఇటలీలో ముస్సోలినీ, జర్మనీలో హిట్లర్, జపాన్‌లో టోజో, స్పెయిన్‌లో ఫ్రాంకో, పోర్చుగల్ సల్జార్‌ల నాయకత్వాన ఫాసిజం విజృంభించింది. సరిగ్గా ఆ కాలంలోనే (1925) మనదేశంలో ఫాసిస్టు సంస్థ ఆర్ఎస్ఎస్ పుట్టింది. ఫాసిజాన్ని, దాని ప్రమాదాన్ని నాటి ఉదారవాద ప్రజాస్వామ్య వాదులూ, సోషల్ డెమెక్రాట్లు అంటే అనేక బూర్జువా మధ్యేవాద పార్టీలు గుర్తించలేదు. కానీ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సరిగ్గా గుర్తించింది. " ఫాసిజం శ్రామిక జన బాహుళ్యంపై పెట్టుబడి చేసే అతిక్రూరమైన దాడి. ఫాసిజం అది అతినీచమైన జాతిఉన్మాదం. పచ్చి మితవాదానికి పరాకాష్ట. ఫాసిజం అనేది ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం. కార్మికవర్గం, విప్లవోన్ముఖమైన రైతాంగం, మేధావులపై కక్ష తీర్చుకునే ఉగ్రవాద సంస్థ. విదేశస్తులపై విద్వేషం విరజిమ్మే సంస్థ అని "కమ్యూనిస్టు ఇంటర్నేషనల్, సోవియట్ యూనియన్లు ప్రకటించాయి. ఈ పరిపక్వమైన అవగాహన వల్లనే ఫాసిజం ప్రమాదం నుండి ప్రపంచాన్ని రక్షించింది.

> సరిగ్గా ఆ కాలంలోనే (1925) మనదేశంలో ఫాసిస్టు సంస్థ ఆర్ఎస్ఎస్ పుట్టింది. ఫాసిజాన్ని, దాని ప్రమాదాన్ని నాటి ఉదారవాద ప్రజాస్వామ్యవాదులూ, సోషల్ డెమెక్రాట్లు అంటే అనేక బూర్జువా మధ్యేవాద పార్టీలు గుర్తించలేదు. కానీ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సరిగ్గా గుర్తించింది. " ఫాసిజం శ్రామిక జన బాహుళ్యంపై పెట్టుబడి చేసే అతిక్రూరమైన దాడి. ఫాసిజం అది అతినీచమైన జాతిఉన్మాదం. పచ్చి మితవాదానికి పరాకాష్ట. ఫాసిజం అనేది ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం. కార్మికవర్గం, విప్లవోన్ముఖమైన రైతాంగం, మేధావులపై కక్ష తీర్చుకునే ఉగ్రవాద సంస్థ. విదేశస్తులపై విద్వేషం విరజిమ్మే సంస్థ అని "కమ్యూనిస్టు ఇంటర్నేషనల్, సోవియట్ యూనియన్లు ప్రకటించాయి.ఈ పరిపక్వమైన అవగాహన వల్లనే ఫాసిజం ప్రమాదం నుండి ప్రపంచాన్ని రక్షించింది.



మరో పక్క ప్రపంచ యుద్ధానికి పరిస్థితులు దారితీస్తున్నా సామ్రాజ్యవాద దేశాలు ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటూ కూడా ఫాసిజం, సోషలిజాన్ని నాశనం చేస్తుందన్న విశ్వాసాన్ని ప్రకటిస్తూ వచ్చారు. ఇంగ్లండ్ ప్రధాని చర్చిల్ 1927లో ఓ సభలో మాట్లాడుతూ " నేను ఇటలీ దేశస్తుడనై వుంటే మీతోపాటు ఫాసిస్టుగా కచ్చితంగా వుండేవాడిని." లెనినిజం అనే మృగం ఆకలికి, కోరికలకి వ్యతిరేకంగా మీరు చేస్తున్న పోరాటంలో చివరివరకు మీతో వుండేవాడిని" అని ఫాసిజాన్ని ప్రశంసిం చడం మన గమనంలో వుండాలి. అంతేకాదు, యుద్ధం ప్రారంభమై ఫాసిస్టు హిట్లర్ దేశదేశాల్ని ఆక్రమిస్తూ ముందు కొస్తున్నాడు, కలిసిరండని రష్యన్ కమ్యూనిస్టు ప్రభుత్వం పదేపదే కోరినా అమెరికా, ఇంగ్లండ్‌లు స్పందించకుండా ఉండిపోయాయి. బీరాలు పల్కిన ఫ్రాన్స్ హిట్లర్ పాదాక్రాంతం అయిపోయింది. ఇంగ్లాండ్ ఇక తమదేశం బలికానున్నదని వణికిపోతున్న తరుణంలో హిట్లర్ ఉన్న పళంగా యుద్ధాన్ని రష్యా పైకి మళ్లించాడు. అప్పటికీ మిత్రదేశాలు స్పందించకపోగా సోషలిస్టు రష్యా నాశనం చేయబడితే తమ వర్గ ప్రత్యర్థి అంతం అయిపోతాడని కలలుకన్నారు. అమెరికా నాటి అధినేత (తర్వాత కాలంలో ఆ దేశ అధ్యక్షుడైన) హరీట్రూమన్ " యుద్ధంలో జర్మనీ గెలిచేటట్లు వుంటే రష్యాకు, రష్యా గెలిచేటట్లుంటే జర్మనీని బలపర్చుదాం. ముందు వాళ్లలో వాళ్లని కొట్టుకుని ఎంత మందిని చంపుకుంటారో చంపుకోనీ" అనడం బట్టి వారి అసలు ఉద్దేశం అర్థమవుతుంది.

ఏమైనా రష్యానే గెలిచింది

సామ్రాజ్యవాదులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, సోషలిస్టు రష్యా ఒంటిచేతి మీద ఫాసిస్టు జర్మనీని మట్టి కరిపించింది. రెండు కోట్ల మంది రష్యన్‌లు ఈ యుద్ధంలో సోషలిస్టు వ్యవస్థను కాపాడుకోవడానికి, ఫాసిజం నుండి ప్రపంచ మానవాళిని రక్షించడానికి ప్రాణతర్పణ చేసారు. అసమాన్యమైన యుద్ధ వ్యూహంతో, ప్రజాబలంతో, శక్తివంతమైన సోషలిస్టు సిద్ధాంత పటిమతో రష్యా దాని అధినేత కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వాన జర్మనీ సైన్యాన్ని ఫాసిస్టు శక్తుల్ని మట్టి కరిపించగలిగారు. ఇక యుద్ధంలో రష్యా విజయం తథ్యమని తేలిపోవడంతో అమెరికా, ఇంగ్లండ్‌లు మల్లగుల్లాలు పడ్డాయి. 1945 ఏప్రిల్ 1న చర్చిల్ " రష్యాగెలిస్తే ప్రజల మనస్సులో రష్యా స్థానం బలంగా పెరుగుతుంది. ఇది మనకు నష్టం కదా! అందువలన ఇక మనం రంగంలోకి దిగాలి. ఇక లోపాయికారిగా జర్మనీ సైన్యం రష్యాను చుట్టముట్టడాన్ని చూసీచూడకుండా వదిలేయకూడదు." అని సందేశం పంపాడు.

> ఉదారవాద ప్రజాస్వామ్యం క్రమంగా బలహీనపడుతూ ఓగుణాత్మకమైన పరిణామంగా ఫాసిజం తెరపైకి వస్తుంది అంటారు ఫాస్టర్. వలసకార్మికుల పైన (కాందిశీకుల పైన) మహిళలు, పర్యావరణ వాదులు, ట్రాన్స్‌జండర్‌ల పైన వారి హక్కుల పైన కార్మిక/ కర్షక ఉద్యమాల పైన విషం కక్కుతూ, భౌతిక దాడులు చేస్తూ ప్రారంభమైన ఫాసిజం జాతి ఉన్మాదాన్ని రెచ్చగొట్టి అందలం ఎక్కుతుంది. ప్రముఖ కమ్యూనిస్టు సిద్ధాంతకారుడు రజనీపామిదత్ తన గ్రంథం "ఫాసిజం- సాంఘిక విప్లవం"లో "బూర్జువా ప్రజాస్వామ్యంపై ఆధారపడి ఫాసిజాన్ని ఓడించలేము. కార్మిక వర్గం పీడిత వర్గాలను కలుపుకుని చేసే పోరాటాల ద్వారానే ఫాసిజాన్ని తుదముట్టించగలం" అన్న మాటలు గుర్తుంచుకుందాం.

ఈ చరిత్ర ఏం చెబుతోంది!!

ఫాసిజం ఏ రూపంలో వున్నా, ఏ దేశంలోనైనా దాన్ని అంతిమంగా ఓడించగలిగేది సోషలిస్టు శక్తులే. ఫాసిజం అనేది అనుకోని ఓ చారిత్రక ఘటన కాదు. పెట్టుబడి వ్యవస్థ ఆర్థిక సంక్షోభంలో కూరుపోయే సందర్భంలో ఆ వర్గ పాలనే సంక్షోభంలోకి దిగిపోయేటప్పుడు వచ్చే రాజకీయ విధానం. ఈ క్రమంలో ఉదారవాద ప్రజాస్వామ్యం క్రమంగా బలహీనపడుతూ ఓగుణాత్మకమైన పరిణామంగా ఫాసిజం తెరపైకి వస్తుంది అంటారు ఫాస్టర్.

వలసకార్మికుల పైన (కాందిశీకుల పైన) మహిళలు, పర్యావరణ వాదులు, ట్రాన్స్‌జండర్‌ల పైన వారి హక్కుల పైన కార్మిక/ కర్షక ఉద్యమాల పైన విషం కక్కుతూ, భౌతిక దాడులు చేస్తూ ప్రారంభమైన ఫాసిజం జాతి ఉన్మాదాన్ని రెచ్చగొట్టి అందలం ఎక్కుతుంది. ప్రముఖ కమ్యూనిస్టు సిద్ధాంతకారుడు రజనీపామిదత్ తన గ్రంథం "ఫాసిజం- సాంఘిక విప్లవం"లో "బూర్జువా ప్రజాస్వామ్యంపై ఆధారపడి ఫాసిజాన్ని ఓడించలేము. కార్మిక వర్గం పీడిత వర్గాలను కలుపుకుని చేసే పోరాటాల ద్వారానే ఫాసిజాన్ని తుదముట్టించగలం" అన్న మాటలు గుర్తుంచుకుందాం. ■

మేడిగడ్డ వదిలేస్తే ఏమవుతుంది?



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

ప్రాణహిత-చెవేళ్ల పథకాన్ని రీ-డిజైన్ చేసి 02మే2016 జూన్ 19న కాళేశ్వరం పేరుతో సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో 13 జిల్లాలు, 7 లింక్‌లు, 56 ప్యాకేజీలు, 3 బ్యారేజీలు, 14 జలశయాలు, 31 లిఫ్టులు, 1832 కి.మీ కాల్వలతో పునర్ నిర్మాణం చేపట్టారు. 3 బ్యారేజీలలో గోదావరి నదిపై ఎల్లంపెల్లికి 108 కి.మీ దిగువన, ప్రాణిహిత నది గోదావరిలో కలిసిన తరువాత మేడిగడ్డ వద్ద 16.17 టిఎంసీలతో బ్యారేజీ నిర్మాణం చేపట్టారు. దానికి ఎగువన 46 కి.మీ దూరంలో అన్నారం బ్యారేజ్ 10.87 టిఎంసీలతోనూ, అన్నారం బ్యారేజ్‌కి ఎగువన 31.5 కి.మీ దూరంలో సుందిల్ల ప్రాజెక్టు 8.56 టిఎంసీలతో చేపట్టారు. సుందిల్ల నుండి 31 కి.మీ దూరంలో ఉన్న ఎల్లంపెల్లి ప్రాజెక్టులోకి పంపిణీ చేయాలి. 195 టిఎంసీలకు మేడిగడ్డ నుండి గోదావరి ఎగువకు అనగా అన్నారం, సుందిల్ల, ఎల్లంపెల్లి ప్రాజెక్టుకు లిఫ్ట్ చేయాలి. ఇదిగాక 20 టిఎంసీలు గోదావరిలో లభ్యత ఉంటుంది. 25 టిఎంసీల భూగర్భ జలాలతో కలిపి 240 టిఎంసీల లభ్యత ఉంటుందని ప్రాజెక్టు సర్వే చేసిన ఢిల్లీ ప్రభుత్వ సంస్థ వ్యాప్‌కోస్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ప్రకారం మేడిగడ్డ బ్యారేజ్, పంపుహౌజ్, అన్నారం బ్యారేజ్, పంపుహౌజ్, సుందిల్ల బ్యారేజ్ పంపుహౌజ్ నిర్మాణం చేపట్టారు. మార్చి 2022 నాటికి 3 బ్యారేజీలకు, 3 పంపుహౌజ్‌లకు కలిపి రూ.17,941.75 కోట్లు వ్యయం చేశారు. ఈ మూడు బ్యారేజీలకు 2,623.68 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం.

ఏడాదిలో 90 రోజులు ఈ లిఫ్టులు పని చేస్తాయి. మేడిగడ్డ నీటిని 17 పంపులతో కన్నెపెల్లి పంపుహౌజ్ నుండి అన్నారానికి లిఫ్టు చేయాలి. విద్యుత్ చార్జీ యూనిట్ రూ.6.30 చొప్పున నిర్ణయించారు. రోజుకు 203.02 మిలియన్ యూనిట్లు అవసరం కాగా, విద్యుత్ చార్జీలకు ఏటా రూ.10,374.56 కోట్లు కావాలి. నిర్వహణ వ్యయం రూ.10,647.26 కోట్లు అవసరమని కాగ్ నివేదిక వెల్లడించింది. ఈ ప్రాజెక్టును ఎల్లంపెల్లి నుండి మల్లన్నసాగర్ ద్వారా కొండపోచమ్మ వైపు ఒక లైను, మల్లన్న సాగర్ నుంచి చిట్యాల (గంధమల్ల, బస్వాపురం రిజర్వాయర్‌లు) వరకు ఒక లైను ద్వారా 14 జలాశయాలను నిర్మించాలి.

కాగ్ నివేదిక ఏం చెప్పింది?

ఈ ప్రాజెక్టు ద్వారా 169 టిఎంసీలు సాగుకు, 16 టిఎంసీలు పారిశ్రామిక అవసరాలకు, 30 టిఎంసీలు హైదరాబాద్ పట్టణానికి, 10 టిఎంసీలు దారి పొడువున ఉన్న గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలి. మార్చి 2022 నాటికి రూ.86,788.06 కోట్లు వ్యయం చేశారు. ఇందులో రూ.55,807.86 కోట్లు వివిధ సంస్థల ద్వారా అప్పులు తెచ్చారు. ఈ అప్పులకు 7.8 శాతం నుండి 10.9 శాతం వడ్డీ చెల్లించాలి. 2035-36 నాటికి అసలు రూ.87,369.89 కోట్లు, రూ.54,174.70 కోట్లు వడ్డీకింద మొత్తం రూ.1,41,544.59 కోట్లు 14 ఏండ్లలో చెల్లించాలి. ఈ మొత్తం నిర్వహణ వ్యయం లెక్కవేసినప్పుడు ఎకరానికి ఒక పంటకు రూ.40వేల ఖర్చు అవుతుంది. ప్రభుత్వం మొదటి 3 బ్యారేజీలకు పెట్టిన పెట్టుబడిలో 70 శాతం రుణాలు తెచ్చి పెట్టారు. అందువల్ల ఏటా రైతులపై ప్రభుత్వం చెల్లించాల్సిన రుణాలకు అదనపు భారాలు వేయాల్సి వస్తున్నది. ఇంత భారాన్ని తెలంగాణ ప్రజలు, రైతులు భరించగలరా? ఇంత వ్యయం చేసి నిర్మాణం చేసినప్పటికీ మేడిగడ్డ బ్యారేజీలో 7వ బ్లాకులోని 18, 19, 20, 21 పియర్స్ 4 ఫీట్ల లోతుకు కుంగిపోయాయి. అంతేగాక అన్నారం బ్యారేజీకి బుంగ పడి నీరు దిగువకు వస్తున్నది.



> ఈ లోపాలపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ శాఖతో విచారణ చేపట్టింది. జస్టిస్ పినాకి చంద్రఘోష్‌తో జూడీషియల్ విచారణకు కమిషన్ వేసింది. కేంద్ర ప్రభుత్వం జాతీయ డ్యాం సెఫ్టీ ఆథారిటీ ద్వారా విచారణ జరిపించింది. పై మూడు కమిషన్లు జరిపిన విచారణలో మేడిగడ్డ నుండి సుందిల్ల వరకు గల ఎత్తిపోతల పథకాలు పనికి రావని నిర్ధారణకు వచ్చాయి. కానీ, జస్టిస్ చంద్రఘోష్ ఏప్రిల్ 28న "మేడిగడ్డను అట్లా వదిలేస్తే ఎట్లా ? అని" ఆశ్చర్యాన్ని ప్రకటించాడు. ఇంత డబ్బు వ్యయం చేసి చేసిన నిర్మాణాన్ని వదిలివేస్తే జరిగే నష్టానికి బాధ్యులెవరు? అన్న ఆలోచనతో జస్టిస్ ఆ ప్రకటన చేసి ఉండవచ్చు. కానీ ప్రాజెక్టు జీవిత పర్యంతం ప్రతియేట ఎకరాకు రూ.40వేలు వ్యయం చేయడం ప్రభుత్వానికి సాధ్యమవుతుందా అన్న విషయాన్ని ఆలోచించలేదు. పైగా గోదావరి నది ఇసుక తిన్నెలపై నిర్మాణం చేసిన బ్యారేజీల జీవిత కాలం ఎంత కాలం ఉంటుంది. శాస్త్రీయంగా విచారించాల్సిన అవసరం ఉంటుంది.

అన్నారం బ్యారేజీ ముందుగల నిర్మాణాలు బుంగ ద్వారా దిగువకు కొట్టుకు వచ్చాయి. సుందిల్ల బ్యారేజీ కూడా నిర్మాణ లోపాలు ఉన్నట్లు గుర్తించారు.

ఈ లోపాలపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ శాఖతో విచారణ చేపట్టింది. జస్టిస్ పినాకి చంద్రఘోష్‌తో జూడీషియల్ విచారణకు కమిషన్ వేసింది. కేంద్ర ప్రభుత్వం జాతీయ డ్యాం సెఫ్టీ ఆథారిటీ ద్వారా విచారణ జరిపించింది. పై మూడు కమిషన్లు జరిపిన విచారణలో మేడిగడ్డ నుండి సుందిల్ల వరకు గల ఎత్తిపోతల పథకాలు పనికి రావని నిర్ధారణకు వచ్చాయి. కానీ, జస్టిస్ చంద్రఘోష్ ఏప్రిల్ 28న "మేడిగడ్డను అట్లా వదిలేస్తే ఎట్లా ? అని" ఆశ్చర్యాన్ని ప్రకటించాడు. ఇంత డబ్బు వ్యయం చేసి చేసిన నిర్మాణాన్ని వదిలివేస్తే జరిగే నష్టానికి బాధ్యులెవరు? అన్న ఆలోచనతో జస్టిస్ ఆ ప్రకటన చేసి ఉండవచ్చు. కానీ ప్రాజెక్టు జీవిత పర్యంతం ప్రతియేట ఎకరాకు రూ.40వేలు వ్యయం చేయడం ప్రభుత్వానికి సాధ్యమవుతుందా అన్న విషయాన్ని ఆలోచించ లేదు. పైగా గోదావరి నది ఇసుక తిన్నెలపై నిర్మాణం చేసిన బ్యారేజీల జీవిత కాలం ఎంత కాలం ఉంటుంది. శాస్త్రీయంగా విచారించాల్సిన అవసరం ఉంటుంది.

మేడిగడ్డకు ప్రత్యామ్నాయం ఉందా?

2008లో నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖర్‌రెడ్డి ప్రాణహిత నుండి కాళేశ్వరం వరకు గల 116 కి.మీ కాలువ ద్వారా 165.38 టిఎంసీల నీటిని లిఫ్టు చేయాలని పథకం రూపొందించి 2014 నాటికి రూ.8వేల కోట్లు వ్యయం చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద 150 అడుగుల ఎత్తుతో బ్యారేజీ నిర్మించాలని మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం జరిగింది. కానీ వెంటనే ప్రారంభించకపోవడం వల్ల మహారాష్ట్రలో ప్రభుత్వం మారడం, తుమ్మిడిహెట్టి వల్ల ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి ప్రాజెక్టుకు అనుమతించకపోవడం జరిగింది. కానీ, 148 అడుగుల ఎత్తు నిర్మాణం చేపట్టడానికి అంగీకారం తెలిపారు. 148 మీటర్ల ఎత్తులో మహారాష్ట్రలో 3,990 ఎకరాలు తెలంగాణలో 434 ఎకరాలు ముంపునకు గురవుతాయి. అందుకు పరిహారం చెల్లించాలి. 116 కి.మీ కాలువ (తుమ్మిడి హెట్టి - ఎల్లంపెల్లి)లో మైలారం వద్ద లిఫ్టు ఏర్పాటు చేయాలి. దానికి 332.64 మిలియన్ యూనిట్లు మాత్రమే కావాలి. యూనిట్ చార్జి రూ.6.30లు అయినప్పటికీ ఏటా వ్యయం 212.89 కోట్లు ఖర్చు అవుతుంది. 1 టిఎంసీకి రూ.1.33 కోట్లు వ్యయం చేయాలి. మేడిగడ్డ లిఫ్టు ద్వారా 1 టిఎంసీకి రూ.8.61 కోట్లు వ్యయం చేయాలి. మొత్తం తుమ్మిడిహెట్టి నుండి ఎల్లంపెల్లి వరకు గల కాలువ, తుమ్మిడి హెట్టి బ్యారేజీ కలిపి 8,603 కోట్లు మాత్రమే వ్యయం జరుగుతాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ఆదిలాబాద్ తూర్పు ప్రాంతంలోని 1.56 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించవచ్చు. అంతేగాక ఎల్లంపెల్లి నుండి శామీర్‌పేట వరకు (శామీర్‌పేట నుండి చెవేళ్ల వరకు గల డిజైన్‌నే ప్రస్తుత డిజైన్‌గా మార్చారు. ఎల్లంపెల్లిని మినహాయించి శామీర్‌పేట తో ముగింపు చేశారు. తుమ్మిడిహెట్టి నుండి ఎల్లంపెల్లి వరకు అతి తక్కువ నిల్వతో 165 టిఎంసీల నీటిని వినియోగించవచ్చు. ఎల్లంపెల్లి తరువాత గల మిడ్ మానేర్ మినహా మిగిలిన అనంతరగిరి, మల్లన్నసాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ, బస్వాపురం రిజర్వాయర్‌లను 1 నుండి 3 టిఎంసీల వరకు నీటి నిల్వకు గత కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ రూపొందించింది. ఆ డిజైన్‌ను మార్చి 50 టిఎంసీలతో మల్లన్న సాగర్ చేపట్టారు. 20 గ్రామాలను నిర్వాసితులు చేసి నిర్మించిన మల్లన్న సాగర్ దిగువన భూమి నిలువుగా చీలి ఉన్నదని ఎప్పుడైనా భూకంపాలు వచ్చే అవకాశం ఉన్నదని భూగర్భ శాఖ నివేదికలు చెప్తున్నాయి. ఇంత భారీ ప్రాజెక్టు నిర్మాణం చేసినప్పుడు అన్ని శాఖల సర్వేలను గమనంలోకి తీసుకోవాలి. గత ప్రభుత్వం డిజైన్ ప్రకారం నిర్మాణం చేసినచో ప్రభుత్వం పైనేగాక సాగు నిర్వహణ వ్యయం చాలా వరకు తగ్గుతుంది.

ఏం చేయాలి?

ప్రస్తుత మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీలను వినియోగించడం వల్ల కలిగే భారాల కన్న తుమ్మిడి హెట్టి నుండి కర్జెల్లి, సురగపెల్లి, మైలారం ద్వారా ఎల్లంపెల్లికి నీటిని తేవడం తక్కువ వ్యయంతో కూడుకున్నది. ఏటా నిర్వహణ వ్యయం కూడ చాల తక్కువ. అంతేగానీ, నిర్మాణం జరిగిన ప్రాజెక్టులను వదిలివేయడం, కొంత భారమైన ప్రాజెక్టు జీవిత పర్యంతం ఆ భారాన్ని మోయడం సాధ్యం కాదు. 2015లోనే అనంతరాములు, మరి నలుగురు ఇంజనీర్లు రీ-డిజైన్‌ను వ్యతిరేకిస్తూ నోటు ఇచ్చారు. అంతేగాక కేంద్ర ఇరిగేషన్ శాఖ సలహాదారు ఎదిరే శ్రీరాం కూడా తుమ్మిడి హెట్టి వద్ద 160 టిఎంసీల నికర జలాల లభ్యత ఉన్నట్లు నివేదిక ఇచ్చారు.

ఇవన్ని శాస్త్రీ యంగా పరిశీలించ కుండా టీ(బీ)ఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టు ను ప్రారంభించి నిధుల దుర్వినియోగానికి పాల్పడిం ది. ఇప్పటికైన తుమ్మిడిహెట్టి నుండి ఎల్లంపెల్లికి గల పాత డిజైన్‌లోని ఐదవ ప్యాకేజీని అనగా 71 కి.మీ నుండి 116వ కి.మీ వద్ద గల ఎల్లంపెల్లికి నిర్మాణం పూర్తి చేయాలి. అలాగే తుమ్మిడి హెట్టి వద్ద 150 అడుగుల ఎత్తుతో బ్యారేజీ నిర్మించాలి. ఈ పనులు పూర్తి చేయడానికి ప్రస్తుతం చేయ తలపెట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల రిపేర్లకన్న తక్కువ వ్యయమవుతుంది. ఇంజనీర్ల నివేదికలను పరిశీలించి తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును చేపట్టడం లాభదాయకంగా ఉంటుంది. ■

మోడీ పాలనలో బ్రిటీష్ రాజ్ లాంటి పరిస్థితులు

- ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసే సంస్థలన్నీ నిర్వీర్యం : ప్రియాంక గాంధీ



లక్నో : ప్రధాని మోడీ హయాంలో దేశంలో బ్రిటిష్ రాజ్ తరహా పరిస్థితులు నెలకొంటున్నాయనీ, ప్రభుత్వ విధానాలతో కోటీశ్వరులకే మేలు జరుగుతున్నదని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. కేంద్రంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ విధానాలు పేదలను దృష్టిలో ఉంచుకుని రూపొందించటం లేదనీ, కోటీశ్వరులకు మేలు చేసేలా తయారైందని చెప్పారు. నేడు భారత్‌లో అసమానత పరిస్థితి దారుణంగా ఉన్నదని అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయని ఆమె గుర్తు చేశారు. తన సోదరుడు, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న యూపీలోని రాయ్‌బరేలీ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి "ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసే అన్ని సంస్థలు.. మీడియా, పార్లమెంటు వంటివి నిర్వీర్యమవుతున్నాయి. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ ప్రజల హక్కులను బలోపేతం చేసేందుకు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారు. ప్రజల హక్కులను హరించే స్వతంత్ర భారత ప్రభుత్వం ఏర్పడే రోజు వస్తుందని వారికి తెలియదు" అని ఆమె కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కోట్లాది ప్రజల జీవితాలను మార్చే రిజర్వేషన్ లాంటి వ్యవస్థను కల్పించే రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. భాష, ప్రవర్తన, చర్యలు నాసిరకంగా ఉన్న వ్యక్తి నేడు ప్రధాని కుర్చీపై కూర్చోవటం దేశ దౌర్భాగ్యమని ఆమె అన్నారు. "మేము ఎల్లప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తాం. అభివృద్ధి చెందిన, సంపన్నమైన రాయ్‌బరేలీ గురించి కలలు కన్నాం. మాకు అవకాశం వచ్చినప్పుడు, మేము రాయ్‌బరేలీలో ఉపాధి, అభివృద్ధి అవకాశాలను సృష్టించాం. కానీ మోడీ ప్రభుత్వం మేము ప్రారంభించిన అనేక ప్రాజెక్టులను మూసివేసింది" అని ప్రియాంక గాంధీ అన్నారు.

రాయ్‌బరేలి లోక్‌సభ నియోజకవర్గానికి ఈనెల 20న పోలింగ్ జరగనున్నది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఇక్కడ నుంచి 5,34,918 ఓట్లతో గెలుపొందారు. ఆమె సమీప ప్రత్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్ 3,67,740 ఓట్లను సాధించి బలమైన పోటీనిచ్చారు. రాహుల్ గాంధీ 2004 నుంచి 2019 వరకు లోక్‌సభలో పొరుగున ఉన్న అమేథీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 2019లో ఆయన బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓటమిని చవి చూశారు.

అంతులేని విషం

- హిందూత్వ శక్తుల గ్రూపులు, యూట్యూబర్ల కథనాలే మూలం
- 'ఆ వర్గం'పై ప్రజల్లో ప్రతికూలత కలిగేలా తీవ్ర ప్రచారం
- ఇందుకు కవిత్వాలు, పాటలనూ వదలని కాషాయపార్టీ
- ప్రధాని మోడీ, బీజేపీ తీరుపై మేధావులు, సామాజిక కార్యకర్తల ఆగ్రహం



న్యూఢిల్లీ : గత కొన్నేండ్లుగా మోడీ పాలనలో ఒక వర్గానికి వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం సాగింది. ముఖ్యంగా, కరోనా కాలంలో ఆ వర్గం వారిని సూపర్ స్ప్రెడర్స్(కరోనా మహమ్మారి వ్యాప్తిని వేగంగా వ్యాప్తి చెందించేవారు)గా కొన్ని హిందూత్వ శక్తులు తీవ్ర ప్రచారం చేశాయి.

బీజేపీ అనుకూల మీడియా, యూట్యూబ్ ఛానెళ్లు సైతం ఈ ప్రచారాన్ని ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లాయి. ఆ మతానికి వ్యతిరేకంగా కొన్ని కథనాలను తయారు చేసి సమాజంలోకి వదిలి ప్రజల మెదళ్లలో విషబీజాలు నాటే ప్రయత్నాలను చేశాయి. ముఖ్యంగా, ఇందుకు హిందూత్వ శక్తుల మత సమావేశాలు, వాట్సప్ సందేశాలు, యూట్యూబ్ ఛానెళ్లు, 'హిందూత్వ', హిందూ జాతీయవాదాన్ని ప్రచారం చేసే విధంగా పాటలు, కవిత్వాలను రూపొందించే గాయకులు, వ్యక్తులు మూల వనరులుగా ఉన్నారు.

ఇక లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మాత్రం కొన్ని వారాలుగా ఆ వర్గం మైనారిటీలపై బీజేపీ విషం చిమ్ముతున్నది. ముఖ్యంగా, ప్రధాని హోదాలో ఉన్న మోడీనే ఇందుకు కేంద్ర బిందువయ్యారు. బీజేపీ, ప్రధాని చేసే ప్రచారాల తీరును మేధావులు, సామాజికవేత్తలు తప్పుబడుతున్నారు. ముఖ్యంగా, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. ఆ వర్గానికి చెందిన వ్యక్తులకు మద్దతుగా ఉంటుందనీ, హిందువులు మాత్రం తమ పండుగలను స్వేచ్ఛగా జరుపుకోవటానికి అవకాశాలుండవనీ, ఆ వర్గం వారు ఆదివాసీ, గిరిజనుల భూములను ఆక్రమిస్తారని హిందూత్వ గ్రూపులు పలు సమావేశాలు, సోషల్ మీడియా ఖాతాల్లో ప్రచారం చేస్తున్నాయి. అయితే, ఈ హిందూత్వ గ్రూపుల ప్రచారానికి బలం కల్పించేది ప్రధాని హోదాలో మోడీ చేస్తున్న విషపూరిత ప్రసంగాలేనని మేధావులు, సామాజిక కార్యకర్తలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

'ల్యాండ్ జిహాద్' అంటూ ఆరోపణలు

ఆ వర్గం మైనారిటీలు చేసే ఏ పనినైనా సంఘవిద్రోహ కోణంలోనే చూసే ధోరణిని అలవాటు చేసుకున్న హిందూత్వ శక్తులు.. వాటినే ప్రజల్లోకి తీసుకెళ్లి తప్పుదారి పట్టిస్తున్నాయి. మహారాష్ట్రలో భూములను ఆక్రమించుకోవటానికి ఆ వర్గం వారు కుట్ర పన్నుతున్నారని ఏడాది నుంచి హిందూత్వ శక్తులు నిరసన ప్రదర్శనలను నిర్వహిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాయి. దీనిని 'ల్యాండ్ జిహాద్'గా అభివర్ణించాయి. తమిళనాడు, కేరళ, కర్నాటక, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ వంటి బీజేపీయేతర రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు ఆ మైనారిటీ వర్గానికి అవసరమైన భూమిని, నిధులను కేటాయించినా.. బీజేపీ శ్రేణులు, హిందూత్వ శక్తులు ఆ చర్యలను తీవ్రంగా తప్పుబడుతూ విపరీత ప్రచారాలు చేస్తున్నాయి.

ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం కోసం ఏ రాష్ట్రానికి వెళ్లినా.. ఆ మైనారిటీ వర్గాన్ని మాత్రం టార్గెట్ చేయకుండా ఉండలేకపోతున్నారు. జార్ఖండ్ పర్యటనలోనూ.. జేఎంఎం-కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎలాంటి తనిఖీలు లేకపోవటంతో "చొరబాటుదారులు" వస్తున్నారనీ, ఓటు బ్యాంకు కోసం ఈ పార్టీలు ఏమైనా చేస్తాయని మోడీ ఆరోపణలు గుప్పించారు. ఈ చొరబాటుదారులు ఆదివాసీల భూములను లాక్కొంటారనీ, జార్ఖండ్‌లోని సంతల్ పరజ్ఞ వంటి ప్రాంతాల్లో మహిళలకు భద్రత లేదని ప్రధాని చెప్పటం గమనార్హం.

ఆదివాసీ మహిళలను ఒక వర్గం పురుషులు వివాహం చేసుకొని, వారి భూములను ఆక్రమిస్తున్నారనే పరోక్ష ఆరోపణలను ఆయన చేశారు. అయితే, ఇందుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలూ లేకుండానే ప్రధాని హోదాలో మోడీ ఇలాంటి వ్యాఖ్యలు చేయటం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. హిందూత్వ శక్తులు, గ్రూపుల కుట్ర కథనాలనే మోడీ తన బాధ్యతను విస్మరించి వినిపిస్తున్నారని మేధావులు, సామాజిక, మైనారిటీ హక్కుల కార్యకర్తలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

పాటలు, కవిత్వాలను కూడా ఆ వర్గంపై విషం చిమ్మటానికి ఉపయోగిస్తున్నాయి హిందూత్వ శక్తులు, బీజేపీ శ్రేణులు. రోహతక్‌కు చెందిన ఒక గాయకురాలు కవి సింగ్.. ఆర్టికల్ 370 రద్దుపై మోడీని పొగుడుతూ.. ఒక వర్గం ప్రజలను మాత్రం దేశద్రోహులు, చొరబాటుదారులుగా, ఎక్కువ మంది పిల్లలను కనేవారిగా వర్ణిస్తూ పాటను రూపొందించటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నదని మేధావులు చెప్తున్నారు.

ఓటింగ్‌కు దూరం

పెండింగ్ సమస్యలే కారణం

- గుజరాత్‌లో ఎన్నికలు బహిష్కరించిన మూడు గ్రామాల ప్రజలు
- డిమాండ్లు నెరవేర్చకపోవటంతో మరి కొన్ని గ్రామాల్లో పాక్షికంగా బహిష్కరణ




అహ్మదాబాద్ : గుజరాత్‌లోని మూడు గ్రామాలకు చెందిన సుమారు వెయ్యి మంది ఓటర్లు లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్‌ను బహిష్కరించారు. అనేక ఇతర గ్రామాల వారు ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చకపోవటంతో ఎన్నికల ప్రక్రియకు పాక్షికంగా దూరంగా ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రాథమిక సమాచారం మేరకు బరూచ్ జిల్లాలోని కేసర్ గ్రామం, సూరత్ జిల్లాలోని సనాధార, బనస్కాంత జిల్లాలోని భఖారీ ఓటర్లు ఓటింగ్‌ను పూర్తిగా బహిష్కరించగా.. జునాగఢ్ జిల్లాలోని భట్గాం గ్రామం, బోడోలి, మహిసాగర్ జిల్లాలోని కుంజర గ్రామాలు దీనిని పాక్షికంగా బహిష్కరించాయి. సనాధార గ్రామం బార్డోలి లోక్‌సభ స్థానం పరిధిలోకి వస్తుంది. ఇక్కడ 320 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల సంఘం నివేదిక ప్రకారం.. స్థానిక పోల్ అడ్మినిస్ట్రేషన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బయటకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిని ఒప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ.. 320 మంది ఓటర్లలో ఎవరూ ఓటు వేయకపోవటం గమనార్హం.

పటాన్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే బబ్రీ గ్రామంలోని దాదాపు 300 మంది ఓటర్లు.. తమ గ్రామ పంచాయతీ విభజనకు నిరసనగా సమిష్టిగా ఓటింగ్‌ను బహిష్కరించాలని నిర్ణయించు కున్నారు. ఎంతగా ఒప్పించే ప్రయత్నాలు చేసినా.. వారు తమ ఓటు హక్కును వినియోగించుకోకూడదనే నిర్ణయానికే బలంగా కట్టుబడి ఉన్నారు. తెల్లవారుజాము నుంచే పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసి పోలింగ్ అధికారులు వేచి చూసినా గ్రామస్తులు ఓటింగ్‌కు రాలేదు. తమ గ్రామ పంచాయతీ విభజనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి భరత్‌సింగ్ దాభి కూడా గ్రామానికి చేరుకుని ఎన్నికల ప్రక్రియలో భాగం కావాలని అభ్యర్థించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

భరూచ్ జిల్లాలోని కేసర్ గ్రామంలో దాదాపు 350 మంది ఓటర్లు కూడా తమ ఓటు వేయకూడదనే నిర్ణయంపై ఐక్యంగా ఉన్నారు. ఏ ఒక్కరూ ఓటు వేయకుండా పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. ప్రజలు తమ ఓట్లను బహిష్కరించడం ఇదేం తొలిసారి కాదు. నదిపై వంతెన నిర్మించాలని పలుమార్లు డిమాండ్ చేసినా ప్రభుత్వం నెరవేర్చకపోవటంతో గతంలో కూడా ఇలాగే చేశామని స్థానికులు తెలిపారు. గుజరాత్‌లోని మొత్తం 26 లోక్‌సభ స్థానాలకు గాను 25 స్థానాలకు మంగళవారం ఒకే దశలో పోలింగ్ జరిగింది. సూరత్ స్థానాన్ని బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకున్న విషయం తెలిసిందే.

ఒడిశాలో నువ్వా నేనా...

- బీజేడీపై ప్రభుత్వ వ్యతిరేకత
- భాషా, భావోద్వేగాలను రెచ్చగొడుతున్న బీజేపీ



ఒడిశాలో మొదటి దశ పోలింగ్ ఈనెల 13న జరుగనుండడంతో ప్రచారం పతాకస్థాయికి చేరింది. రాష్ట్రంలో ఉన్న 147 అసెంబ్లీ, 21 లోక్‌సభ స్థానాలకు నాలుగు దశల్లో పోలింగ్ జరుగుతున్న విషయం విదితమే. బీజేడీ, బీజేపీ అన్ని అసెంబ్లీ, ఎంపి స్థానాల్లో పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ 145 స్థానాల్లో పోటీ చేస్తోంది. సీపీఐ(ఎం) జేఎంఎం పార్టీలకు చెరో సీటును కేటాయించింది. పార్లమెంట్ స్థానాలకు సంబంధించి కాంగ్రెస్ 20 స్థానాల్లో పోటీ చేసి, జగత్‌సింగ్‌పూర్ స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. సీపీఐ(ఎం) ఎనిమిది అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానంలో తన అభ్యర్థులను నిలబెట్టింది. సీపీఐ పది అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానంలో పోటీ చేస్తోంది. జేఎంఎం 16 అసెంబ్లీ, ఒక పార్లమెంట్ సెగ్మెంట్ బరిలో అభ్యర్థులను పోటీలో నిలిపింది. 2019 ఎన్నికల్లో బీజేడీ 112 అసెంబ్లీ, 12 ఎంపీ సీట్లను కైవసం చేసుకుంది. బీజేపీ 23 అసెంబ్లీ, 8 ఎంపీ స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ తొమ్మిది అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానం గెలుపొందింది. ఈసారి ఎన్నికల్లో ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి.

భువనేశ్వర్ : ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో అత్యధిక సీట్లలో విజయం సాధిస్తామని బీజేడీ నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీజేపీకి ఎన్నికల ముందు వరకు కేంద్రంలో మద్దతు ఇస్తుండడంతో, రెండు పార్టీలూ ఒక్కటేనన్న అభిప్రాయం ప్రజల్లోకి బలంగా వెళ్లింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు, కార్మిక వ్యతిరేక బిల్లులకు బీజేడీ మద్దతు ఇవ్వడం, ఆ పార్టీకి కొంత నష్టం తెచ్చిందన్న భావన ప్రజల్లో నెలకొంది. కేంద్ర సమాచార మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాజ్యసభకు ఎన్నికయ్యేందుకు బీజేడీ ఎమ్మెల్యేలు సహకరించడమూ ఆ పార్టీకి చేటు తెస్తోంది. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీ ఒక్కటైపోయాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీజేడీ ప్రభుత్వం సుమారు 25 ఏండ్లుగా అధికారంలో కొనసాగుతుండ డంతో, ప్రజల్లో ఆ పార్టీపై వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్టు తెలుస్తోంది. దీంతో ఈసారి 33 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చింది. ఎంపీలలో ఆరుచోట్ల కొత్తవారికి అవకాశం ఇచ్చింది. నవీన్ పట్నాయక్ ఇమేజ్ తమను గట్టెక్కిస్తుందని బీజేడీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న బీజేడీ,బీజేపీ

ప్రస్తుత ఎన్నికల్లో బీజేడీ, బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. తొలుత ఇరు పార్టీల మధ్య పొత్తు ఉంటుందన్న చర్చ నడిచింది. పొత్తులు విఫలమయ్యాయని, విడివిడిగా పోటీ చేయనున్నట్టు రెండు పార్టీల నేతలు ప్రకటించారు. విడివిడిగా పోటీ చేయడం వెనుక రహస్య అజెండా దాగున్నట్టు తెలుస్తోంది. బీజేపీ, బీజేడీ కలిసి పోటీ చేస్తే ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్‌కు బదిలీ అయి, ఆ పార్టీ లాభపడుతుందని గుర్తించిన ఇరు పార్టీలూ కూడబలుక్కునే స్నేహపూర్వక పోటీకి సిద్ధమైనట్టు తెలుస్తోంది.

భాషా భావోద్వేగాలు రెచ్చగొడుతున్న బీజేపీ

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక బిల్లులకు మద్దతు ఇచ్చినప్పటికీ బీజేడీని ఓడించేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఒడిశా పీఠాన్ని చేజిక్కించుకునేందుకు రకరకాల వ్యూహాలు అమలు చేస్తోంది. బీజేడీ ఎంపీలు, ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుంటూ బలహీనపరిచే ప్రయత్నం చేస్తోంది. అయోధ్య రామమందిరం అంశాన్నీ ప్రస్తావిస్తూ బీజేడీని ఇరకాటంలో పెడుతోంది. కేంద్ర మంత్రి అమిత్‌షా గత నెల 26న సోనేపూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో బీజేడీ ప్రభుత్వాన్ని దించాలంటూ పిలుపునిచ్చారు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ సమయంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు నవీన్ పట్నాయక్ ప్రయత్నించారంటూ హిందువులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. ఇటీవల కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ సైతం నవీన్ పట్నాయక్ ప్రభుత్వంపై రకరకాల ఆరోపణలు చేస్తూ 50 పేజీల ఛార్జిషీట్‌ను వెలువరించారు. ఒడియా అస్మిత (ఒడియా గర్వం), ఆత్మగౌరవం అంశం పేరుతో నవీన్ ప్రభుత్వంపై ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు, బీజేపీ రాష్ట్ర నాయకులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఒడిశా భాష, సంస్కృతిని నవీన్ పట్నాయక్ అర్థం చేసుకోవడం లేదని దుమ్మెత్తిపోస్తున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే మచ్చకుంద్‌తో పాటు కొన్ని ఒరియా మాట్లాడే ప్రాంతాలు ఒడిశా చిత్రపటంలో గల్లంతయ్యాయని, ఒడిశా ప్రభుత్వ అధికారులు తప్పుడు ఉచ్ఛారణలతో ఒరియా భాషకు తీవ్ర నష్టం వాటిల్లుతోందంటూ ప్రజల్లో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.

పుంజుకుంటున్న కాంగ్రెస్

ఈ ఎన్నికల్లో 145 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను బరిలో నిలిపింది. సిపిఎం, జెఎంఎంలకు చెరో స్థానాన్ని కేటాయించింది. సుందరఘర్ పార్లమెంట్ సెగ్మెంట్‌లోని బొనై స్థానాన్ని సిపిఎంకు, బిరమిత్రపూర్ స్థానంలో జెఎంఎంకు మద్దతు ఇస్తోంది. గతం కంటే అధిక స్థానాల్లో విజయం సాధించేందుకు ఆ పార్టీ గట్టి ప్రయత్నం చేస్తోంది. బిజెడి ప్రభుత్వ వ్యతిరేక ఓటు తమకు బదిలీ అవుతుందని భావిస్తోంది. పైగా బిజెడి, బిజెపి ఒక్కటేనన్న భావన ప్రజల్లోకి వెళ్లడం తమకు లాభిస్తుందని నాయకులు అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఐదు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళు తున్నారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత కాంగ్రెస్ పార్టీ కాస్త పుంజుకున్నట్లు కనిపిస్తోంది. ఆ పార్టీలో లోపాలూ లేకపోలేదు. ఒడిశాలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు బరిలో దిగడంతో ఆయా జిల్లాలకే పరిమితమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

బిజెడి, బిజెపి నుంచి వచ్చిన వారికి టికెట్లు ఇవ్వడం, పార్టీని నమ్ముకున్న వారిని పక్కనపెట్టడంతో కొన్నిచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు రెబల్స్‌గా బరిలో దిగారు. ఇండియా వేదిక పార్టీలను కలుపుకుని అన్నిచోట్లా వారి సహకారం తీసుకుంటే, మెరుగైన ఫలితాలు వస్తాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మార్పు దిశగా కాశ్మీరీలు

- దేశాన్ని ఆకర్షిస్తున్న లడఖ్ ఎన్నికలు
- అనంతనాగ్-రాజౌరీలో త్రిముఖపోటీ
- బీజేపీ విద్వేష ప్రచారం

శ్రీనగర్: రాజ్యాంగంలోని 370 అధికరణం తొలగించి జమ్మూకాశ్మీర్‌ను జమ్మూకాశ్మీర్, లడఖ్ రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మోడీ సర్కారు విభజించిన తదుపరి తొలి సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. జమ్మూకాశ్మీర్‌లో 2019 నుంచి కొనసాగుతున్న కేంద్రపాలన తీవ్రమైన అణచివేతకు దారితీసింది. స్వయం ప్రతిపత్తి రద్దు, రాష్ట్ర హోదా పోయి కేంద్రపాలిత ప్రాంతాల ఏర్పాటుతో స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతోంది. మార్పు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఆర్టికల్ 35ఎతో కూడిన ప్రత్యేకహోదాను డిమాండ్ చేస్తూ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ), జమ్మూ అండ్ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ), సీపీఐ(ఎం) ఇతర ప్రధాన కాశ్మీరీ రాజకీయ పార్టీలు కలసి పీపుల్స్ అలయన్స్‌గా ఏర్పడి స్థానిక సమస్యలపై పోరాడుతున్నాయి. కానీ లోక్‌సభ ఎన్నికల్లో కొన్ని చోట్ల విడిగా తలపడుతున్నాయి.

అంతర్జాతీయ సరిహద్దు

విస్తీర్ణపరంగా దేశంలోనే అతి పెద్ద నియోజకవర్గం లడఖ్. కార్గిల్‌లో ముస్లింల, లేహ్‌లో బౌద్ధులు మెజారిటీ ఓటర్లుగా ఉన్నారు. ఇండియా కూటమి సీట్ల సర్దుబాటులో భాగంగా జమ్మూకాశ్మీర్‌లో మూడు చోట్ల, లడఖ్ ఒక సీటుకు కాంగ్రెస్ అభ్యర్థులను నిలబెట్టాయి. లడఖ్‌లో బౌద్ధమతానికి చెందిన త్సెరింగ్ నమ్‌గ్యాల్‌ను కాంగ్రెస్ నుంచి బరిలో దించడంతో ఇండియా బ్లాక్‌లో అంతర్గతంగా మనస్పర్థలు పొడసూపాయి. ముస్లిం మెజారిటీ ఉన్న కార్గిల్‌కు చెందిన అభ్యర్థిని నిలబెట్టాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హాజీ అస్గర్ అలీ కర్బాలియా, ఎన్‌సి ఖమార్ అలీ డిమాండ్ చేశారు. దీంతో అభ్యర్థి ఎంపిక విషయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. వేదిక భాగస్వామ్యులతో చర్చించి ఒకతాటి మీదికి కాంగ్రెస్ తీసుకురాలేకపోయింది. కార్గిల్‌లోని కాంగ్రెస్ యూనిట్ షియా ముస్లిం హాజీ హనీఫా జాన్, కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ (కేడీఏ) నుంచి సజ్జద్ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. ఇక బీజేపీ తమ అభ్యర్థిగా తషి గ్యాల్‌సన్‌ను నిలబెట్టింది. 2019లో బీజేపీ తరుపున త్సెరింగ్ నమ్‌గ్యాల్ గెలుపొందారు. ఈసారి ఆయన కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్నారు. 2023లో జరిగిన లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎన్నికల్లో ఎన్‌సి, కాంగ్రెస్ కలిసి పాల్గొన్నాయి. ఈ కూటమి 26 స్థానాల్లో 19 గెలుపొందగా, బీజేపీ రెండు, ఇతరులు 5 గెలుచుకున్నారు. లడఖ్‌కు రాష్ట్ర హోదా, ఆరవ షెడ్యూల్ కోసం 57 రోజులుగా పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిర్వహిస్తున్న శాంతియుత ఆందోళన ఎన్నికల్లో చర్చనీయాంశమైంది. లడఖ్‌లో మొత్తం 1,82,571 మంది ఓటర్లు ఉన్నారు. 91,703 మంది పురుషులు మరియు 90,867 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇక్కడ మే 20న పోలింగ్ జరగనుంది.

కమలం సోషల్ ఇంజనీరింగ్

బీజేపీ వ్యూహాల్లో భాగంగా రజౌరీ ఓటర్లను ఆకట్టుకునేందుకు పహరీ గిరిజనులను ఎస్‌సీ జాబితాలో చేర్చింది. అగ్రవర్ణ కులాల్లో వెనకబడిన వారికి ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీలిచ్చింది. బరిలో లేకపోయినా జాఫర్ మహ్నాస్‌కు మద్దతిస్తోంది. మే7న జరగాల్సిన ఈ ఎన్నిక మే 25 కి వాయిదా పడటంతో బీజేపీ తనకు అనుకూలంగా పావులు కదుపుతుందనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

అనంతనాగ్‌లో ముఫ్తీకి గిరిజన ఓటు బ్యాంక్



అనంతనాగ్ - రజౌరీలో త్రిముఖ పోటీ నెలకొంది. పీపుల్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ) అభ్యర్థి మెహబూబా ముఫ్తీ, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) అభ్యర్థి అల్తాఫ్, జమ్మూకాశ్మీర్ అపనీ పార్టీ నుంచి జాఫర్ మహ్నాస్ బరిలో ఉన్నారు. ఓటమి భయంతో ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థిని నిలబెట్టకపోయినా అపనీ పార్టీకి మద్దతు ఇచ్చింది. 2019 ఆగస్టులో పీడీపీ, ఎన్‌సీలు గుప్కర్ కూటమిగా ఏర్పడి జమ్మూకాశ్మీర్ పునరుద్ధరణ, ప్రత్యేకహోదా కోసం కలిసి పనిచేశాయి. ఈ ఎన్నికల్లో విడిగా తలపడుతున్నాయి. కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి, ప్రత్యేకహోదా, సహజవనరుల కార్పొరేటీకరణ వంటి ప్రధాన అంశాలపై దృష్టి సారించాయి. అనంతనాగ్ తన సొంత నియోజకవర్గం కావడంతో గెలుపుపై ముఫ్తీ దృష్టి సారించింది. 2018లో గుజ్జార్ బాలిక అత్యాచారానికి వ్యతిరేకంగా, 2019లో అటవీ భూముల నుంచి గుజ్జర్లను, బకర్వాల్‌లను ఖాళీ చేయించడానికి వ్యతిరేకంగా ముఫ్తీ చేపట్టిన నిరసన కార్యక్రమాల వల్ల ఆమెకు గిరిజన ఓటు బ్యాంకు పెరిగింది. ఈ సీటు గెలుపు ప్రభావం రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం పడనుండటంతో ఎన్‌సి కూడా విజయం కోసం పోరాడుతోంది. పిడిపి నుంచి దక్షిణకాశ్మీర్ నాయకులను తనవైపు తిప్పుకోవాలని చూస్తోంది.

328 స్థానాల్లోనే కాంగ్రెస్ పోటీ

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల చరిత్రలోనే తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ ఈ తడవ అతితక్కువ స్థానాల్లో పోటీ చేస్తోంది. కేంద్రంలో బిజెపిని ఓడించేందుకు 'ఇండియా' బ్లాక్‌గా ఏర్పడి, పలు రాష్ట్రాల్లో వివిధ భావ సారూప్య పార్టీలతో అవగాహన కుదుర్చుకోవడం వలన కాంగ్రెస్ పోటీ చేసే స్థానాల సంఖ్య ఎన్నడూలేని స్థాయిలో పడిపోయింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ 328 లోక్‌సభ స్థానాల్లోనే పోటీ చేస్తోంది. 'ఇండియా' పార్టీలకు 101 స్థానాల కేటాయింపుతో కాంగ్రెస్ సీట్లు తగ్గాయి. 2004 లోక్‌సభ ఎన్నికల్లో అతి తక్కువగా 417 స్థానాల్లో కాంగ్రెస్ పోటీచేయగా, 2009లో 440 సీట్లలో, 2019లో 421 స్థానాల్లో పోటీ చేసింది. కాంగ్రెస్‌కు బలమున్న కొన్ని రాష్ట్రాల్లో మిత్రపక్షాలకు సీట్లను వదిలేసింది. కర్నాటక, ఒడిశాల్లో ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తుండగా ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌ల్లో హస్తం పోటీ బాగా తగ్గిపోయింది. 2019లో కర్ణాటకలో 21 స్థానాల్లో పోటీ చేయగా ఈసారి మొత్తం 28 సీట్లలో బరిలోకి దిగింది. ఒడిశాలోనూ గత ఎన్నికల్లో 18 స్థానాల్లో పోటీ చేయగా ఈసారి 20 స్థానాల్లో పోటీచేస్తోంది. మిజోరాంలో ఒకే ఒక్క స్థానంలో పోటీ చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లో 2019లో 67 స్థానాల్లో పోటీచేయగా ఈసారి సమాజ్‌వాదీ పార్టీతో పొత్తులో భాగంగా 17 స్థానాల్లో పోటీ పడుతోంది. పశ్చిమబెంగాల్‌లో 42 స్థానాలకు గాను గత ఎన్నికల్లో 40 చోట్ల పోటీ చేయగా ప్రస్తుతం ఇండియా కూటమిలోని లెఫ్ట్ పార్టీలకు సీట్లు కేటాయించడంతో 14 స్థానాల్లో పోటీ పడుతోంది.

మహారాష్ట్రలో ఇండియా బ్లాక్ పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు జటిలమయ్యింది. 2019లో ఎన్‌సిపితో భాగస్వామ్యం ఉండగా ఈసారి ఉద్ధవ్ శివసేన కూడా కలవడంతో ముగ్గురిలో సీట్ల సర్దుబాటు చేయడంతో 25 స్థానాలనుంచి 17 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఢిల్లీలో ఆప్ పార్టీకి గట్టి పట్టు ఉండటంతో పొత్తులో భాగంగా మూడు స్థానాల్లోనే పోటీ పడుతోంది. హర్యానా, మిజోరాంలో ఒక స్థానంలోనూ, గుజరాత్‌లో 25 స్థానాల్లో పోటీ చేస్తోంది. రాజస్థాన్‌లో మూడు స్థానాలు... సిపిఎం, ఆర్‌ఎల్‌పి, బిఎపిలకు ఒక్కో సీటును కేటాయించింది. త్రిపురలో సిపిఎంకు ఒక స్థానం అవగాహనలో ఇవ్వగా, జమ్మూకాశ్మీర్‌లో ఐదు స్థానాలకుగాను మూడు చోట్ల పోటీ చేస్తోంది. సూరత్, ఇండోర్ స్థానాల్లో అభ్యర్థుల విరమణతో 330 సీట్ల నుంచి 328 స్థానాల్లోనే బరిలో ఉంది.

అకాల వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకోవాలి

- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- తడిసిన ధాన్యాన్ని కొర్రీల్లేకుండా కొనుగోలు చేయాలి :

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలు, రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ఈదురుగాలులు, వడగండ్ల వర్షాల వల్ల ఏడుగురు మరణించారని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరెంట్ స్తంభాలు, చెట్లు విరిగిపోవడంతో అనేక ఇండ్లకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. మార్కెట్లల్లో ధాన్యం తడిసి, బస్తాలు కొట్టుకుపోయాయని వివరించారు. యాసంగిలో కోతకొచ్చిన వరి పంట దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. జొన్న, వేరుశనగ, మొక్కజొన్న పంటలతోపాటు, కూరగాయలు, మామిడి తదితర పండ్లతోటలకు నష్టం కలిగిందని తెలిపారు. తక్షణమే నష్టపోయిన రైతులు, సామాన్య ప్రజలకు నష్టపరిహారం చెల్లించి అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా రెండు రోజులపాటు భారీ వర్షాలు పడతాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో మార్కెట్లలో తగు రక్షణ చర్యలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గతేడాది డిసెంబర్ నాలుగు నుంచి ఏడు తేదీల్లో మిచౌంగ్ తుఫాను వల్ల రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని తమ్మినేని గుర్తు చేశారు. 49 మంది మరణించారని పేర్కొన్నారు. మార్చి 18న వడగండ్ల వర్షాలకు 20 వేల ఎకరాల్లో నష్టం జరిగిందని తెలిపారు. 16 వేల మంది రైతులు నష్టపోయారని వివరించారు. నష్టపోయిన వారికి ఎలాంటి పరిహారం ఇవ్వలేదని పేర్కొన్నారు. దీన్నుండి రైతులు కోలుకోకముందే ప్రస్తుత ఆకస్మిక వర్షాల వల్ల మరింత నష్టం వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చనిపోయినవారి కుటుంబాలకు రూ.ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతోపాటు దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మతుల కోసం రూ.10 వేలు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లలో ధాన్యం కొట్టుకుపోయి నష్టపోయిన వారికి తగు పరిహారం చెల్లించాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కొర్రీల్లేకుండా కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

నేటినుంచి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు

- ముగిసిన అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్) రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి ఈనెల 11 వరకు ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలు జరుగుతాయి. బుధవారంతో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం అభ్యర్థులకు రాతపరీక్షలు ముగిశాయి. ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ కె విజయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం రెండోరోజు ఉదయం విడతకు 33,427 మంది దరఖాస్తు చేయగా, 30,641 (91.67 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. 2,786 (8.33 శాతం) మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని వివరించారు. మాస్టర్ ప్రశ్నాపత్రంతోపాటు ప్రాథమిక కీని ఈనెల 11న విడుదల చేస్తామని తెలిపారు. వాటిపై ఈనెల 13న ఉదయం 11 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు https://eapcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. బుధవారం ఎప్‌సెట్ ప్రవేశ పరీక్షను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ కట్టా నర్సింహారెడ్డి, రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు పర్యవేక్షించారని తెలిపారు. రెండోరోజు ఎప్‌సెట్ రాతపరీక్షలు ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు.

హర్యానాలో రాజకీయ సంక్షోభం

- మెజారిటీ కోల్పోయిన బీజేపీ సర్కార్
- ప్రభుత్వాన్ని రద్దు చేసి, ఎన్నికలు జరపాలని కాంగ్రెస్ డిమాండ్
- కుర్చీ వదలబోనన్న సీఎం సైనీ



చండీఘర్ : హర్యానాలో రాజకీయ సంక్షోభం ఏర్పడిన నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేసి, తిరిగి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కాంగ్రెస్ శిబిరంలో చేరడంతో హర్యానా రాజకీయాలు వేడెక్కాయి. ప్రస్తుతం 88 మంది సభ్యులున్న రాష్ట్ర శాసనసభలో బీజేపీకి 43 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉంది. ప్రభుత్వం మైనారిటీలో పడినందున వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు ఉదయ్ భాన్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వానికి ప్రభుత్వంలో కొనసాగే నైతిక హక్కు లేదని అన్నారు. ఇదిలావుండగా ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన ముగ్గురు స్వతంత్రులు రోహతక్‌లో ప్రతిపక్ష నేత భూపేందర్ సింగ్ హూడాతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న విషయాన్ని రాష్ట్ర గవర్నరుకు తెలియజేశామని వారు చెప్పారు.

బీజేపీకి మద్దతు ఇస్తున్న 43 మంది ఎమ్మెల్యేల్లో ఇద్దరు స్వతంత్రులు కూడా ఉన్నారు. అవసరమైతే ప్రభుత్వానికి వ్యూహాత్మక మద్దతు ఇస్తామని నలుగురు సభ్యులున్న జన్‌నాయక్ జనతా పార్టీ (జేజేపీ) చెబుతోందని బీజేపీ అంటోంది. అయితే తాము ప్రతిపక్ష నేత భూపేందర్ సింగ్ హూడాకే మద్దతు ఇస్తామని జేజేపీ నేత దుష్యంత్ చౌతాలా తేల్చి చెప్పడంతో బీజేపీ ఆశలు అడియాసలయ్యాయి. జేజేపీ మార్చిలోనే బీజేపీ ప్రభుత్వం నుండి బయటికి వచ్చింది. నాయబ్ సైనీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ ముందుకు వచ్చిన పక్షంలో తాము మద్దతు ఇస్తామని జేజేపీ స్పష్టం చేసింది. దీనిపై నిర్ణయం తీసుకోవాల్సింది కాంగ్రెస్ మాత్రమేనని దుష్యంత్ చౌతాలా చెప్పారు. రాష్ట్రానికి నాయకత్వం వహించే సామర్థ్యం నాయబ్‌కు లేదని అన్నారు. తాను బలహీనుడినని ఆయన అంగీకరించారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని రద్దు చేయాలని జేజేపీతో పాటు అభయ్ సింగ్ చౌతాలా నేతృత్వంలోని ఐఎన్ఎల్‌డీ, స్వతంత్ర ఎమ్మెల్యే బల్‌రాజ్ కుందు కూడా గవర్నర్‌కు లేఖలు రాయాలని ఉదయ్ భాన్ సూచించారు. ఇదిలావుండగా బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు స్వతంత్ర ఎమ్మెల్యేలు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని స్పీకర్ జ్ఞాన్ చంద్ గుప్తా తెలిపారు. ప్రతిపక్షాల డిమాండ్‌పై నిర్ణయం తీసుకోలేమని చెప్పారు. ఇప్పటికి కూడా బీజేపీకి 40, కాంగ్రెస్‌కు 30, జేజేపీకి 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, ఆరుగురు స్వతంత్ర సభ్యులు ఉన్నారని వివరించారు. హెచ్ఎల్‌పీ, ఐఎన్ఎల్‌డీ పార్టీల నుండి ఒక్కొక్క సభ్యుడు ఉన్నారని అన్నారు. మరోవైపు తన ప్రభుత్వం కొనసాగుతుందని, ఎలాంటి సమస్యలు లేవని ముఖ్యమంత్రి నాయబ్ సైనీ ధీమా వ్యక్తం చేశారు. మొత్తంగా తమకు 47 మంది సభ్యుల మద్దతు ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ మీడియా కార్యదర్శి ప్రవీణ్ ఆత్రే చెప్పుకొచ్చారు. అయితే శాసనసభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఇప్పట్లో లేదు. ఎందుకంటే ఫిబ్రవరి 23న సైనీ ప్రభుత్వంపై భూపేందర్ సింగ్ హూడా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తాజాగా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలంటే ఆరు నెలల వ్యవధి అవసరం. అయితే ఇది బలపరీక్షకు సంబంధించిన అంశం కాదని, నైతికతకు సంబంధించినదని హూడా చెప్పారు.

ఇక మూడ్రోజులే...

- 13న పోలింగ్‌కు సర్వం సిద్ధం
- ఫలితాల కోసం వేచి చూడాల్సిందే..

పోటాపోటీగా ఎన్నికల ప్రచారం.. గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

సార్వత్రిక పోరు చివరి ఘట్టానికి చేరుకున్నది. ఢిల్లీ పెద్దలు రెక్కలు కట్టుకుని తెలంగాణ గడ్డపై వాలి మరీ ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. ఓటరన్నను ప్రసన్నం చేసుకోవటానికి వరాలజల్లులు కురిపిస్తున్నారు.ఈ సమరంలో గెలుపుపై ఎవరి ధీమా వారిదేనన్న తీరు కనిపిస్తోంది. ప్రచార సభలకు భారీగా తరలి వస్తున్నా.. అవి ఓట్లుగా మారుతాయా అనే ఆందోళన అన్ని పార్టీలనూ వెంటాడుతోంది.



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం పీక్ స్టేజీకి చేరింది. మరో మూడ్రోజుల్లో పార్టీల ప్రచారం కూడా ముగియనుంది. ఈనెల 13న పోలింగ్ జరిగితే, ఫలితాలు జూన్ 4వ తేదీన వెల్లడవుతాయి. అంటే పోలింగ్ అయ్యాక, ఫలితాల కోసం 21 రోజుల పాటు సస్పెన్స్‌ను భరించాల్సిందే. రాష్ట్రంలో ప్రధాన రాజకీయపార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో తమ అభ్యర్థుల్ని పోటీకి నిలిపాయి. సీపీఐ(ఎం) భువనగిరి లోక్‌సభ స్థానంలో పోటీ చేస్తుంది. అలాగే మజ్లిస్ పార్టీ హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి మాత్రమే పోటీ చేస్తుంది. సీపీఐ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది. సీపీఐ(ఎం) కూడా భువనగిరి మినహా మిగిలిన 16 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించింది. 2019 ఎన్నికల్లో నాలుగు పార్లమెంటు స్థానాలు గెలిచిన బీజేపీ ఈసారి ఆ సంఖ్యను పెంచుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. అయితే రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బీజేపీ ఇప్పుడున్న స్థానాలను నిలుపుకోవడం కూడా కష్టంగా మారినట్టు తెలుస్తోంది. పార్లమెంటు ఎన్నికలు పూర్తిగా ముక్కోణపోటీలో రుగుతున్నాయి. మెజారిటీ సీట్ల సాధనపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్ని నియోజకవర్గాల్లోనూ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. పలుచోట్ల అభ్యర్థుల గెలుపును ఆయా ఉమ్మడి జిల్లాల మంత్రులకు అప్పగించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కుమారుడు, మాజీ మంత్రి కేటీఆర్ కూడా అన్ని లోక్‌సభ స్థానాలను చుట్టివస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం విధించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇక బీజేపీ ఎన్నికల ప్రచారం పూర్తిగా ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఆపార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాల పర్యవేక్షణలో జరుగుతున్నది. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కే లక్ష్మణ్ దాదాపు ప్రచారానికి దూరంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. అడపాదడపా హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో మాత్రమే ఆయన తూతూ మంత్రంగా తిరుగుతున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి పోటీ చేస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోకే గతంలో లక్ష్మణ్ ప్రాతినిధ్యం వహించిన ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఉంది. కనీసం అక్కడ కూడా కిషన్‌రెడ్డి కోసం ప్రచారం చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర బీజేపీ నేతల మధ్య ఆధిపత్య పోరు ఈ ఎన్నికల్లో వెల్లడవుతున్నదని ఆపార్టీ శ్రేణులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ 12 నుంచి 14 ఎంపీ స్థానాల్లో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. బీజేపీ కూడా అదే లక్ష్యాన్నిపైకి ప్రకటించినా, ఆపార్టీకి క్షేత్రస్థాయిలో నాయకత్వం, కార్యకర్తలు లేకపోవడంతో అవరోధంగా మారింది. ఇక బీఆర్ఎస్ కూడా ఇదే లక్ష్యాన్ని పెట్టుకొని ప్రచారం చేస్తుంది. అయితే త్రిముఖ పోటీలో బీఆర్ఎస్ మూడోస్థానానికి పడిపోయి, బీజేపీకి మేలు జరుగుతుందనే రాజకీయ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈనెల 11వ తేదీతో ఎన్నికల ప్రచారం ముగియనుంది. మూడు ప్రధాన పార్టీలు ఈలోపు ఓటర్లను ఆకట్టుకొనేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే పోలింగ్‌కు ముందు రోజైన 12వ తేదీ కీలకంగా మారనుంది. ఆరోజే ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయపార్టీలు అందివచ్చిన అవకాశాలన్నింటినీ వాడుకోవాలని భావిస్తున్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) స్వాధీనం చేసుకున్న సొమ్ము, ఉచితాలు, తాయిలాలతో పోలిస్తే, లోక్‌సభ ఎన్నికల్లో ఇవి చాలా తక్కువగా ఉన్నాయి. వాటిలో కూడా ఎన్నికలతో సంబంధం లేని సాధారణ ప్రజల నుంచి తనిఖీల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సొమ్ము, ఆభరణాలే ఎక్కువగా ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఓటర్లకు పంచేందుకు అవసరమైన సొమ్మును ప్రధాన రాజకీయపార్టీలు ముందుగానే బూత్ స్థాయిలో ఆయా బస్తీల్లోకి చేర్చేశాయనే ప్రచారం జరుగుతుంది. ఇవన్నీ ఈనెల 11వ తేదీ రాత్రి నుంచి ఓటర్లకు చేరే అవకాశాలు ఉన్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం మరింత పటిష్టమైన నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. మరోవైపు 13వ తేదీన జరిగే పోలింగ్‌కు ఈసీ అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసింది. కేంద్ర బలగాల పహారాల్లో ఎన్నికల ఫెలిసిటేషన్ సెంటర్లు ఉన్నాయి. ఈవీఎంల తనిఖీలు పూర్తయ్యాయి. ఈనెల 11వ తేదీ ఆయా రాజకీయపార్టీల ఏజెంట్ల సమక్షంలో మరోసారి ఈవీఎంలను పరిశీలించనున్నారు. రసవత్తరంగా సాగుతున్న ఈ పోరులో ఓటరు తీర్పు ఎలా ఉంటుందో వేచిచూడాల్సిందే!

నేటినుంచి ఇంటర్ ప్రవేశాలు

- జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభం
- తొలివిడత అడ్మిషన్లకు తుదిగడువు 30
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా బుధవారం విడుదల చేశారు. గురువారం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మొదటివిడత ప్రవేశాల ప్రక్రియకు తుది గడువు జూన్ 30వ తేదీ వరకు ఉందని వివరించారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకూ అదేరోజు నుంచి తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. రెండో విడత ప్రవేశాల ప్రక్రియ తేదీలను తర్వాత ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఇంటర్‌నెట్ మార్కుల మెమోతో ఇంటర్‌లో ప్రవేశం పొందొచ్చని సూచించారు. కాలేజీలో చేరిన తర్వాత ఎస్ఎస్‌సీ ఒరిజినల్ మెమో, టీసీ ఇవ్వాలని కోరారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు పది శాతం, బీసీలకు 29 శాతం (ఏ-7, బీ-10, సీ-1, డీ-7, ఈ-4), వికలాంగులకు మూడు శాతం, ఎన్‌సీసీ, క్రీడాకారులకు, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ వారికి ఐదు శాతం, ఎక్స్ సర్వీస్‌మెన్, రక్షణ శాఖలో పనిచేసిన వారి పిల్లలకు మూడు శాతం, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల (ఈడబ్ల్యూఎస్)కు పది శాతం చొప్పున ఇంటర్ ప్రవేశాల్లో రిజర్వేషన్లుంటాయని వివరించారు. అన్ని కేటగిరీల్లోనూ అమ్మాయిలకు 33 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

ఇంటర్ ప్రవేశాలకు విద్యార్థుల ఆధార్ నెంబర్ తప్పనిసరి అని తెలిపారు. పదో తరగతిలో గ్రేడ్ పాయింట్ యావరేజ్ (జీపీఏ) ఆధారంగా అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టాలనీ, ఎలాంటి పరీక్షను నిర్వహించొద్దని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంజూరైన సెక్షన్లలోనే విద్యార్థులను చేర్చుకోవాలనీ, ఒక్కో సెక్షన్‌లో 88 మంది వరకే ప్రవేశాలకు అనుమతి ఉందని ప్రయివేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాలను కోరారు. అదనపు సెక్షన్లకు ఇంటర్ బోర్డు అనుమతి ఇచ్చిన తర్వాతే వాటిలో ప్రవేశాలు చేపట్టాలని తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామనీ, జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కాలేజీల ప్రవేశం వద్ద మంజూరైన సెక్షన్లు, సీట్ల వివరాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రోజువారీగా ప్రవేశాల ప్రక్రియ, చేరిన వారితోపాటు ఖాళీల వివరాలను ప్రకటించాలని కోరారు. జోగినీల విద్యార్థులుంటే వారి తండ్రి పేరు బదులుగా తల్లి పేరును పరిగణనలోకి తీసుకోవాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. అమ్మాయిలకు రక్షణ కల్పించాలని కోరారు. అనుబంధ గుర్తింపు ఉన్న జూనియర్ కాలేజీల్లోనే ప్రవేశం పొందాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు. ఆ కాలేజీల జాబితాను acadtsbie.cgg.gov.in లేదా tsbie.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని వివరించారు.

ఇండియా కూటమిని గెలిపించాలి

జస్టిస్ ఈశ్వరయ్య

- బీసీలకు జరిగిన అన్యాయంపై కరపత్రం విడుదల



నవతెలంగాణ-మెహదీపట్నం

దేశంలో 70 కోట్ల మంది బీసీలకు తీవ్ర అన్యాయం చేసిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అఖిల భారత బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. బీసీ వెల్ఫేర్ అసోసియేషన్, అఖిల భారత జాతీయ బీసీ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బీసీలకు బీజేపీ చేసిన అన్యాయం, బీసీలు ఇండియా కూటమిని ఎందుకు బలపర్చాలో వివరిస్తూ హైదరాబాద్ లక్డికాపూల్‌లోని సెంట్రల్ కోర్ట్ హోటల్‌లో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల్ కమిషన్ రిపోర్టును నిర్వీర్యం చేసింది బీజేపీ అని విమర్శించారు. కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో కుల గణనకు మొదటి ప్రాధాన్యత ఇచ్చింది కాబట్టి బీసీలందరూ ఇండియా కూటమికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. పది సంవత్సరాల పాలనలో బీసీలను బీజేపీ నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ బీసీ అయినప్పటికీ ఆ తరగతికి ఆయన చేసిందేమీ లేదన్నారు. బీసీ సంక్షేమం కోసం ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన చేసే ప్రసక్తే లేదని సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ బీజేపీ అని తెలిపారు. ఇండియా కూటమి తన మ్యానిఫెస్టోలో ప్రథమ ఎజెండాగా దేశవ్యాప్తంగా కుల గణన చేస్తామని పేర్కొందని, దీనిని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మెన్ శ్రీశైలం యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయ భాస్కర్, బీసీ విద్యార్థి సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కమలం ఎజెండాలో పేదల సంక్షేమమేది?

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో అభివాదం చేస్తూ వెళ్లి.. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో రోడ్ షో, కార్నర్ మీటింగ్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్‌లో కేసీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీనీ అమలు పరచలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కరెంటు, తాగునీరు సమస్యలు తలెత్తాయని చెప్పారు. మల్లన్న సాగర్ నుంచి రైతులకు సాగునీరు అందించే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదన్నారు. అందరం కలిసి యుద్ధం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం నీళ్ల ఇచ్చేలా లేదన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి పైసా లాభం చేకూర్చలేదని, ఆయన ఎజెండాలో పేదల సంక్షేమమే లేదని విమర్శించారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న రైతుల ను చంపిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందన్నారు. యూపీ ఎన్నికలు వచ్చేసరికే రైతులకు సారీ చెప్పి.. మాఫీ చెప్పి వేడుకున్న వ్యక్తి మోడీ అని ఎద్దేశా చేశారు. ఏ ప్రధానమంత్రి కాలంలో దేశం దిగజారనంతగా దిగజారిపోయిందన్నారు. పదేండ్ల మోడీ పాలనలో ఎవరికి ఎలాంటి ఉపయోగమూ జరగలేదన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం హల్దీ వాగుపై, మంజీరా నదిపై పది చెక్ డ్యాములు నిర్మించానన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ డబ్బులను ఇవ్వకుండా తిరిగి తీసుకుందని విమర్శించారు. సమాజంలో ఏ ఒక్క వర్గం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడం లేదన్నారు. అందరూ ఏకమై తెలంగాణను కాపాడుకోవాలన్నారు. తమ హయాంలో అందరికీ రైతుబంధు ఇచ్చామని, ఇప్పుడు వ్యవసాయం చేసినోళ్లకే ఇస్తామని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని నర్సాపూర్ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేను చేశానని, ముసలితనానికి కుసుమ గుడాలు అన్నట్టుగా 70 ఏండ్ల వయసులో ఏమి సాధిస్తానని మదన్ రెడ్డి కాంగ్రెసులోకి వెళ్లాడో చెప్పాలన్నారు. తన సర్వే ప్రకారం మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, లేబర్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మెన్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మెన్ నహీముద్దీన్, జెడ్పీటీసీలు పబ్బ మహేష్‌గుప్తా, బబ్యానాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ చంద్రగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, నాయకులు చంద్రశేఖర్, రమణ గౌడ్, సత్యం గౌడ్, భిక్షపతి, సూరారం నరసింహులు పాల్గొన్నారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దిగజారుస్తోంది..: మల్కాజిగిరిలో కేసీఆర్‌హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుస్తోందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని దుండిగల్ రోడ్‌షోలో ప్రసంగించారు. బీజేపీని గెలిపిస్తే విదేశాల్లోని నల్లధనం తెచ్చి ప్రతి ఇంటికీ రూ.15లక్షలు ఇస్తామని మోడీ అన్నారని, ఎవరికైనా వచ్చాయా అని ప్రశ్నించారు. అంతర్జాతీయంగా విశ్వగురువు అని ప్రచారం చేసుకునే మోడీ.. విశ్వం మొత్తం మీద దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో జంట నగరాలను పవర్ ఐలాండ్‌గా మార్చానని, న్యూయార్క్‌లో, లండన్‌లో కరెంటు పోయినా.. హైదరాబాద్‌లో కరెంటు పోకుండా చేశానని అన్నారు. ఇప్పుడు కొద్దిపాటి వాన పడితే ఆరు, ఎనిమిది, పది గంటలు కరెంటు పోతున్నదన్నారు.

పార్లమెంటులో బీఆర్ఎస్ వారు డజను మంది ఉంటేనే కచ్చితంగా తెలంగాణ హక్కులు కాపాడతారని,. తెలంగాణకు నిధులు తెస్తారని అన్నారు.

కూలిన బతుకులు

నవవతెలంగాణ-సిటీబ్యూరో/దుండిగల్/ బేగంపేట్



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో కురిసిన కుండపోత వర్షానికి బాచుపల్లిలోని రేణుకా ఎల్లమ్మ కాలనీలో ఓ భవన నిర్మాణ ప్రాంతంలో రిటెయినింగ్ వాల్ కూలి ఏడుగురు మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, చిన్నారి ఉన్నారు. వారంతా ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన కూలీలుగా అధికారులు గుర్తించారు. జేసీబీల సహాయంతో శిథిలాలు తొలగించి మృతదేహాలను బయటికి తీశారు. ఈ ఘటనపై బిల్డర్, సెంట్రింగ్ కాంట్రాక్టర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వివరాలు ఇలా..

బాచుపల్లి రేణుకా ఎల్లమ్మ కాలనీలో గల సర్వే నెంబర్ 345, 406లో సుమారు 2వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో హరిజన్ రిజ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ.. హెచ్ఎండీఏ అనుమతితో సెల్లార్, ప్లస్ 5 అప్పర్ ఫ్లోర్లతో రెసిడెన్షియల్ బిల్డింగ్ నిర్మిస్తున్నది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన 15 కుటుంబాలకు చెందిన కార్మికులు పని చేస్తున్నారు. వారు ఆ ప్రదేశంలోనే రేకుల షెడ్స్ వేసుకుని నివాసం ఉంటున్నారు. మంగళవారం రాత్రి భారీ వర్షానికి భవనం చుట్టూ నిర్మించిన రిటెయినింగ్ వాల్ కార్మికుల రేకుల షెడ్లపై కూలింది. కార్మికులు షెడ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. కొందరు అందులోనే చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న బాచుపల్లి సీఐ ఉపేందర్ నేతృత్వంలో బృందం వెంటనే రంగంలోకి దిగింది. సిమెంటు మట్టి గడ్డలను తొలగించి కార్మికులను రక్షించేందుకు ప్రయత్నించింది. అయితే ఏడుగురు శిథిలాల కింద చిక్కుకుని ప్రాణం కోల్పోయారు. గాయపడిన వారిని మమత హాస్పిటల్‌కు తరలించారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజామున వరకు అధికారులు సహాయక చర్యల్లో పాల్గొని రిటెయినింగ్ వాల్ శిథిలాలను తొలగించారు. ఆ శిథిలాల కింద నుంచి ఏడు మృతదేహాలను వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో తిరుపతి మాఝీ (20), శంకర్ (22), రాజు (25), రాజు భార్య ఖుషి(25), రామ్ యాదవ్ (34), గీత (32), హిమాన్షు (4) ఉన్నారు.

నాలాలో కొట్టుకొచ్చిన రెండు మృతదేహాలు

బేగంపేటలోని నాలాలో రెండు మృతదేహాలు కొట్టుకొచ్చాయి. ఇందుకు సంబంధించి బేగంపేట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్.జయచంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట్‌లోని నాలాలో రెండు మృతదేహాలను బుధవారం ఉదయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను బయటకు తీయించి గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాల వద్ద లభించిన ఆధారాల ప్రకారం వారు ఒడిశా ప్రాంతానికి చెందిన చంద్రపాండా(38), మనోజ్ దాస్(45)గా గుర్తించారు. వీరిద్దరు ఓల్డ్ కస్టమ్స్ బస్తీలో ఓ గదిలో ఉంటూ.. అమీర్‌పేట్‌లోని ఓ హోటల్లో పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి ఇరువురు విధులు ముగించుకుని ఓ వైన్ షాపులో మద్యం సేవించినట్టు తెలిసింది. తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో భారీ వర్షంలో రైలు పట్టాలు దాటుతుండగా నాలాలో పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, ప్రమాదవశాత్తు నాలాలో పడ్డారా.. మరేదైనా కారణం ఉందా అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జేపీ నడ్డాకు సమన్లు


(ఫైల్)

బెంగళూరు : ముస్లిం మైనార్టీలపై విద్వేషాన్ని రెచ్చగొట్టేలా సామాజిక మాధ్యమాల్లో బీజేపీ పోస్టు చేసిన నేపథ్యంలో ఆ పార్టీ చిక్కుల్లో పడింది. ఇప్పటికే దీనిపై ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని ఆ పోస్టులను తొలగించాలని 'ఎక్స్'ను ఆదేశించిన సంగతి తెలిసిందే. తాజాగా ఇదే వ్యవహారానికి సంబంధించి తమ ఎదుట విచారణకు రావాలని, వారం రోజుల్లోగా తమ ఎదుట హాజరవ్వాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు బెంగళూరు పోలీసులు సమన్లు జారీ చేశారు. ఆయనతో పాటు బీజేపీ ఐటీ సెల్ అధ్యక్షుడు అమిత్ మాలవియా, ఆ పార్టీ కర్నాటక అధ్యక్షుడు బివై విజయేంద్రకు కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారు. కర్నాటక అధికారిక బీజేపీ ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన ఒక వీడియోపై కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) చేసిన ఫిర్యాదు ఆధారంగా ఆదివారం ఈ కేసు నమోదయింది. ముస్లిం రిజర్వేషన్లకు కాంగ్రెస్ అనుకూలంగా ఉందని ఈ వీడియోలో ఉంది. ఈ కేసు విషయంలో మొదటి అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టును కూడా పోలీసులు ఆశ్రయించారు. ఈ పోస్టును నిందితులు డిలీట్ చేయాలని, తమ అభ్యంతరాలు తెలిపాలని ఆదేశాలను పొందారు. కోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం

- తరుగు ఉండకూడదు
- అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు పరిహారం
- తాగునీటి కోసం 2.25 టీఎంసీలు అడిగాం...కర్నాటక ఒప్పుకుంది
- గతం కంటే బీజేపీ తక్కువ సీట్లు...బీఆర్ఎస్‌కు జీరో...
- రిజర్వేషన్ల సీలింగ్‌ను ఎత్తేస్తాం : విలేకర్లతో ఇష్టాగోష్టిలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మిల్లరు తరుగు ఎక్కువగా తీస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందనీ, తరుగు తీయకుండా చూడాలని అధికారులను కోరారు. వడగండ్ల వాన వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం ఇస్తామన్నారు.బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో గతేడాది కంటే ధాన్యం సేకరణ ఎక్కువగా ఉందన్నారు.ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి, తాను కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి తాగునీటి కోసం 2.25 టీఎంసీల కృష్ణా జలాలను అడిగామన్నారు. దీనికి అక్కడి ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు గేట్లు తెరిచి నీళ్ల క్రిందకు వదిలేయాలంటూ లిఖితపూర్వకంగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్టు ఇచ్చిందన్నారు. భవిష్యత్తులో కాళేశ్వరం బ్యారేజి దెబ్బతింటుందా?లేదా? అనే విషయాన్ని ఆ అథారిటీ చెప్పబోతు న్నదన్నారు. మరికొన్ని రోజుల్లో పూర్తి రిపోర్టు ప్రభుత్వానికి ఇస్తుందని చెప్పారు. రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తే, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసి వాటిని అడ్డుకున్నాయని వాపోయారు. ఆ పార్టీలది నీచమైన చర్య అని పేర్కొన్నారు. రాష్ట్రంలో కరెంటు సమస్య లేదనీ, బీఆర్ఎస్ నేతలు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో గతం కంటే బీజేపీకి సీట్లు తగ్గుతాయన్నారు. బీఆర్ఎస్‌కు జీరో సీట్లు వస్తాయని తెలిపారు. దేశ ప్రధాని ముస్లింను లక్ష్యంగా చేసుకోవడాన్ని మంత్రి ఈ సందర్భంగా ఖండించారు. మోడీపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసత్యాలు మాట్లాడటం ప్రధాని మోడీ స్థాయికి తగదన్నారు. తనతోపాటు ముఖ్యమంత్రి అర్హత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉందన్న వ్యాఖ్యలను తాను పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 50శాతం రిజర్వేషన్ల సీలింగ్ ఎత్తేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల తర్వాత పెరుగుతున్న బియ్యం ధరలను నియంత్రిస్తామని తెలిపారు.

నవతెలంగాణ మానవి 7
హైదరాబాద్ www.navatelangana.com గురువారం 9 మే 2024



మామిడితో యమ్మీ.. యమ్మీ..

తియ్యటి మామిడి పండ్లంటే ఇష్టపడని వారుండరు. వేసవిలో మాత్రమే లభించే వీటి కోసం ఏడాదంతా ఎదురుచూస్తుంటాం. వీటితో కేవలం రుచే కాదు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. మార్కెట్లో దొరికే మామిడిపండ్లలో స్వచ్ఛమైనవి ఏవో గుర్తించి కొనుక్కోవాలి. అప్పుడే ఆరోగ్యానికి మంచిది. వీటిని అతిగా కూడా తినకూడదు. మామిడి పండ్లను నేరుగా తీసుకోవటమే కాదు.. నోరూరించే చాలా వెరైటీలను చేసుకోవచ్చు. అవేంటో ఒకసారి చూద్దాం..

మ్యాంగో మిల్క్ షేక్

కావాల్సిన పదార్థాలు : మామిడి పండ్లు - రెండు, పాలు - 350 మి.లీ, పంచదార - ముప్పావు కప్పు, మ్యాంగో ఎసెన్స్ - పావు టీస్పూన్, జీడిపప్పు - 3 టేబుల్ స్పూన్లు, ఐస్ క్యూబ్స్ - 20

తయారీ విధానం : ముందుగా మామిడిపండ్లను పైన తొక్క తీసి.. గుజ్జును ముక్కలుగా కోసి ఓ బౌల్‌లోకి తీసుకోవాలి. వాటిని ఫ్రిడ్జ్‌లో ఓ గంట ఉంచాలి. ఇప్పుడు పాలను కాచుకుని.. వేడి చల్లారిన తర్వాత ఫ్రిడ్జ్‌లో పెట్టుకోవాలి. అవి కూడా పూర్తిగా చల్లగా ఉండాలి. ఓ అరగంట నానపెట్టిన జీడిపప్పును తీసుకోవాలి. జీడిపప్పు కేవలం ఆప్షనే. కానీ రుచి కావాలనుకున్నప్పుడు దీనిని స్కిప్ చేయకపోవడమే మంచిది. ఈ లోపు చక్కెరను మిక్సీ జార్‌లోకి తీసుకోవాలి. అది మెత్తగా పొడి అయ్యేవరకు గ్రైండ్ చేసి పక్కన పెట్టుకోవాలి.



మామిడి పండ్ల ముక్కలను ఫ్రిజ్‌లో నుంచి తీసి.. వాటిని బ్లెండర్‌లో వేసుకోవాలి. దానిలో చల్లని పాలు, పంచదార, మ్యాంగో ఎసెన్స్, ఐస్ క్యూబ్స్ వేసుకోవాలి. మ్యాంగో ఎసెన్స్ వల్ల మిల్క్ షేక్ మరింత రుచిగా మారుతుంది. మంచి ఫ్లేవర్‌నిస్తుంది. వద్దనుకునేవారు దానిని స్కిప్ చేయవచ్చు. తాగినప్పుడు మంచి ఫ్లేవర్ కావాలనుకుంటే మాత్రం కచ్చితంగా వేసుకోండి.

ఇప్పుడు హై స్పీడ్‌లో మిల్క్‌షేక్‌ను బ్లెండ్ చేయాలి.

మామిడి ముక్కలు పూర్తిగా బ్లెండ్ అయి.. పాలు పూర్తిగా కలిసిపోయేలా బ్లెండ్ చేసుకోవాలి. దానిని గ్లాసులో పోసుకుని సర్వ్ చేసుకోవటమే. నానబెట్టిన జీడిపప్పు, మామిడి ముక్కలతో దీనిని సర్వ్ చేసుకుంటే అద్భుతంగా ఉంటుంది.

మ్యాంగో లస్సీ

కావలసిన పదార్థాలు : మామిడిపండ్లు - రెండు, పెరుగు - రెండు కప్పులు, యాలకుల పొడి - చిటికెడు, పిస్తా తరుగు - ఒక స్పూన్లు, చక్కెర - రెండు స్పూను.

తయారీ విధానం : బాగా పండిన మామిడి పండును తీసుకోవాలి. తొక్కను తీసి గుజ్జునంతా ఒక గిన్నెలో వేసుకోవాలి. దాన్ని స్పూన్‌తో బాగా కలపాలి. లేదంటే బ్లెండర్లో వేసి ఒకసారి మెత్తని పేస్ట్‌లా చేసుకుని ఒక గిన్నెలో వేసుకోవాలి. అందులో పెరుగు, చక్కెర, యాలుకల పొడి వేసి బాగా కలపండి. కాసేపు ఫ్రిడ్జ్‌లో ఉంచి బయటకు తీయండి. పైన పిస్తా తరుగును చల్లండి. ఒక గ్లాసులో వేసుకొని తాగితే మ్యాంగో లస్సీ అదిరిపోతుంది. ముఖ్యంగా పిల్లలకు ఇది బాగా నచ్చుతుంది.



ఇడ్లీలు

కావలసిన పదార్థాలు : మామిడి పండు గుజ్జు- రెండు కప్పులు, నెయ్యి - రెండు టేబుల్‌స్పూన్లు, ఇడ్లీ రవ్వ - రెండు కప్పులు, చక్కెర



పొడి - అర కప్పు, యాలకుల పొడి - అర టీస్పూను, మిరియాల పొడి - పావు టీస్పూను, పెరుగు - అర కప్పు, పాలు - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, జీడిపప్పు - గార్నిష్‌కి సరిపడా

తయారీ విధానం : బాండీలో రెండు స్పూన్ల నెయ్యి వేసి జీడిపప్పుని దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఆ నేతిలోనే ఇడ్లీ రవ్వను సన్నని మంట మీద వేయించుకోవాలి. ఒక పెద్ద బౌల్‌లో మామిడి పండు గుజ్జు, చక్కెర పొడి, ఉప్పు, పెరుగు, యాలకుల పొడి, మిరియాల పొడి, వేయించిన ఇడ్లీ రవ్వ వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని రెండు గంటల పాటు నానబెట్టాలి. రెండు గంటల తర్వాత ఈ పిండిలో కొద్ది కొద్దిగా పాలు పోస్తూ ఇడ్లీ పిండిలా కలుపుకోవాలి. ఇడ్లీ పాత్రకు నెయ్యి రాసుకుని పిండి వేయాలి. దోరగా వేయించిన జీడిపప్పు పలుకులను ఇడ్లీ పిండి పైన గార్నిష్ చేసుకోవాలి. 20 నిమిషాల పాటు చిన్న మంటపై వాటిని ఉడకనిస్తే ఎంతో రుచిగా ఉండే మామిడి పండు ఇడ్లీ రెడీ..! ఐదు నిమిషాల తర్వాత సర్వ్ చేసుకుంటే సరిపోతుంది.

ఐస్ క్రీమ్

కావలసిన పదార్థాలు : రెండు పెద్ద పండిన మామిడి పండ్లు, 1/2 లీటర్ పాలు, 200 గ్రా క్రీమ్, 100 గ్రాముల చక్కెర, 2 టేబుల్ స్పూన్ల మొక్కజొన్న పిండి



తయారీ విధానం : ముందుగా పావు కప్పు పాలను సపరేట్‌గా తీసుకోవాలి. మిగిలిన పాలను పాన్‌లో పోసుకుని వేడి చేసుకోవాలి. పాలు మరిగే లోపు.. మామిడిపండు తొక్క తీసి.. ముక్కలు ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇప్పుడు ఆ ముక్కలను, పంచదారను కలిపి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. పాలు మరిగిన తర్వాత... ముందుగా పక్కన పెట్టుకున్న పాలలో మొక్కజొన్న పిండిని కలుపుకోవాలి.

మరుగుతున్న పాలలో మొక్కజొన్న పిండి కలిపిన పాలు వేసి 5-6 నిమిషాలు ఉండలు కట్టకుండా కలుపుకోవాలి. కొద్దిగా చిక్కగా అయిన తర్వాత స్టవ్ ఆఫ్ చేయాలి. అది చల్లారిన తర్వాత అందులో మామిడికాయ గుజ్జు, క్రీమ్ వేసి బీట్ చేయండి. గాలి చొరబడని కంటైనర్‌లో ఐస్‌క్రీం కోసం తయారు చేసిన పేస్ట్‌ను నింపి, దానికి సన్నగా తరిగిన మామిడికాయ ముక్కలను వేయండి. కంటైనర్‌ను 7-8 గంటలు ఫ్రిజ్‌లో ఉంచండి. రుచికరమైన మ్యాంగో ఐస్ క్రీమ్ రెడీ.

జామ్

కావలసినవి కావలసిన పదార్థాలు : రెండు పెద్ద గుజ్జు మామిడి పండ్లు, 1/2 కప్పు పంచదార, మీరు కావాలనుకుంటే 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం వేసుకోవచ్చు.



తయారీ విధానం :

మామిడి పండు గుజ్జును మిక్సీలో మెత్తగా చేసుకోవాలి. ఇప్పుడు ఆ గుజ్జును పాన్‌లో వేసి 2 నిమిషాలు వేడి చేయాలి. తర్వాత పంచదార వేసుకోవాలి. కొద్దిసేపు ఉడికించుకున్నాక మిశ్రమం గట్టిపడుతుంది. తరువాత స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. కొద్దిగా చల్లారాక నిమ్మరసం పిండి మిక్స్ చేయాలి. పూర్తిగా చల్లారిన తర్వాత... గాలి చొరబడని గాజు కంటైనర్‌లో పెట్టుకోవాలి. బయట ఉంచితే నెల రోజులు ఉంటుంది. ఫ్రిజ్‌లో పెడితే.. సంవత్సరమంతా జామ్‌ను ఎంజాయ్ చేయవచ్చు. ■

పల్లీలతో ప్రయోజనాలు...



పల్లీలు.. ఇవి చర్మ సౌందర్యాన్ని పెంచటంలో ఎంతో తోడ్పడతాయి. వీటిని రెగ్యులర్‌గా తినటం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇవి బరువును సైతం నియంత్రిస్తాయి. మెదడు పనితీరును నిర్వహించడంలో ఇవి దోహదపడతాయి. తగు మోతాదులో పల్లీలను తినటంవల్ల డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. మెరుగైన జీర్ణ ఆరోగ్యం వీటితో లభిస్తుంది. పల్లీలను వేయించి, తేనెతో కలిపి తీసుకుంటే మొటిమల సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. సోరియాసిస్, ఎగ్జిమా వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందాలంటే వీటిని క్రమం తప్పకుండా తింటుండాలి.

ఒత్తిడిని జయించాలంటే..

మారుతున్న జీవన విధానం, పని వేళల్లో మార్పులు, మారిన వర్క్ కల్చర్ కారణం ఏదైనా చాలా మంది ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారు. ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకూ టెన్షన్‌తో కూడిన జీవితం కారణంగా చాలా మంది మానసిక సమస్యల బారిన పడుతున్నారు. దీంతో మానసిక ప్రశాంతతను కోల్పోతున్నారు. అయితే ఈ సమస్య నుంచి బయటపడడానికి కొన్ని రకాల చిట్కాలను పాటించాలని నిపుణులు చెబుతున్నారు. అవేంటో చూద్దాం...

- ఎక్కువ సేపు పని చేసి తర్వాత ఏర్పడే ఒత్తిడిని చిత్తు చేయడంలో ధ్యానం అద్భుతంగా పనిచేస్తుంది. ఉదయం లేదా సాయంత్రం, ఏకాంత ప్రదేశంలో కూర్చుని, కళ్ల మూసుకుని శ్వాసపై దృష్టి పెట్టాలి. ఇలా క్రమం తప్పకుండా ప్రతీ రోజూ చేస్తే మార్పు మీరే స్పష్టంగా గమనిస్తారని నిపుణులు చెబుతున్నారు.
- సంగీతం వినడం వల్ల మాననసిక స్థితితో పాటు భావోద్వేగాలను చాలా వరకు మెరుగుపరుస్తుంది. ఇది మనల్ని సంతోషంగా ఉంచడంలో సహాయపడుతుంది. రోజులో కొంత సేపు సంగీతం వింటే ఒత్తిడి తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది.
- ఏదైనా పుస్తకాన్ని చదవడం వల్ల కూడా ఒత్తిడి దూరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజులో కొద్ది సేపు పుస్తకం చదవడం వల్ల మనస్సు టెన్షన్, ఒత్తిడి లేకుండా ఉంటుంది. మనస్సును రిలాక్స్‌గా ఉంచడానికి చదవడం సులభమైన మార్గం.
- మానసిక ఒత్తిడిని తగ్గించడంలో శారీరక వ్యాయామం కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ప్రతీ రోజూ వాకింగ్, యోగా, రన్నింగ్ వంటి వాటితో మనసు ప్రశాంతంగా మారుతుంది.
- ఇక పనిలో ఎంత బిజీగా ఉన్న ప్రతీ రోజూ కొద్ది సేపైనా మీకు కావాల్సిన వారితో మాట్లాడాలని చెబుతున్నారు. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా గడపాలి. ఇలా చేయడం వల్ల ఒత్తిడి బలదూర్ అవుతుంది. ■

భువనగిరిలో సీపీఐ(ఎం)ను గెలిపించాలి



(మొదటిపేజీ తరువాయి)

అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో తమ్మినేని మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే మోడీ మళ్ళీ అధికారంలోకి రావొద్దన్నారు. కులమత తారతమ్యం లేకుండా జీవిస్తున్న లౌకిక రాజ్యాన్ని సమాధి చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. కార్పొరేట్ రాజ్యాన్ని తీసుకొచ్చి, మనువాద సిద్ధాంతాన్ని రాజ్యాంగంగా మార్చే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. అందుకే దేశంలో బీజేపీని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీని గద్దె దించాలన్న లక్ష్యంతోనే దేశంలోని 28 రాజకీయ పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడ్డాయని చెప్పారు. భువనగిరిలో తాము పోటీ చేస్తున్నామని, సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మిగిలిన స్థానాల్లో బీజేపీని ఓడించేందుకు ఇండియా కూటమిలోని కాంగ్రెస్‌ను బలపరుస్తున్నామని చెప్పారు. బీసీ నినాదం అందుకున్న బీజేపీ గడిచిన పదేండ్లలో బీసీ గణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ గణన చేయాలని కోరుతున్నా ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ గడిచిన పదేండ్లలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను సైతం భర్తీ చేయలేదని తెలిపారు. ప్రయివేటు రంగాల్లో రిజర్వేషన్లు లేకుండా పోయాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తోందని, దాంతో నిరుద్యోగం పెరిగిందన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో నాలుగు నల్ల చట్టాలు తీసుకువచ్చి 750 మంది రైతులను పొట్టన పెట్టుకుందని విమర్శించారు. 2022 వరకు అందరికీ ఇల్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ ప్రయత్నం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఎందుకు ఇంకా పేదలు ఇండ్ల స్థలాలు, ఇండ్ల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజ్యాంగ సంస్థలైన ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలను జేబు సంస్థలుగా మలుచుకొని ధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రులపై సైతం కేసులు విధిస్తూ జైలుపాలు చేస్తున్నారని తెలిపారు. ఢిల్లీ, జార్ఖండ్ ముఖ్యమంత్రుల ఉదంతాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేవలం ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులపైనే ఎందుకు దాడులు జరుగుతున్నాయని, బీజేపీలోని నాయకులపై ఎందుకు ఆ సంస్థలు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. 2006లో వామపక్షాల ఉద్యమ ఫలితంగానే ఉపాధి హామీ చట్టం వచ్చిందని గుర్తు చేశారు. దాన్ని సైతం మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. ఈ తరుణంలో మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అందుకనే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి, వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, యాదయ్య, జగదీష్, కవిత, జిల్లా కమిటీ సభ్యులు జగన్, సీహెచ్ జంగయ్య, శ్యాంసుందర్, శ్రీనివాసరెడ్డి, అంజయ్య, ఏర్పుల నర్సింహ, దుబ్బాక రాంచందర్, ఆలంపల్లి నర్సింహ, ఆయా ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలి

- ఎలక్టోరల్ బాండ్ల పేరుతో అవినీతి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య
- ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణలపై మాటిచ్చిన మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరామ్‌నాయక్



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజా వ్యతిరేక మతోన్మాద బీజేపీని ఓడించాలని, సీపీఐ(ఎం) బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. బుధవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో కొండ్రెడ్డి చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మతోన్మాద, కార్పొరేట్ విధానాలతో దేశ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని ఓడించి లౌకిక శక్తులను పార్లమెంట్‌కు పంపాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పదేండ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ కార్పొరేట్లకు దోచిపెట్టిందని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల పేరుతో బీజేపీ పెద్ద అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రూ.16 వేల కోట్లు వస్తే అందులో రూ.8262 కోట్లు కేవలం బీజేపీ ఖాతాలో పడ్డాయని అన్నారు. కార్మికులకు ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ రోజుకు రూ.178గా బీజేపీ నిర్ణయించడం దారుణం అన్నారు. 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేల కోట్ల లాభాలు కట్టబెట్టేందుకు తెగబడిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ దిశగా బాటలు వేశారని ఆరోపించారు. పదేండ్లలో 1,30,000 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. 2017లో మోడీ పార్లమెంటు సాక్షిగా కనీసం మద్దతు ధరకు హామీ ఇచ్చి అమలు చేయకుండా రైతులను మోసం చేశారని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ అమలు చేయకపోగా, ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను సైతం భర్తీ చేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానన్న మోడీ.. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారని తెలిపారు. రాజ్యాంగ సంస్థలైన ఈడీ, సీబీఐ, ఈసీ. ఐటీలను.. దుర్వినియోగం చేస్తున్నదని, బీజేపీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రశ్నించే వారిపై ఉ.పా లాంటి క్రూర చట్టాలను ప్రయోగించి అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని అన్నారు.

ఇలాంటి బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ మాట్లాడుతూ.. ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు మద్దతు ధరతో పాటు సాగు నీరు అందిస్తామని అన్నారు. సీపీఐ(ఎం) నాయకుల సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రత్నం రాజేందర్, బీరెడ్డి సాంబశివ, కాంగ్రెస్ పార్లమెంట్ సమన్వయ కర్త అనిల్‌కుమార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకట క్రిష్ణ, సీపీఐ(ఎం) నాయకులు గ్యానం వాసు, కొప్పుల రఘుపతి, పొదిల్లా చిట్టిబాబు, ఎండీ దావుద్, తీగల ఆగిరెడ్డి, కుమ్మరి శ్రీను, గపూర్,రాజేష్, చిన్న చిరంజీవి, ఐలయ్య సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఓటమి స్పష్టం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. మూడు దశల్లో జరిగిన ఓటింగు సరళి మోడీ, బీజేపీపై వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. అందుకనే అదానీ, అంబానీలను మోడీ తిడుతున్నారని, కాంగ్రెస్‌కు డబ్బులిచ్చారని విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. అతని అభద్రతాభావమే ఓటమి ఖాయమైందని తెలిసిపోతుందన్నారు. మోడీని గద్దె దించితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందుకనే గుంటూరు నుంచి పోటీచేస్తున్న సీపీఐ ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి నుంచి పోటీచేస్తున్న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకర్‌ను గెలిపించాలని కోరారు. పోలింగు తగ్గడమంటే మోడీ హవా ఏమీ లేదని తెలిసిపోతుందన్నారు. మోడీ హవాలేదని తేలడంతో ప్రచారాన్ని మార్చి హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలు పెంచేవిధంగా మాట్లాడుతున్నారన్నారు. లవ్ జిహాద్, గోరక్షణ పేరుతో దాడులకు తెగబడుతున్నారని తెలిపారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్య పునాదులైన నాలుగు స్తంభాలు దెబ్బతిన్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మోడీని గద్దె దించితేనే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోగలమన్నారు. సహజ వనరులను లూటీ చేశారని, అటవీ ప్రాంతం నుంచి గిరిజనులను తరిమేసేలా చట్టాల్లో మార్పులు తెచ్చారని అన్నారు. దేశంలో ప్రతి గంటకూ మహిళలపై 46 దాడులు జరుగుతున్నాయని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత పెద్దయెత్తున దాడులు జరగడం ఇదే మొదటిసారని తెలిపారు. ఒకప్పుడు రాష్ట్రానికి బీజేపీ అన్యాయం చేసిందని చెప్పిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఏం న్యాయం చేసిందని బీజేపీతో కలిశారో సమాధానం చెప్పాలన్నారు. గతంలో వాజ్‌పేయి కాలంలోనూ ఇలాగే చేసి పదేళ్లపాటు అధికారానికి దూరమయ్యారని, ఇప్పుడూ అదే పరిస్థితి వస్తుందని, బీజేపీతో కలవడం టీడీపీకి నష్టమని హెచ్చరించారు.

సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, ఈసారి రాష్ట్రంలో పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాలు, మైనార్టీలకు స్థానం లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేండ్లలో ప్రతిపక్షాలను కలవని ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, అతను అధికారంలో ఉండటానికి ఏ మాత్రమూ అర్హత లేదని తెలిపారు. ఏ ముఖం పెట్టుకుని చంద్రబాబు బీజేపీతో కలిశారో ప్రజలకు చెప్పాలని కోరారు. మాజీ ఎంపీ పి మధు మాట్లాడుతూ.. దేశం బాగుపడాలంటే కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు, జగన్ అధికారంలోకి రాకూడదని అన్నారు. వీరంతా కలిసి దొంగలు ఊళ్లు పంచుకున్నట్టు రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని పేర్కొన్నారు.

ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలీ మాట్లాడుతూ.. మోడీ పాలనలో భారత జాతికి ప్రమాదం వచ్చిందని అన్నారు. చంద్రబాబు ఢిల్లీని మించిన రాజధాని నిర్మిస్తానని చెప్పినా కనీసం ఒక్క భవనం కూడా కట్టలేదని, జగన్ అయితే అనవాళ్లు లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుంటూరు పార్లమెంటు అభ్యర్థి జంగాల అజయ్, మంగళగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి జొన్నా శివశంకరరావు, తాడేపల్లి మాజీ సర్పంచ్ డి శ్రీనివాసకుమారి, ఆవాజ్ రాష్ట్ర నాయకులు చిస్తీ తదితరులు మాట్లాడారు. ప్రజానాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయలేదన్నారు. ఇండియా వేదిక అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందన్నారు. ఈ సభల్లో సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, వి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు వి సంజీవరెడ్డి, సీపీఐ ఏపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ అదే తీరు..

(మొదటిపేజీ తరువాయి)

ద్రౌపది ముర్ము ఎన్నికలో కాంగ్రెస్ వర్ణ వివక్షతోనే వ్యతిరేకించిందని కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా జాతి వివక్షపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం లక్ష్మీపురంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో బీజేపీ వరంగల్, మహబూబాబాద్, కరీంనగర్ అభ్యర్థులు ఆరూరి రమేష్, అజ్మీరా సీతారాంనాయక్, బండి సంజయ్ గెలుపునకు నిర్వహించిన బహిరంగసభల్లో మోడీ ప్రసంగించారు. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ వెలిగిపోతోందని, ఒకప్పుడు రక్షణ రంగంలో ఆయుధాలు దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసుకునే స్థాయికి ఎదిగామని తెలిపారు. కేంద్రంలో బీజేపీ సంస్కరణ వల్లే పేదవానికి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని, పదేండ్ల ఎన్డీయే పాలనలో వ్యవసాయాన్ని ఆధునికీకరించి లాభసాటిగా మార్చామని, ఏకంగా డ్రోన్లను ప్రోత్సహించామని చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయం అందిస్తూనే మరోవైపు చేనేతలకు టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి మెజార్టీ స్థానాలు ఇవ్వాలని వేడుకున్నారు. రాష్ట్ర రాజకీయాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు. కాళేశ్వరంలో కేసీఆర్ లక్ష కోట్ల రూపాయల కుంభకోణం చేస్తే.. ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కారు ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో ప్రజల సంపదను దోచుకుంటోందని ఆరోపించారు. మాజీ ప్రధాని పీవీ భౌతికకాయాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి అనుమతించకుండా కాంగ్రెస్ అవమానించిందన్నారు. తమ ప్రభుత్వం పీవీకి భారతరత్న ప్రకటించి గౌరవించిందని తెలిపారు. ఎస్సీలకు వ్యతిరేకంగా రిజర్వేషన్లన్నీ ముస్లింలకు చెందాలని కాంగ్రెస్ నేత అంటున్నారని, ఆ రిజర్వేషన్లకు ఎవరు వ్యతిరేకమో ప్రజలు గమనించాలని కోరారు. 'కుటుంబం వల్ల.. కుటుంబం చేత.. కుటుంబం కోసం..' ఈ నినాదంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పని చేస్తున్నాయని, ఆ రెండు పార్టీలూ నాణేనికి బొమ్మా బొరుసులాంటివి అని అన్నారు. ఓటుకు నోటు కేసుపై బీఆర్ఎస్ విచారణ చేయించకుండా, కాళేశ్వరం ప్రాజెక్టులో కాంగ్రెస్ విచారణకు ఆదేశించకుండా ఒకరినొకరు కాపాడుకుంటున్నారని, ఇది వారిద్దరి ఫెవికాల్ బంధానికి అద్దం పడుతోందన్నారు. కరీంనగర్, వరంగల్, మహబూబాబాద్‌ల్లో బీజేపీ గెలుపు ఖాయమైందని, కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరో ప్రజలకు తెల్వదని, బీఆర్ఎస్ ప్రభావం మచ్చుకైనా కనిపించడం లేదని అన్నారు.

దక్షిణకాశీకి కనీస హామీనివ్వని ప్రధాని.. కనీసం కోరని 'బండి'

ప్రచార సభకు హాజరయ్యే ముందే వేములవాడ రాజరాజేశ్వరస్వామిని ప్రధాని మోడీ దర్శించు కుని కోడె మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సభలో 'దక్షిణ కాశీ భగవానుడికి ప్రణామాలు..' అంటూ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన ఈ ఆలయ ప్రతిష్ట గురించిగానీ, ఇక్కడి అభివృద్ధి గురించిగానీ ఒక్క మాటా మాట్లాడలేదు. కనీసం వారణాసిలా వేములవాడను అభివృద్ధి చేస్తామని ప్రధాని చెబుతారని ఆశించిన బీజేపీ శ్రేణులకు ఒక్క హామీ ఇవ్వకుండా నిరాశే మిగిల్చారు. ఇదే సమయంలో మరోమారు ఎంపీగా పోటీ చేస్తున్న బండి సంజయ్ సైతం తన ప్రసంగంలో అసాంతం మోడీని పొగడ్తలతో ముంచెత్తారే తప్ప కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గానికి కావాల్సిన ఒక్క వినతినీ మోడీ ముందు పెట్టలేదు. ఆద్యంతం ఈ ప్రచార సభ మోడీ పొగడ్తలు, విపక్షాలపై విమర్శలతోనే సాగడం గమనార్హం.

మోడీ ప్రసంగంపై జనం విముఖత

వరంగల్ జిల్లా లక్ష్మీపురం మైదానంలో జరిగిన బీజేపీ 'ఓరుగల్లు జనజాతర' సభకు ప్రధాని మోడీ ఉదయం 11:30 గంటలకు రావాల్సి ఉండగా మధ్యాహ్నం 12:30 గంటలకు సభ ప్రాంగణానికి చేరుకున్నారు. దాంతో ఎండ వేడికి తట్టుకోలేక.. ప్రసంగం ప్రారంభించే దశలోనే జనాలు వెను తిరగడం మొదలుపెట్టారు. భానుడి ఉగ్రరూపంతో పాటు పసలేని మోడీ ప్రసంగం వినలేక ప్రజలు వెళ్లిపోయారు. దాంతో నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహం చెందారు. అంతేకాదు, సభా ప్రాంగణంలో ప్రజల కోసం ఏర్పాటుచేసిన మజ్జిగ ప్యాకెట్లు, తాగునీటి ప్యాకెట్లు వారికి అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జనాన్ని సభాస్థలికి చేర్పించేంతవరకు బీజేపీ శ్రేణులు చూపెట్టిన ప్రత్యేక శ్రద్ధ, వారికి సదుపాయాలు కల్పించే విషయంలో పెట్టలేదని చర్చ సాగుతోంది.

DETAILED PUBLIC STATEMENT IN TERMS OF REGULATIONS 3(1) AND 4 READ WITH REGULATIONS 13(4), 14(3), 15(2) AND OTHER APPLICABLE REGULATIONS OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED, TO THE PUBLIC SHAREHOLDERS OF

CIGNITI TECHNOLOGIES LIMITED

Registered Office: Suite No.106 & 107, 6 - 3 - 456 / C, MGR Estates, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, Telangana, 500082
Tel: +91 40 3070 2255; **Fax:** +91 40 3070 2299; **Website:** www.cigniti.com

OPEN OFFER FOR ACQUISITION OF UP TO 71,62,210 FULLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE OF INR 10 EACH ("OFFER SHARES") REPRESENTING 26.00% OF THE EXPANDED VOTING SHARE CAPITAL (*AS DEFINED BELOW*) OF CIGNITI TECHNOLOGIES LIMITED ("TARGET COMPANY") FROM THE PUBLIC SHAREHOLDERS OF THE TARGET COMPANY BY COFORGE LIMITED ("ACQUIRER") AND COFORGE PTE. LTD. ("PAC") ("OFFER"/ "OPEN OFFER") IN COMPLIANCE WITH THE REQUIREMENTS OF THE TAKEOVER REGULATIONS.

This detailed public statement ("**DPS**") is being issued by IIFL Securities Limited, the manager to the Offer ("**Manager to the Offer**"), for and on behalf of the Acquirer and the PAC, to the Public Shareholders of the Target Company, pursuant to and in compliance with Regulations 3(1) and 4 read with Regulations 13(4), 14(3), 15(2) and other applicable regulations of the Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments thereto ("**Takeover Regulations**"), and pursuant to the public announcement dated May 2, 2024 ("**PA**" or "**Public announcement**") filed with BSE Limited ("**BSE**") and National Stock Exchange of India Limited ("**NSE**") (collectively referred to as the "**Stock Exchanges**"), Securities and Exchange Board of India ("**SEBI**") and sent to the Target Company in terms of Regulation 14(1) and 14(2) of the Takeover Regulations.

For the purposes of this DPS, the following terms have the meanings assigned to them below:

"**Equity Shares**" or "**Shares**" means the fully paid-up equity shares of face value of INR 10 each of the Target Company.

8. In terms of Regulations 18(4) of the Takeover Regulations, the Offer Price or the Offer Shares may be revised at any time before the commencement of 1 (one) Working Day before the commencement of the Tendering Period. In the event of such revision, the Acquirer and PAC shall (i) make corresponding increase to the escrow amount, (ii) make public announcement in the same newspapers in which this DPS has been published, and (iii) simultaneously notify the BSE, NSE, SEBI and the Target Company at its registered office of such revision. Such revision would be done in compliance with applicable requirements prescribed under the Takeover Regulations.

V. FINANCIAL ARRANGEMENTS

1. The total consideration for the Offer Size at the Offer Price, assuming full acceptance of this Offer, is INR 10,13,45,27,150/- ("**Maximum Consideration**").

2. The Acquirer, the Manager and ICICI Bank Limited, having an office at ICICI Bank Tower, Near Chakli Circle, Old Padra Road, Vadodara, Gujarat - 390007 ("**Escrow Bank**") have entered into an escrow agreement dated May 2, 2024 ("**Offer Escrow Agreement**"). Pursuant to the Offer Escrow Agreement, the Acquirer has opened an escrow account under the name and title of "Coforge Limited Open Offer Escrow Account" ("**Offer Escrow Account**") with the Escrow Bank and the Escrow Bank has provided a bank guarantee of INR 1,77,28,00,000/- and the Acquirer has made a cash deposit of INR10,13,45,272/-, being 1% of the Maximum Consideration in the Offer Escrow Account in accordance with Regulation 17 of the Takeover Regulations. The Manager has been duly authorized to realize the monies lying to the credit of the Offer Escrow Account in terms of the Takeover Regulations. The cash deposit has been confirmed by the Escrow Bank vide letter dated May 6, 2024.

3. The PAC has been granted a committed line of financing on May 2, 2024, for an amount not exceeding USD 250 million by the Hongkong and Shanghai Banking Corporation, GIFT city branch to fund the acquisition of the Equity Shares of the Target Company.

4. Ghosh Khanna & Co. LLP, Chartered Accountants, having office at L-2A Hauz Khas Enclave, New Delhi-110016 , Fax no: +91 (011) 2696 2985 has, vide its report dated May 2, 2024 reported that basis the committed line of financing as set out in paragraph 3 above, the Acquirer has firm financial arrangements through verifiable means to meet its payment obligations under this DPS Offer.

5. Based on the above and the certificate dated May 2, 2024 provided by Ms. Deepti Manchanda, Partner at Ghosh Khanna & Co. LLP., Chartered Accountants, Membership No. 517699, the Manager to the Offer is satisfied that firm arrangements have been put in place by the Acquirer and PAC to fulfill the obligations in relation to this Offer through verifiable means in accordance with the Takeover Regulations.

6. In case of any upward revision in the Offer Price or the Offer Size, the Acquirer and / or the PAC shall deposit additional funds in the Offer Escrow Account as required under the Regulation 17(2) of the Takeover Regulations.

7. In terms of Regulation 22(2) and the proviso to Regulation 22(2A) of the Takeover Regulations, subject to the Acquirer depositing in the Offer Escrow Account, cash of an amount equal to 100% of the Maximum Consideration, the Acquirer may, after the expiry of 21 (twenty one) days from date of this DPS, subject to fulfillment or waiver of the conditions as detailed in Part II (*Background to the Offer*), complete the Initial Promoter Closing and the closing under SPA 2 and appoint its directors on the board of the Target Company pursuant to the SPAs and as more particularly set out in paragraph 3.1.1 of Part II.

VI. STATUTORY AND OTHER APPROVALS

1. Other than the Mandatory Statutory Approvals (*as mentioned in paragraph 2 of Part II*), to the best of the knowledge of the Acquirer and PAC, there are no statutory or other approvals required to complete the acquisition of the Offer Shares as on the date of this DPS. If, however, any statutory or other approval becomes applicable prior to completion of the Offer, the Offer would also be subject to such other statutory or other approval(s).

2. All Public Shareholders, including non-resident holders of Equity Shares, must obtain all requisite approvals required, if any, to tender the Equity Shares (including without limitation, the approval from the RBI) and submit such approvals, along with the other documents required to accept this Offer. In the event such approvals are not submitted, the Acquirer and the PAC reserve the right to reject such Equity Shares tendered in this Offer. Further, if the holders of the Equity Shares who are not persons resident in India had required any approvals (including from the RBI, or any other regulatory body) in respect of the Equity Shares held by them, they will be required to submit such previous approvals, that they would have obtained for holding the Equity Shares, to tender the Offer Shares, along with the other documents required to be tendered to accept this Offer. In the event such approvals are not submitted, the Acquirer and the PAC reserve the right to reject such Offer Shares.

3. In case of delay in receipt of any statutory approval that may be required by the Acquirer and the PAC at a later date, SEBI may, if satisfied that such delay in receipt of the requisite statutory approval(s) was not attributable to any willful default, failure or neglect on the part of the Acquirer to diligently pursue such approval, and subject to such terms and conditions as may be specified by SEBI, including payment of interest in accordance with Regulation 18(11) of the Takeover Regulations, grant an extension of time to the Acquirer and PAC to make the payment of the consideration to the Public Shareholders whose Offer Shares have been accepted in the Offer. Where any statutory approval extends to some but not all of the Public Shareholders, the Acquirer shall have the option to make payment to such Public Shareholders in respect of whom no statutory approvals are required in order to complete this Offer.

4. In terms of Regulation 23(1) of the Takeover Regulations, in the event that the Mandatory Statutory Approvals or the any other approvals which may become applicable prior to completion of the Offer are not received, the Acquirer and/ or PAC shall have the right to withdraw the Offer. Other than the Mandatory Statutory Approvals, the completion of the acquisition under the SPAs is conditional upon the SPA Conditions. In the event the SPA Conditions are not met for reasons outside the reasonable control of the Acquirer, then the SPAs may be rescinded, and the Offer may be withdrawn, subject to applicable law. In the event of withdrawal of this Offer, a public announcement will be made within 2 (two) Working Days of such withdrawal, in accordance with the provisions of Regulation 23(2) of the Takeover Regulations.

VII. TENTATIVE SCHEDULE OF ACTIVITY

Activity	Day and Date#
Public Announcement	Thursday, May 2, 2024
Publication of DPS in the newspapers	Thursday, May 9, 2024
Last date of filing of the draft Letter of Offer with SEBI	Thursday, May 16, 2024
Last date for public announcement for competing offer(s)	Friday, May 31, 2024
Last date for SEBI observations on draft Letter of Offer (in the event SEBI has not sought clarifications or additional information from the Manager to the Offer)	Friday, June 7, 2024
Identified Date*	Tuesday, June 11, 2024
Last date for dispatch of the Letter of Offer to the Public Shareholders of the Target Company whose names appear on the register of members on the Identified Date	Wednesday, June 19, 2024
Last Date by which the committee of the independent directors of the Target Company shall give its recommendation	Monday, June 24, 2024
Last date for revising the Offer Price/Offer Size	Monday, June 24, 2024
Last date of publication of Offer Opening Public Announcement	Tuesday, June 25, 2024
Date of commencement of Tendering Period (**Offer Opening Date**)	Wednesday, June 26, 2024
Date of Expiry of Tendering Period (**Offer Closing Date**)	Tuesday, July 9, 2024
Last Date for completion of all requirements including payment of consideration	Wednesday, July 24, 2024
Last date for publication of post Open Offer public announcement in the newspapers in which this DPS has been published	Wednesday, July 31, 2024

** The Identified Date is only for the purpose of determining the Public Shareholders as on such date to whom the Letter of Offer would be sent. It is clarified that all the Public Shareholders of the Target Company (registered or unregistered) (except the (i) Acquirer and PAC; (ii) the parties to the Share Purchase Agreement (as mentioned in paragraph 2 of Part II (Background to the Offer) of this Detailed Public Statement; and (iii) the persons deemed to be acting in concert with the persons set out in (ii) above) are eligible to participate in this Offer at any time prior to the closure of this Open Offer.*

#The above timelines are indicative (prepared on the basis of timelines provided under the Takeover Regulations and are subject to receipt of relevant approvals from various statutory/regulatory authorities and may have to be revised accordingly.

VIII. PROCEDURE FOR TENDERING THE EQUITY SHARES IN CASE OF NON RECEIPT OF LETTER OF OFFER

1. All the Public Shareholders, holding the shares in dematerialized form are eligible to participate in this Offer at any time during the Tendering Period for this Offer. Please refer to Paragraph 3(e) below for details in relation to tendering of Offer Shares held in physical form.

2. Persons who have acquired Equity Shares but whose names do not appear in the register of members of the Target Company on the Identified Date i.e. the date falling on the 10th Working Day prior to the commencement of Tendering Period, or unregistered owners or those who have acquired Equity Shares after the Identified Date, or those who have not received the Letter of Offer, may also participate in this Offer.

3. The Public Shareholders are entitled to tender the Offer Shares under the stock exchange mechanism made available by Stock Exchanges in the form of a separate window ("**Acquisition Window**"), as provided under the Takeover Regulations and SEBI circular CIR/CFD/POLICYCELL/1/2015 dated April 13, 2015, SEBI Circular CFD/DCR2/CIR/P/2016/131 dated December 9, 2016 and SEBI Circular SEBI/HO/CFD/DCR-III/CIR/P/2021/615 dated August 13, 2021, and such other circulars or notifications as may be applicable, including any further amendments thereof or statutory modifications for the time in forceissued by SEBI ("**SEBI Circulars**"). In such case:

(a) BSE shall be the designated stock exchange ("**Designated Stock Exchange**") for the purpose of tendering the Offer Shares;

(b) The Acquirer and the PAC have appointed IIFL Securities Limited ("**Buying Broker**") as its broker for the Offer through whom the purchases and settlement of the Offer Shares tendered under the Offer shall be made. The contact details of the Buying Broker are as mentioned below:

IIFL Securities Limited
24th Floor, One Lodha Place, Senapati Bapat Marg
Lower Parel (West), Mumbai 400 013,
Maharashtra, India
Tel: +91 22 4646 4600
E-mail: ctl.openoffer@iiflcap.com
Investor grievance e-mail: ig.ib@iiflcap.com
Website: www.iiflcap.com
Contact person: Vishal Hase
SEBI registration no.: INZ000164132

(c) All Public Shareholders who desire to tender their Equity Shares under the Offer would have to intimate their respective stock brokers ("**Selling Broker**") within the normal trading hours of the secondary market, during the Tendering Period.

(d) The Acquisition Window will be provided by the Designated Stock Exchange to facilitate placing of sell orders. The Selling Broker can enter orders for Equity Shares in dematerialized form.

(e) Public Shareholders who wish to bid /offer their physical shares in the Offer are requested to send their original documents as mentioned in the Letter of Offer to Link Intime India Private Limited ("**Registrar to the Offer**") so as to reach them within 2 days from closure of the Tendering Period. It is advisable to email scanned copies of the original documents mentioned in the Letter of Offer, first to the Registrar to the Offer then send physical copies to the Registrar's address as provided in the Letter of Offer. The process for tendering the Offer Shares by the Eligible Shareholders holding physical Equity Shares will be separately enumerated in the Letter of Offer.

4. **The detailed procedure for tendering the shares in the Offer will be available in the Letter of Offer, which shall be available on SEBI's website (www.sebi.gov.in).**

IX. OTHER INFORMATION

1. The Acquirer, PAC and its directors accept full responsibility for the information contained in this DPS (other than information regarding the Sellers, the Target Company and information compiled from publicly available sources or provided by the Seller and the Target Company, which has not been independently verified by the Acquirer, PAC or the Manager to the Offer).

2. The information pertaining to the Target Company contained this DPS has been compiled from the information published or publicly available sources or provided by the Target Company.

3. Save as otherwise provided in this DPS, the Acquirer and PAC also accept full responsibility for their obligations under the Open Offer.

4. Unless otherwise stated, the information set out in this DPS reflects the position as of the date hereof.

5. Pursuant to Regulation 12 of the Takeover Regulations, the Acquirer has appointed IIFL Securities Limited as the Manager to the Offer.

6. The Acquirer has appointed Link Intime India Private Limited as the Registrar to the Offer.

7. This DPS and the PA shall also be available on SEBI's website (www.sebi.gov.in).

8. In this DPS, any discrepancy in any table between the total and sums of the amount listed is due to rounding off and/ or regrouping.

9. In this DPS, all references to "Rs." or "INR" are references to Indian Rupees.

Manager to the Offer

IIFL SECURITIES

IIFL Securities Limited
24th Floor, One Lodha Place, Senapati Bapat Marg
Lower Parel (West), Mumbai 400 013,
Maharashtra, India
Tel: +91 22 4646 4728
E-mail: ctl.openoffer@iiflcap.com
Investor grievance e-mail: ig.ib@iiflcap.com
Website: www.iiflcap.com
Contact person: Mukesh Garg/ Pawan Jain
SEBI registration no.: INM000010940

Registrar to the Offer

LINK Intime

Link Intime India Private Limited
C-101, 1st Floor, 247 Park, L.B.S. Marg, Vikhroli West
Mumbai 400 083, Maharashtra, India
Tel: +91 810 811 4949
E-mail: Cignititech.offer@linkintime.co.in
Website: www.linkintime.co.in
Investor grievance e-mail: Cignititech.offer@linkintime.co.in
Contact person: Ms. Pradnya Karanjekar
SEBI Registration No.: INR000004058

Issued by the Manager to the Offer
For and on behalf of the Acquirer

Sd/-
Authorised Signatory

For and on behalf of the PAC

Sd/-
Authorised Signatory

Place : New Delhi
Date : May 8, 2024



నవతెలంగాణ - ఎల్బీనగర్
తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు 2024 నేపథ్యంలో 07-మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజక వర్గంలోని 049-ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన ఈవీఎంలో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గుర్తులను, పేర్లను లోడింగ్ చేసిన అనంతరం వాటిని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, స్ట్రాంగ్ రూమ్ భద్రత సిబ్బంది, పొలిటికల్ పార్టీ అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం మెషిన్లను భద్రపరిచారు. వాటిని పోలింగ్ రోజున ఉపయోగిస్తారు.

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 28వ డివిజన్ శ్రీ నిలయ టౌన్షిప్ కాలనీలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాలనీవాసులను కోరారు. ఈ ప్రచారంలో డివిజన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - బడంగ్‌పేట్

40 మందిపై సస్పెన్షన్ వేటు

- ఎన్నికల విధులకు హాజరు కాని 40 మంది పీఓ, ఏపీఓలపై సస్పెన్షన్
- హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో
ఎన్నికల విధులకు గైర్హాజరైన 40 మంది పీఓ, ఏపీఓలను సస్పెండ్ చేసినట్టు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలింగ్ విధుల నిర్వహణ డ్యూటీలు కేటాయించిన వివిధ శాఖలకు చెందిన 40 మంది పీఓ , ఏపీఓ లు శిక్షణ తరగతులకు గైర్హాజరవడంతో పాటు ఎన్ని మార్లు ఎస్ఎంఎస్ పెట్టినా, రిమాండర్ చేసిన శిక్షణ తరగతులకు హాజరు కాలేదని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం (ఆర్.పి యాక్ట్)1951 ఉల్లంఘన కింద వారందరినీ సస్పెండ్ చేసినట్లు డీఈఓ తెలిపారు. పీఓ, ఏపీఓ లకు ఈ నెల 9,10 వ తేదీలలో మూడవ దశ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నందున అట్టి శిక్షణ తరగతులకు గైరాజరైనచో వారిపై కూడా ఇదే తరహా చర్యలు ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు.



సస్పెండైన వారు..
స్కూల్ ఎడ్యుకేషన్ శాఖకు చెందిన కె.యాదవరెడ్డి, ఎం.సుహాసిని, మహ్మద్ సలావుద్దీన్, హఫ్స ఖుద్సియ, జకిర షహీన్, గీత, కె.మాధురి, బి.పావని, సి.ఆర్. అరుణ కుమారి, ఎస్. మరియా గోరెట్టి, ఆర్. లక్ష్మణ్ కుమార్, శ్రీలత, రవి నిరంజని, ఎ.రాధ, డి.నాగరాజు, వి.కవిత, సాదిక్ ఉన్నిసా బేగమ్, ఎం. మోహన్ రాజ్, శ్రీమతి టి. శౌరిలమ్మ పి శుభ చైత్ర, ఈ. వేణుగోపాల్, మొహమ్మద్, షమీ యుద్దీన్, మహమ్మద్ అయూబ్ ఖాన్, ఖాజా తాకీ యుద్దీన్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, కాలేజ్ ఆఫ్ సైన్స్‌కు చెందిన జె. వెంకటేశ్వరరావు, డాక్టర్ బి .అశోక్, డాక్టర్ బి. రవీందర్ రెడ్డి, డాక్టర్ పి సోమేశ్వర్, నిజాం కాలేజీకి చెందిన డాక్టర్ ఎం. లక్ష్మణ్, డాక్టర్ అప్క నాగేశ్వరరావు, పరిమళ కులకర్ణి, కోటి ఉమెన్స్ కళాశాలకు చెందిన డాక్టర్ శ్రీమతి పి ఆర్ సుష్మ కే దత్తాత్రేయ, డాక్టర్ ప్రియ కుమారి ఓయూ మెయిన్ క్యాంపస్ కి చెందిన చింతపట్ల శ్రీనివాస్, జి శ్రావన్య, డి ఆర్ డి ఎల్ కు చెందిన ఎల్. యుగంధర్, కాలేజ్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌కు చెందిన సైదా శ్యాంస్ అలియా, కె.సరితలను సస్పెండ్ చేయుటకు ఆయా శాఖలకు సిఫారసు చేసినట్లు రోనాల్డ్ రోస్ తెలిపారు.



బీజేపీని ఓడిద్దాం..
ఉపాధి హామీని రక్షించుకుందాం

- సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్
ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఓడించి..జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించుకుందామని సీపీఐ(ఎం) నాయకులు నర్సింహ, గుండె శివ కుమార్‌లు ప్రజలకు పిలుపునిచ్చారు. సీపీఐ (ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్ మండలం లస్కర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీల పనులను సీపీఐ(ఎం) బృందం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, చట్టాలను రక్షించుకోవాలంటే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర జరిగిందని ఆరోపించారు. గతంలో ఉపాధి హామీ కూలీలకు టెంటు, పనిచేసే చోట చిన్న పిల్లల రక్షణ కోసం మనుషులను ఏర్పాటు చేశారని, గడ్డపార మొన పదునుకు 60 రూపాయలు ఇచ్చేవారని గుర్తు చేశారు. అలాగే ఎండాకాలంలో ప్రతి గ్రూపుకు 30 రూపాయలు ఇచ్చేవారని, ఆకస్మికంగా పనిలో గాయాలు తగిలితే మెడికల్ కిట్టుతో పాటు వైద్యానికి డబ్బులు ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం పై సౌకర్యాలను తీసివేసి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం కమ్యూనిస్టుల సహకారంతో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం పేదలకు అన్నం పెడుతుందని తెలిపారు. నేడు బీజేపీ ప్రభుత్వం దానికి తీసివేయడానికి ప్రయత్నం చేస్తున్నదని, అందుకే బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలను కోరారు. పేదల సమస్యలపై ప్రశ్నించే గొంతుక, భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి మహమ్మద్ జాంగీర్‌ను గెలిపించాలని ఉపాధి కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

కాసానికి మద్దతుగా ప్రచారం



నవతెలంగాణ- బడంగ్‌పేట్
మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశం మేరకు బీఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజుకు మద్దతుగా బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ పరిధిలో ఉన్న బాలాజీ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గణేష్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో మాజీ ఉప సర్పంచ్ పోరెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు బొర్ర మాధవరెడ్డి, భద్రునాయక్, తిరుపతి, అమర్ సింగ్, చిరంజీవి, నర్సింగ్, కృష్ణ, శ్రీను, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

చేవెళ్లలో రంజిత్ రెడ్డి విజయం ఖాయం



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జీ.రంజిత్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్‌లోని 29వ డివిజన్ వెంకటాద్రి నివాస్ కాలనీలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ జీ.రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నందు కుమార్, గట్టు బాలకృష్ణ, నయనా చారి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి (బాబు), సంజీవ రెడ్డి, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌ను కలిసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్
పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బుధవారం మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా సరూర్‌నగర్ ప్రియదర్శిని పార్కులో పలువురు వాకర్స్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కారు గుర్తుకు ఓటేసి, రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని వాకర్స్‌ను కోరారు. పార్కులను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఉన్న పార్కులు దేశంలో మరెక్కడా లేవని అన్నారు. ఎప్పుడు అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డిని ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, తోట రాజశేఖర్, భాస్కర్ గంగపుత్ర, జగన్నాథ్ రెడ్డి, కుమార్, టింకు, ఆశిష్, రవి, శ్రీధర్, పలువురు వాకర్స్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



బాటసారులకు ఉచిత మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ - వనస్థలిపురం
వనస్థలిపురం రైతు బజార్ రోడ్డులో హిల్ కాలనీ పేజ్ టు ఏ కోటర్స్ రోడ్ నెంబర్ 2 కాలనీవాసుల ఆధ్వర్యంలో బాటసారులకు బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి తమ వంతు సహాయంగా కాలనీవాసులు తల కొంత డబ్బులు వేసుకొని గత వారం రోజుల నుండి మజ్జిగను పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీ మాజీ అధ్యక్షుడు మారం సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ రోజుకు 100 లీటర్ల మజ్జిగను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నెల రోజుల వరకు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గుప్తా, పెంటయ్య, ఆర్ అశోక్, చక్రపాణి, బిక్షపతి, మహేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి, యాదగిరి, ఈ వెంకటేష్ గౌడ్, చంద్రయ్య గౌడ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు కావాలా..
అపాయింట్మెంట్ ఉంటే తప్ప కలువని వ్యక్తి కావాలా..?



- కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్
ఆపదలో ఉండి ఆదుకోమని వచ్చిన ప్రజలకు అండగా ఉండే ఆపద్బాంధవుడు కావాలా.. అపాయింట్మెంట్ ఉంటే తప్ప కలవని వ్యక్తి కావాలా..? ఆలోచించండని చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 10వ డివిజన్ కార్పొరేటర్ ముద్ద పవన్ కుమార్ ఆధ్వర్యంలో లెనిన్ నగర్ నుండి నందీహిల్స్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. గతంలో ఎంపీగా ఉన్న సందర్భంలో అనేక అభివృద్ధి పనులు చేశానని గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. ఎవరైనా ఎప్పుడైనా తనను కలవచ్చని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యమంలో మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ జిల్లెల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, కార్పొరేటర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించండి : కార్పొరేటర్



నవతెలంగాణ - మీర్‌పేట్
మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 41వ వార్డు కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ గ్రామంలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని కోరారు. కేంద్రంలో ఎవరు అధికారంలోకి వచ్చినా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మనం కీలకం కాబోతున్నామని, అందుకే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు గోపి యాదవ్, శేఖర్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ సభను విజయవంతం చేద్దాం



- దేప భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి
చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ అభ్యర్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ ఈ నెల 9న సాయంత్రం 5 గంటలకు సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న సభను విజయవంతం చేద్దామని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. ఆర్కేపురం వాసవీ కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రామకృష్ణాపురం డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేతతో కలిసి ఆయన మాట్లాడారు. పార్లమెంట్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారానికి వస్తున్న రాహుల్ గాంధీకి పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. చేవెళ్లలో రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ నేత, బొడ్డుపల్లి మహిందర్, యాదవ రెడ్డి, సురేష్, గోపాల్ రెడ్డి, పగడాల శ్రీశైలం, పురుషోత్తం, సైదులు, కృష్ణ మణికంఠ, శ్రీను, శ్రీకాంత్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి



నవతెలంగాణ - హయత్‌నగర్
విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి చెందిన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ చందర్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం..హయత్‌నగర్ ముదిరాజ్ కాలనీకి చెందిన ఆలకుంట్ల జమ్ములయ్య తన భార్య పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. అతని స్వస్థలం నాగర్ కర్నూల్ జిల్లా. రోజు మాదిరిగా భార్యాభర్తలు తన ముగ్గురు పిల్లలతో కలిసి చెత్త సేకరణకు ఆటోలో వెళ్లారు.పెద్ద అంబర్‌పేట సన్ రైజ్, కుంట్లూర్ వద్దకు రాగానే భార్య చెత్త సేకరణకు వెళ్లగా భర్త ఆటోలో ఉండగా శివ శంకర్(05) బహిరంగ ప్రదేశంలో మూత్రం పోస్తుండగా.. నిన్న వీచిన గాలి వానకు విద్యుత్ తీగలు తెగి పడి ఉండగా అది బాలుడి కుడి కాలుకు తగిలింది. అది గమనించిన తల్లిదండ్రులు ఆ బాలుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. బాలుడి మృతికి కారణమైన పెద్ద అంబర్ పేట విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్టు పోలీసులు తెలిపారు.

'జీఎస్ఐ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి'



నవతెలంగాణ - నాగోల్
జీఎస్ఐ సంస్థలో పనిచేస్తున్న ప్రతి అధికారి, ఉద్యోగి, ఇతర సిబ్బంది జీఎస్ఐ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ ఇంచార్జి ఏ డి జి మరియు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ లలన్ ప్రసాద్ సింగ్ కోరారు. నాగోలు డివిజన్‌లోని బండ్లగూడలో గల జీఎస్ఐ సంస్థలో నూతన ఏడీజీగా బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ సెక్రెటరీ మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో సంస్థ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సన్మానించి, ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మధిర సత్యనారాయణ మాట్లాడుతూ జీఎస్ఐ సంస్థలో దీర్ఘకాలికంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని ఏడిజి. లలన్ ప్రసాద్ సింగును కోరారు. ఇంచార్జ్ ఏ డీజీగా బాధ్యతలు స్వీకరించిన లలన్ ప్రసాద్ సింగ్ మాట్లాడుతూ జీఎస్ఐలో నెలకొన్న సమస్యలను గుర్తించి, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ మధిర సత్యనారాయణ, అసోసియేషన్ ప్రతినిధులు ఈ. చంద్రయ్య, బి. ఆనంద్ కుమార్, బి కె అమర్నాథ్, ఎం. చెక్రెశ్వర్, బి. విజయ్ లక్ష్మి, ఏ. మేఘరాజ్, జీ. యాదగిరి, డి. దయానంద్, ఏ మహేష్, కె. అనిల్ కుమార్, రాజ కుమార్ రాజ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



- ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ -నాగోల్
ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్‌లో రాజీవ్ స్వగృహ ఏ, బి, సి బ్లాక్‌లో గ్రేటర్ కమ్యూనిటీలో బుధవారం మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. చేతి గుర్తు మీద ఓటు వేసి మల్కాజిగిరి ఎంపీగా ఆడబిడ్డ పట్నం సునీతా మహేందర్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, రోడ్డు అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ మోహన్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది

ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ - నాగోల్
అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ సికింద్రాబాద్ జోన్, ఆర్యవైశ్య సంఘం అడిక్మెట్ బౌద్ధ నగర్ ఆధ్వర్యంలో అదేవిధంగా కొత్తపేట శ్రీ వాసవి ట్రస్ట్ ఆధ్వర్యంలో, శ్రీ శైవ క్షేత్ర వనితా శక్తి ఇంటర్నే వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని అన్న ప్రసాదాలను వడ్డించారు. ఈ కార్యక్రమాలల్లో ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బెలిదె నర్సింహా రావు గుప్త, రవి కుమార్, ప్రభాకర్, శ్రీనివాస్, భుషెట్టి శ్రీనివాసులు, శ్రీ శైవ క్షేత్ర పీఠం రాష్ట్ర మేనేజర్ కోటేశ్వర రావు, నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిత హేమ, పాండు గుప్త, భువనగిరి శ్రీనివాస్ , కొత్తపల్లి రమేష్ , శ్రవణ్, బిక్షపతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)ను బలపర్చండి..ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

- పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన



నవతెలంగాణ-బోడుప్పల్

భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ..దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ అనేది వామపక్ష ఉద్యమాలతోనే సాధ్యమని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీని ఎదుర్కోడానికి భువనగిరిలో జహంగీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ మతాన్ని అడ్డుపెట్టుకోని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నదని పేర్కొన్నారు. మరోసారి మోడీ గెలిస్తే మనుషులు బతకడానికి కూడా ఇబ్బంది పడాల్సిన దుస్థితి వస్తుందని తెలిపారు. మేడిపల్లి మండల పరిధిలో నివాసం ఉంటున్న భువనగిరి పార్లమెంటు ఓటర్లు సీపీఐ(ఎం)కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

చక్రిపురం కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డికి సన్మానం



నవతెలంగాణ-కాప్రా

చక్రిపురం కాలనీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు మొగిలి రాఘవరెడ్డికి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అనీల్, బుచ్చన్నగారి శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రచారం



నవతెలంగాణ-ఉప్పల్

ఇండియా కూటమిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సీపీఐ (ఎం) ఉప్పల్ డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బుధవారం దేవేందర్ నగర్ కాలనీలో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం. వినోద, ఉప్పల్ డివిజన్ ఇన్‌చార్జి భీష్మాచారి, ఉప్పల్ నాయకులు జే. వెంకన్న, లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు హలీం, తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యం నగర్‌లో బండారి పర్యటన



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు డివిజన్ పరిధిలోని సుబ్రమణ్యం నగర్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం పర్యటించారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి డ్రయినేజీ నీరు పొంగి ఇండ్లోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని బాధితులను బుధవారం పరామర్శించారు. వర్షాలు మరో రెండు రోజులు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, రాజిరెడ్డి, రహీం, సాయిరెడ్డి, కాలనీవాసులు నాగేందర్, శ్రీహరి గౌడ్, దాసు, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రచారం చేయాలి : బొంతు శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జిలు, నాయకులు వచ్చే మూడు రోజులు పట్నం సునీతారెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ విస్తృత ప్రచారం చేయాలని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ సూచించారు. బుధవారం ఆమె అధ్యక్షతన సిరి గార్డెన్స్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రానున్న మూడు రోజుల్లో ఇంటింఇంటికీ ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ పేద కుటుంబాలను ఆదుకున్నదని పేర్కొన్నారు. ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేసిందని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత రైతులకు రుణమాఫీ చేస్తుందని తెలిపారు. పంట నష్ట పరిహారం కింద ఎకరానికి రూ.10 వేలు ఇవ్వనుందని చెప్పారు. ఈ అంశాలను జనాల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి చేతి గుర్తుకు ఓటేసేలా ప్రచారం చేయాలని బూత్ కమిటీ ఇన్‌చార్జిలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్ ఇన్‌చార్జి సంజీవరెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ ప్రసాద్, సీతారాంరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభుగౌడ్, బాల్ రెడ్డి, యాదగిరి, పోచయ్య గౌడ్, శ్రీకాంత్ యాదవ్, గోపాల్, కేవీ ఎల్ఎస్‌రావు, ఆనంద్ బూత్ కమిటీల మహిళా సభ్యులు పాల్గొన్నారు.

వాసవీ మిత్రమండలి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా వాసవీ మిత్రమండలి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ క్రాస్‌రోడ్డులో అమావాస్య అన్న ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం కుషాయిగూడకు చెందిన వృద్ధురాలు మాలే వరమ్మకు ఈనెల ఫించన్ రూ. 1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి తిరుమలేశ్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు చెన్న చక్రపాణి గుప్తా, అశోక్ గుప్తా, కార్యదర్శులు నవీన్ గుప్తా, సంతోష్ గుప్తా, శ్రీధర్ గుప్తా, కిషోర్, కృష్ణమూర్తి గుప్తా, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, తదితరులున్నారు.

గోస్పెల్ బాపిస్ట్ చర్చిలో క్రిస్టియన్లతో ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కాప్రా

క్రిస్ట్ గోస్పెల్ బాపిస్ట్ చర్చి హెచ్‌బీ కాలనీ క్రిస్టియన్లతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్రైస్తవులు బీఆర్ఎస్ గెలుపు కోసం పని చేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు క్రిస్టియన్లను ఓట్ల కోసం వాడుకుంటున్నాయని చెప్పారు. బీఆర్ఎస్ మాత్రమే క్రిస్టియన్లకు అండగా ఉందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు నాన్ లోకల్‌కు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లూరి అంజయ్య, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, తదితరులున్నారు.

బీఆర్ఎస్ అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి
- జవహర్ నగర్‌లో భారీ రోడ్డు షో..

నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం జవహర్ నగర్‌లో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జవహర్ నగర్‌లో అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు అయినా ఏ ఒక్క అభివృద్ధి పని మొదలుపెట్టలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలన్నీ వారంటీ లేనివని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు స్థానికేతరులనీ, తాను స్థానికుడనని తనను గెలిపిస్తే మల్లన్నకు తమ్ముడిగా మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ వచ్చాక కరెంటు, వాటర్ కష్టాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఐదేండ్లు ఇక్కడ ఎమ్మెల్యేగా ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా నా సొంత డబ్బుతో జవహర్ నగర్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని పార్లమెంటుకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, కార్పొరేటర్లు మునిగాల సతీష్ కుమార్, జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, మేకల లలిత యాదవ్, నాయకులు మేకల అయ్యప్ప, బండ కింది ప్రసాద్ గౌడ్, మేకల భార్గవ్ రామ్, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



కాప్రాలో..



బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్ సాయిబాబా నగర్ బూత్ నంబర్ 35, 36, 37ల్లో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరి నవీన్ గౌడ్, బంక వెంకటేష్, దామోదర్, గౌస్ పాల్గొన్నారు.

కార్పొరేటర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో..



లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బుధవారం మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ ఫేజ్-2లో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు.



మేడ్చల్‌లో..

మేడ్చల్ మండల పరిధిలోని రైలాపూర్ గ్రామంలో వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు ఎస్.రవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని చూసి రాగిడిని గెలిపించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. తెలంగాణకు ఒక్క పైసా పెట్టని కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేసి రాష్ట్రాన్ని ఆగం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రామ్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

తలంబ్రాలకు ఓట్లు పడవు

- మోడీ సర్కారు రాష్ట్రానికి చేసిందేమీ లేదు
- మల్కాజిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేయాలి
- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శ్యామేల్



నవతెలంగాణ-బోడుప్పల్

దేశ ప్రజలకు సేవ చేయకుండా కేవలం తలంబ్రాలు పంచితే ఓట్లు పడవని, మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని, దక్షిణ భారతదేశంలో మోడీ హవా ఉండబోదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శ్యామేల్ అన్నారు. బుధవారం బోడుప్పల్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ బయటకు కనపడని పేదల వ్యతిరేకి అని అన్నారు. దేశంలో బీజేపీ మరోసారి గెలిస్తే ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని, రాజ్యాంగాన్ని మారుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కిషోర్ గౌడ్, నత్తి మైసయ్య, అసర్ల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డి దగ్గర 70 వేల దొంగ ఓట్లున్నాయి

- వాటితోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు
- కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి దగ్గర 70 వేల దొంగ ఓట్లు ఉన్నాయని, ఆ ఓట్లతోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సంచలన ఆరోపణ చేశారు. ఇప్పుడు కూడా అవే ఓట్లతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసిరేగడి, జ్ఞానాపూర్ 7, 8వ వార్డుల్లోని క్రిస్టియన్ కమ్యూనిటీ సభ్యులతో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వజ్రేష్ యాదవ్ మాట్లాడారు. దేశానికి మళ్లీ స్వాతంత్ర్యం రావాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలన్నారు. లౌకిక దేశంలో బీజేపీ విభజించి పాలించిందని ఆరోపించారు. మల్కాజిగిరి సమస్యలు పరిష్కారం కావాలంటే పట్నం సునీతారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకుడు థామస్, సునీతామహేందర్ రెడ్డి అల్లుడు హిమదీప్ రెడ్డి, మండల అధ్యక్షుడు రమణారెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, కౌన్సిలర్లు రాజకుమారి సుధాకర్, అంతోనమ్మ ఫిలిప్స్, లక్కిరెడ్డి శ్రీలతా శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బేరి ఈశ్వర్, కొమలత, చర్చి పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు



నవతెలంగాణ - మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీకి చెందిన 15వ వార్డు కౌన్సిలర్ జంగా హరికృష్ణ యాదవ్, 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ బుధవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జితోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి వజ్రేష్ యాదవ్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి రాఘవేందర్ గౌడ్, వైస్ చైర్మెన్ చీర్ల రమేష్ కురుమ, కౌన్సిలర్లు జాకట దేవ, పెంజర్ల స్వామి యాదవ్, నడికొప్పు నాగరాజు ముదిరాజ్ (చాపరాజు), బత్తుల శివ కుమార్ యాదవ్, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, బత్తుల మధుకర్ యాదవ్, సాటే నరేందర్, పానుగంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-కీసర

రాంపల్లిలోని శ్రీమహంకాళి అమ్మవారి ఆలయంలో బుధవారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీరాజరాజేశ్వరి (ఎస్ఆర్ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామారం లలిత నరేందర్‌గౌడ్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అన్నప్రసాద వితరణ చేపట్టినట్లు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సుధీర్‌గౌడ్, సుమన్ గౌడ్, వినోద్‌గౌడ్‌లు తెలిపారు.ప్రతీ నెల అమావాస్య పర్వదినం సందర్భంగా అన్నదానం చేస్తామ ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహంకాళి ఆలయ కమిటీ చైర్మెన్ ఎలాసాని భూమయ్య యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


అన్ని దానాల కన్నా..అన్నదానం గొప్పది
-మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్



జవహర్‌నగర్‌లో..

అన్ని దానాల్లో కన్నా..అన్నదానం గొప్పదని మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జవహర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని శ్రీవాసవీ కల్యాణ మండపంలో అమావాస్య సందర్భంగా ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. ప్రతీ అమావాస్యకు అన్నదానం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులను అభినందించారు.

వ్యక్తి అదృశ్యం..కేసు నమోదు



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఓవ్యక్తి ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఆకుల సరిత, భర్త డేవిడ్(50) దంపతులు బాలాజీ నగర్‌లోని శ్రీరామ్ నగర్‌కాలనీలో ఉంటున్నారు. ఈ నెల ఒకటో తేదీన డేవిడ్ గుట్కా కొనడానికి ఇంటి నుంచి బయటకు వెళ్లి, తిరిగి రాలేదు. బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బుధవారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో అతడి భార్య ఫిర్యాదు చేసింది. అతడి ఎడమ చేతిపై ఆంగ్లంలో సరిత అనే టాటూ ఉంటుంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా అతడికి మతిమరుపు, మద్యం సేవించే అలవాటు ఉందని, రెండేండ్ల క్రితం ఇలాగే కన్పించకపోతే 21 రోజుల తర్వాత ఘట్కేసర్ గుర్తించినట్లు డేవిడ్ భార్య తెలిపారు.

మున్సిపల్ ఉద్యోగుల పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

- అధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి వెంకట గోపాల్



నవతెలంగాణ-జవహర్‌నగర్

మున్సిపల్ ఉద్యోగులకు పీఆర్సీ, పే స్కేల్ వెంటనే అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి వెంకట్ గోపాల్ అన్నారు. పీఆర్సీ కమిటీ పిలుపు మేరకు బుధవారం పీఆర్సీ రెకమండేషన్ గురించి పీఆర్సీ చైర్మెన్, కమిటీ సభ్యులకు వారు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ ఉద్యోగులపే స్కెల్స్‌పై సవరణలు, మూడు మేనేజర్ పేస్కేల్ వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకొని మూడు స్థాయిలలోని మేనేజర్ పోస్టును సూపరిండెంట్‌గా మార్పు చేయాలని పీఆర్సీ కమిటీ చైర్మెన్‌కు వివరించారు. ఇందుకు కమిటీ చైర్మెన్ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఓటర్ స్లిప్స్ అందజేయాలి : మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రతీ పోలింగ్ బూత్‌లో బీఎల్‌వోలు ప్రతి ఒక్కరికీ ఓటర్ స్లిప్స్ అందేలా కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా కమిషనర్ బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ స్లిప్స్ పంపిణీ వేగవంతం చేయాలన్నారు. ఇటీవల చనిపోయిన వారి వివరాలను సేకరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో వాటర్, కరెంట్ మొదలగు మౌలిక వసతులు ఏర్పాట్లను బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ స్లిప్స్ సక్రమంగా పంపిణీ చేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ పాండు, కృష్ణా రెడ్డి, మెప్మా సీవో భార్గవి, బీఎల్‌వోలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ సిద్ధాంతం



- రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్

నవతెలంగాణ-శామీర్‌పేట

పేదల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ సిద్ధాంతామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి శామీర్ పేట మండల ఇన్‌చార్జి నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా బుధవారం మూడుచింత లపల్లి మండలంలోని కోల్తూరు, ఆనంతారం, నారాయణపూర్ గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేసి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్‌రెడ్డి, ఎంసీపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్నాథం పాల్గొన్నారు.

అల్వాల్‌లో..



మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతారెడ్డికి మద్దతుగా తెలంగాణ జన సమితి నాయకులు కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం బాటన్‌గూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోడీని గద్దెదింపడానికి అన్ని పార్టీలు ఏకం కావాలని తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాక ర్ అన్నారు. కార్యక్రమంలో కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఓంకార్, చంద్రమౌళి, చారి ఉన్నారు.

కీసరలో..



మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర నాయకులు అనీల్‌రెడ్డి, కందాడి అంజిరెడ్డిలు అన్నారు. బుధవారం కీసర మండలం, గోధుమకుంట గ్రామంలోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో గోధుమకుంట ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు చీర కుమార్, మంచాల శ్రీనివాస్, అనీల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పట్నం సునీతారెడ్డి గెలుపుతో అభివృద్ధి'



నవతెలంగాణ-కాప్రా

మల్కాజిగిరి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని పలువురు కాంగ్రెస్ నాయకులు కోరారు. సునీతారెడ్డి గెలుపుతో పారిశ్రామిక వేత్తల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. బుధవారం పట్నం సునీతారెడ్డి గెలుపు కోసం చర్లపల్లి పారిశ్రామిక వేత్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పట్నం మహేందం్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రెసిడెంట్ గోవింద్ రెడ్డి, చైర్మెన్ రోషి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ధనపాల్ రెడ్డి, సీతారాంరెడ్డి, రాఘవ రెడ్డి, ప్రసాద్, కోర్డినేటర్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజవర్గం సెగ్మెంట్ పరిధిలో మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 13వ తేదీన జరుగు ఎన్నికల్లో భాగంగా గురుమూర్తి నగర్ - జడ్పీహెచ్ఎస్, నిజాంపేట్ జడ్పీహెచ్ఎస్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను, లొయోల జూనియర్ కాలేజీ, ఆల్వాల్ నందు స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ అండ్ రెసెప్షన్ సెంటర్స్‌ను డా.ప్రియాంక శుక్ల ఐఏఎస్, జనరల్ అబ్జర్వర్ ఇన్స్పెక్షన్ చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ.వి.నర్సింలు, ఈఆర్ఓ, కుత్బులాపూర్ నియోజవర్గం సెగ్మెంట్, గండిమైసమ్మ, బాచుపల్లి తహశీల్దార్లు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు 10 వరకు అవకాశం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి గౌతమ్



నవతెలంగాన-సీటీబ్యూరో
ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఈ నెల 10 వ తేదీ వరకు అవకాశం ఉందని, అర్హులు వినియోగించుకోవాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు ప్రక్రియ కొనసాగుతుందని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్టు ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎన్నికల అధికారి కోరారు.

కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుంది



- ఏఐసీసీ అబ్జర్వర్, తమిళనాడు ఎంపీ.సిన్నమలై జ్యోతిమణి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందని ఏఐసీసీ అబ్జర్వర్, తమిళనాడు ఎంపీ.సిన్నమలై జ్యోతిమణి కాంగ్రెస్ శ్రేణులను ఉత్తేజపరిచారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సిటీ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సన్నాహక సమావేశం కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమెతో పాటు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ కోఆర్డినేటర్ బంద్రు శోభారాణి, రాష్ట్ర కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి లు హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు గడచిన పదేండ్లలో ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలోనే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పునరుద్ఘాటించారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం బూత్ స్థాయిలో ప్రతీ కార్యకర్త పనిచేయాలని, పిలుపునిచ్చారు. సబ్బండ వర్గాలను అక్కున చేర్చుకొని సమన్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ అని పేద బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేకూరుతుందని అన్నారు. కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కేకేఎం ట్రస్ట్ చైర్మెన్ కూన శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జోత్స్న శివారెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జహంగీర్ భాయ్, పలు డివిజన్ల అధ్యక్షులు, వివిధ విభాగాల పార్టీ శ్రేణులు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని తాకట్టు పెట్టేందుకు జాతీయ నాయకుల చక్కర్లు

- మాజీ సీఎం కేసీఆర్
- దుండిగల్‌లో రోడ్డు షో





నవతెలంగాణ-సిటీబ్యూరో
దేశ భవిష్యత్తు ను తాకట్టు పెట్టేందుకు జాతీయ నాయకులు చక్కర్లు కొడుతున్నారని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం దుండిగల్‌లో జరిగిన రోడ్డు షోలో ఆయన ప్రసంగించారు. మోడీ మనల్ని మోసం చేశారని తెలిపారు. సీలేరు పవర్ ప్రాజెక్ట్‌ను ఆంధ్రకు అప్పజెప్పారని అన్నారు. ఇక పదేండ్లలో తాను తయారు చేసిన తెలంగాణను కాంగ్రెస్ మూడు నెలల్లో మట్టి కరిపించిందని విమర్శించారు.నీళ్ళ కొరత లేని రాష్ట్రాన్ని తయారు చేస్తే.. వాటర్ ట్యాంకులు తెచ్చుకునే తెలంగాణను తయారు చేశారన్నారు. కొత్త పరిశ్రమలు తెచ్చేది పోయి,ఉన్న పరిశ్రమలు తరలి పోతున్నాయని, అవినీతి కి ఆద్యం పోసి,రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రాణం తాకట్టు పెట్టి తెలంగాణ ను సాధించుకుంటే, కష్టం విలువ తెలియని నాయకులు ప్రజలు పడే కష్టాలను లెక్క చేయట్లేదన్నారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే రాష్ట్రంలో డజనుకు పైగా సీట్లు మనం గెలుస్తున్నామన్నారు. కార్యకర్తలంతా పట్టు విడవకుండా, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మళ్ళీ మన తడాఖా చూపించాలని కోరుతున్నానన్నారు. ఈ రోడ్డు షోలో ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మా రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌నే గెలిపిద్దాం



- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి
చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని ఈ పార్లమెంట్ ఎన్నికలలో, ఆల్విన్ కాలనీ డివిజన్ నుంచి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి, ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో పాదయాత్ర చేస్తూ, ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ.. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, బి.వెంకటేష్ గౌడ్, టి.నరసింగరావు, భాస్కర్, మహిళా నాయకరాళ్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం కార్మికులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కడం జరిగిందని మండిపడ్డారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి కార్మికులందరూ తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కేసీఆర్ గతంలో కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేస్తానని చెప్ప, ఏ ఒక్కరిని కూడా పర్మనెంట్ చేసిన దాఖలాలు లేవు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం జరిగిందని విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతున్నది కార్మిక సంఘాల మద్దతు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్న సందర్భంగా కార్మికులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె.రవిచందర్, ఉపాధ్యక్షులు చర్లపల్లి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వనంపల్లి జైపాల్ రెడ్డి, బొడ్డుపల్లి కిషన్, బి.వెంకటయ్య, కోశాధికారి హరినాథ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఐదు రోజులు కష్టపడితే ఐదేండ్లు ప్రజల కోసం..



- కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్
కేవలం ఐదు రోజులు కష్టపడితే వచ్చే ఐదేండ్లు ప్రజల కోసం 24 గంటలు అందుబాటులో ఉంటానని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆమె నియోజకవర్గం పరిధిలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధి ఫతేనగర్ డివిజన్లో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం తన గెలుపుకు బాటలు వేస్తాయని అన్నారు. లక్ష ఓట్ల మెజార్టీతో గెలవనున్నట్లు ఆమె ఆత్మ విశ్వాసాన్ని ప్రకటించారు. బండి రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో ఇండియా కూటమి 400 సీట్లు గెలుచుకుని రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పవనాలు బలంగా వీస్తున్నాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. యువతకు విద్యా ఉపాధి కల్పన హామీ, మహిళల స్వయం సమృద్ధి వంటి పథకాలు ఎన్నో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం. ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పి.నాగిరెడ్డి, రమేష్, పుష్పా రెడ్డి, రమాదేవి, రాధా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ 26 కులాలకు న్యాయం చేస్తాం



- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేసిన 26 కులాల జేఏసీ నాయకులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
తెలంగాణ రాష్ట్రంలోని బీసీ జాబితాలో గల 26 కులాలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ మేరకు గాజులరామారం డివిజన్ గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 26 కులాల జేఏసీ నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పక్షపాత ధోరణితో, ఏకపక్ష నిర్ణయంతో తెలంగాణలోని బీసీ జాబితా నుంచి 26 కులాలను తొలగించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు న్యాయం చేస్తారని భరోసా ఇచ్చారు. జేఏసీ నేతలు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దగాకోరు రాజకీయాలకు స్వస్తి పలికే విధంగా, మా హక్కులను కాపాడుకునేందుకు జేఏసీని ఏర్పాటు చేసుకుని, గత అసెంబ్లీ ఎన్నికల్లో మా జేఏసీ పిలుపుమేరకు మా 26 కులాలకు చెందిన అన్ని కులాలు బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే ఓడించడం జరిగిందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతును కాంగ్రెస్ పార్టీకి వేసే విధంగా జేఏసీ తరపున నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 26 కులాల జేఏసీ నాయకులు కందిబోయిన శ్రీనివాస్, గొల్ల బాబురావు, శ్రీరాం, బొడ్డేపల్లి యుగంధర్, ఎమ్మెస్ నాయుడు, ఎం.సత్యనారాయణ, శ్రీనివాస్ రావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారులకు సీపీహెచ్‌సీ శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓలు, ప్రోగ్రాం అధికారులు, మాస్టర్ ట్రైనర్‌లతో కలిసి పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, బస్తీ దవాఖానలు, పల్లె ధవఖానాలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు వైద్యాధికారులకు అయుష్మాన్ ఆరోగ్య మందిర్ సీపీహెచ్‌సీ శిక్షణను నిర్వహించారు. జిల్లాలో అయుష్మాన్ ఆరోగ్య మందిరాల పనితీరు, సీపీహెచ్‌సీ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ పాత్రలు, బాధ్యతలను ప్రసారం చేయడం కోసం కలెక్టరేట్‌లోని డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రమించని వ్యాధుల స్క్రీనింగ్, సమగ్ర నిర్వహణ, ప్రాథమిక నేత్ర సంరక్షణ సేవలు, ప్రాథమిక ఈఎన్‌టీ సంరక్షణ సేవలు, స్క్రీనింగ్, మానసిక ఆరోగ్య రుగ్మతల ప్రాథమిక నిర్వహణ, ప్రాథమిక దంత ఆరోగ్య సంరక్షణ, ప్రాథమిక వృద్ధాప్య ఆరోగ్య సంరక్షణ సేవల గురించి చర్చించారు.

అధికారుల ఉదాసీనత వల్లే నాసిరకం నిర్మాణాలు



- రైజిన్ నిర్మాణ సంస్థ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్

నవతెలంగాణ-దుండిగల్
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి ప్రహరీ గోడ కూలింది. అధికారులు, బిల్డర్ల యాజమాన్యాలపై ఉదాసీనతతో వ్యవహరించడం వల్లనే ఈ ప్రమాదాలు చోటు చేసుకున్నాయని సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘటన సంఘటన స్థలానికి వెళ్లి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైజిన్ నిర్మాణ సంస్థ భద్రత వైఫల్యాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందన్నారు. యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ప్రశాంతిని ఈ ఘటనపై ప్రశ్నించగా ఘటన జరిగిన నేపథ్యం వైఫల్యాలను ప్రభుత్వ అనుమతులను పరిశీలించి పంపుతామన్నారు. ఉన్నతాధికారులు పరిశీలించి, నిర్మాణ సంస్థ అధికారులపై చర్యలు చేపడతామని తెలిపారు. కాలనీ వాసులు ఈ నిర్మాణం అక్రమమని ప్రభుత్వ భూమిలో పక్కనే ఉన్న చెరువు స్థలాన్ని ఆక్రమించి, ప్రహరీ గోడ నిర్మాణం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. అతి తక్కువ కెపాసిటీ గల డ్రయినేజీ పైపు లైనులకు బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్ డ్రయినేజీ కనెక్షన్లు ఇవ్వటం ద్వారా డ్రయినేజీ వ్యవస్థ ధ్వంసం అయిందని స్థానికులు వాపోతున్నారు. నిజాంపేట్ మున్సిపల్ ప్రాంతంలో నిర్మిస్తున్న అనేక నిర్మాణాలపై సర్వే నిర్వహించి, అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల అధికారులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ప్రేక్షక పాత్ర వహిస్తున్నట్లు, అదే విధంగా అధికారులు నిర్మాణ సంస్థల దరఖాస్తులను సక్రమంగా పరిశీలించకుండా అనుమతులను యదేచ్ఛగా మంజూరు చేస్తున్నారని స్థానిక ప్రజానీకం ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐటి ఏ.నాయకులు, రెవిన్యూ మాణిక్యం, యాదయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి



- శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్ అన్నారు. మంగళవారం రాత్రి ఎదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి బాచుపల్లిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో గోడ కూలి ఏడుగురు దుర్మరణ చెందారు. సమాచారం అందుకున్న కార్మిక నాయకుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టర్లు ఎలాంటి సేఫ్టీ ప్రికేషన్స్ లేకుండా సుమారుగా ఒక 10, 12 అడుగుల షెడ్లు వేయించి, ఒక పది కుటుంబాలని పెట్టి పనిచేయిస్తున్నారని తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కన్స్ట్రక్షన్ చేయిస్తున్నటువంటి, కాంట్రాక్టర్ లైసెన్స్ రదు చేసి, చనిపోయినటువంటి కార్మికుల కుటుంబాలకి న్యాయం చేయాలని లేనిచో కార్మిక సంఘాలని పిలిపించి, పెద్ద ఎత్తున ధర్నా చేసి వాళ్లకు న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటామని హెచ్చరించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి, తానున్నానని భరోసా కల్పించారు. కార్మిక నాయకులు కే.సుభాష్, కే.రాంబాబు, కూన నాయకులు ఉన్నారు.



చేవెళ్ల గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండా



- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి
చేవెళ్ల గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయం అని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతుకై, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్ కాల నీ వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మ గాంధీ నగర్ కాలనీ వాసులు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కి పూర్తి మద్దతు తెలియచేయ డం చాలా గొప్ప విషయం అని, అందరికి కృతజ్ఞతలు తెలి యజేశారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసా నిని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కి కానుకగా ఇద్దాం అని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తున్నారని, ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకుల పై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప ఈ రాష్ట్రాని కి చేసింది ఏమీ లేదు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తీ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

అలోవేరాతో శిరోజ సమస్యలకు చెక్

నవతెలంగాణ-సిటీబ్యూరో
కాలుష్య కారకాల కలయిక తరచుగా నిస్తేజంగా, పొడిగా ఉండే, చింపిరి జుట్టుకు దారితీస్తుంది. కఠిన జలాల (హార్డ్ వాటర్)కు ఎక్కువగా గురి కావడం వల్ల నష్టం మరింత తీవ్రమవుతుంది. అది జుట్టును నిస్తేజంగా, చిట్లి పోయేలా చేస్తుంది. ఈ చింపిరిని నియంత్రించడానికి, జుట్టుకు చక్కటి పోషణను అందించడానికి ప్రభావవంతమైన మార్గం సాధారణ హెయిర్ ఆయిల్ రొటీన్‌లో పాల్గొన్నడం. కలబంద ఏండ్లుగా వేసవిలో ఇష్టపడే వాటిలో ఒకటి! అలోవేరాతో కూడిన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ విశిష్ట మిశ్రమం శిరోజాల్లోకి పది పొరల దాకా చొచ్చుకు పోతుంది. జుట్టు చింపిరి కాకుండా తోడ్పడుతుంది. శిరోజ వృద్ధిని పెంచడం, జుట్టు పలచన అయ్యేందుకు దారి తీసే హెయిర్ ఫాల్ (వెంట్రుకలు రాలిపోవడం)ను నిరోధించేందుకు అలోవేరా గొప్ప దినుసుగా పేరొందింది. అలోవేరా విటమిన్లు, మినరల్స్ మాడుకు, జుట్టుకు పోషణను అందిస్తాయి. శిరోజాలను పటిష్ఠం చేస్తాయి. అవి చిట్లిపోకుండా చూస్తుంది. చుండ్రును తగ్గిస్తుంది.

గడ్డం శ్రీనివాస్ యాదవ్ పాదయాత్ర..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్
హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని గోషామహల్ నియోజకవర్గం గన్ ఫౌండ్రి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ప్రజలను కలుస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కలిసి అభ్యర్థించారు. తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలని కోరారు. బుధవారం డివిజన్ పరిధిలోని బొగ్గుల కుంట, నర్సరీ బాగ్, జగనాథ్ బడా, వెస్లీ బాగ్, కండ స్వామి లేన్, గుజరాత్ గల్లీ, గడి ఖానా, హనుమాన్ టెకడి, జగనాథ్ బడా ప్రాంతాలు ఆయన పాదయాత్ర చేస్తూ జనం కోసం నేను అనే నినాదంతో ప్రజలోకి వెళ్లి నన్ను గెలిపిస్తే ప్రజలకు అందు బాటులో ఉండి సేవ చేస్తానన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు శీలం సరస్వతి, దిలీప్ ఘణటె, తెలంగాణ శేఖర్‌చారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | మే 09, 2024 | www.navatelangana.com

ప్రధాని మోడీని కలిసిన ఎమ్మెల్సీ వాణిదేవి



నవతెలంగాణ-బేగంపేట

ప్రధాని నరేంద్ర మోడీని వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్ఠన్ చైర్‌పర్సన్, ఎమ్మెల్సీ సురభి వాణి దేవి బుధవారం రాజ్ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. పి.వి.నరసింహ రావుకు భారత రత్న పురస్కారానికి ఆమె మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మోడీని వావిలాల ఖాదీ ఖండువాతో సత్కరించారు. అనంతరం ఆమె రచించన స్వామి రామానంద తీర్థ మొదలగు పుస్తకాలను ప్రదానికి బహుకరించారు.

పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి. పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ అన్నారు. బుధవారం సాయంత్రం యూసఫ్ గూడా డివిజన్, శ్రీనగర్ కాలనీ డివిజన్‌లలో ఆయన ప్రచార వాహనంలో తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు చూసి ఓటు వేసి గెలిపించాలని కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ కంచుకోట అని మరొకసారి ఎంపీ అభ్యర్థిని గెలిపించి నిరూపించుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. యువకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించి సీఎంకు బహుమతిగా ఇద్దాం

- తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, ఓయూ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ



నవతెలంగాణ-ఓయూ

తీన్మార్ మల్లన్నను గెలిపించి సీఎం రేవంత్‌రెడ్డికి బహుమతిగా ఇద్దామని తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, ఓయూ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ అన్నారు. తీన్మార్ మల్లన్నను బుధవారం వారి ఆఫీసులో ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కేసీఆర్ కుటుంబ పాలనపై అలుపెరుగని పోరాటం చేసి జైలు జీవితం గడిపి, ప్రాణాలను పణంగా పెట్టి కేసీఆర్ నియంతృత్వ ,అప్రజాస్వామిక విధానాలపై పోరాడుతూ విద్యార్థి ,నిరుద్యోగ యువత, సబ్బండ వర్గాల గొంతుకై నినదించిన తీన్మార్ మల్లన్నను సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని గుర్తు చేశారు. విద్యావంతులు, నిరుద్యోగ యువత తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుని, అనునిత్యం తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం ఆలోచించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని కోరారు.



ప్రచారంలో వేగం పెంచిన బీఆర్ఎస్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ లో గత మూడు రోజులుగా బీఆర్ఎస్ నాయకులు, మహిళలు ఎన్నికల ప్రచారం స్పీడ్ పెంచారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆదేశాల మేరకు ఉదయం, సాయంత్రం బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సుజాత ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ కండువాలు మెడలో వేస్తూ, కారు గుర్తుపై ఓటు వేసి పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి, లక్ష్మీ, నాగమణి, లలిత, మహిళలు పాల్గొన్నారు.



హబీబా సుల్తానా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్ లోని స్వరాజ్ నగర్‌లో కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్ సతీ మణి హబీబా సుల్తానా గత నాలుగు రోజులుగా ఉదయం, సాయంత్రం ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్ ను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలు పంచుతూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం స్థానిక మహిళలతో కలిసి ప్రచారాన్ని ముమ్మరం చేశారు .ఈ సందర్భంగా హబీబ సుల్తానా మాట్లాడుతూ బోరబండ అంటేనే కాంగ్రెస్ కంచుకోట అని, ఇక్కడ ఉన్న బీఆర్ఎస్ నాయకులు, మహిళలు అందరూ కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. బోరబండలో కాంగ్రెస్‌కు పూర్తి మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోరబండలోని మహిళలు భారీగా పాల్గొని ప్రతీ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ టోపీలు పెట్టి, కండవాలు వేసి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు.



ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

- తలసేమియాపై అవగాహన అవసరం
- కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్లో అవగహన కార్యక్రమంలో వక్తలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రిజల్యూషన్ సెంటర్ ఆఫ్ ఫీటల్ మెడిసిన్ అండ్ మార్గం ఫౌండేషన్ సహకారంతో తలసేమియా డే సందర్భంగా బుధవారం కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ ఆడిటోరియంలో తలసేమియా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ ఆర్.వీ. కర్ణన్ పాల్గొని మాట్లాడారు. తలసేమియా వ్యాధి భారాన్ని తాగించేందుకు ప్రభుత్వం స్క్రీనింగ్ సేవలను టీ-డయాగ్నస్టిక్ సెంటర్లలో ఉచితంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. తలసేమియా అనేది బలహీనపరిచే రక్త రుగ్మత అని, ఈ పరిస్థితుల్లో హిమోగ్లోబిన్ అణువులు సరిగ్గా ఏర్పడవని, మైనర్ తలసేమియాలో తేలికపాటి రక్తహీనత ఉంటుందని, ప్రధాన తలసేమియాలో తీవ్రమైన రక్తహీనతతో జీవితాంతం రక్తమార్పిడి అవసరమన్నారు. అనంతరం కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.వీ. గురవా రెడ్డి మాట్లాడుతూ తలసేమియా వల్ల కలిగే హిమోగ్లోబినోపతి, రక్తహీనత గురించి వైద్యులందరూ తెలుసుకోవాలని, ప్రతి ఒక్కరు తలసేమియా స్క్రీనింగ్ పరీక్షలు చేయంచుకునేలా ప్రోత్సహించాలాన్నారు. పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ తలసేమియా నిర్మూలనకు ప్రజల్లో లోతుగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పీడియాట్రిక్ హెమటో-అంకాలజిస్ట్ డాక్టర్ రమణ దండమూడి మాట్లాడుతూ తెలుగు హిమోగ్లోబినోపతితో బాధపడుతున్న పిల్లలతో కలిసి పనిచేసిన తన అనుభవంతో తలసేమియాతో బాధపడుతున్న పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడంతోపాటు సమాజంగా వారికి ఎలా సాయం చేయవచ్చు వివరించారు. తల సేమియా వ్యాధిగ్రస్తులు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి నిలోఫోర్ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ ఉషారాణి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని తెలంగాణ ఐఏపీ కోశాధికారి డాక్టర్ ఆర్.ఎస్.వీ శ్రీకృష్ణ తెలిపారు. గత నెల రోజులుగా వైద్యులు అనేక విద్యాసంస్థలకు వెళ్లి తల సేమియా గురించి అవగాహన కల్పించడమే కాకుండా, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనను కల్పించినట్లు రిజల్యూషన్ సెంటర్ ఆఫ్ ఫీటల్ మెడిసిన్ డైరెక్టర్ డాక్టర్ చిన్మయి రాత తెలిపారు. కార్యక్రమంలో మర్గం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నాబాత్ లక్ష్యాన్ని తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్‌ల పంపిణీ పూర్తిచేయాలి

- పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతి సౌకర్యాలు కల్పించాలి
- హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం ఆర్వో, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించారని.. అదే స్ఫూర్తితో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని హైదరాబాద్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఏఆర్వోలతో రిసెప్షన్ టీమ్, వీఐఎస్, ఏఎమ్ఎఫ్, ఎఫ్ ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల బలోపేతం తదితర అంశాలపై నిర్వహించిన సమావేశంలో ఆయన ఏఆర్వోలకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ, ఈవీఎంల సెగ్రిగేషన్, వీవీ ప్యాట్లలో లోడింగ్, కమిషనింగ్ కార్యక్రమాలను బాగా చేశారని.. అదే స్ఫూర్తితో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతీ సెగ్మెంట్‌లో ప్రీసైడింగ్, అసిస్టెంట్ ప్రీసైడింగ్ అధికారులకు పోలింగ్ డే రోజు ఏం చేయాలనే దానిపై కౌంటర్ వైస్ స్టాఫ్‌కు శిక్షణ ఇవ్వాలని ఏఆర్వోలకు సూచించారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్లను 100శాతం పంపిణీ జరిగేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతి సౌకర్యాలు తాగునీరు, కరెంట్, టాయిలెట్స్, కూలర్స్ ఉన్నాయా లేదా అని సెక్టోరల్ అధికారులు, ఏఆర్వోలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించాలన్నారు. ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ బృందాలను బలోపేతం చేయాలన్నారు. నగదు, మద్యం అక్రమంగా రవాణా కాకుండా చూడాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో భోజనాలు అందేలా ఫుడ్ యాక్షన్ ప్లాన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకటాచారి, ఈఆర్వో ఎలక్షన్ తహసీల్దార్ జహురోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ప్రచారం

- పాల్గొన్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు

నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్ మండి, బౌద్ధ నగర్ డివిజన్లలో బుధవారం సాయంత్రం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ మహా పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు పాల్గొని హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచి అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తున్నదని, అదే విధంగా కేంద్రం లో మార్పు వచ్చి యావత్ దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలంటే అది కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడేం సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మిక హక్కులను హరిస్తున్న బీజేపీని ఓడించండి



- సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-ఓయూ

కార్మిక హక్కులను హరిస్తున్న బీజేపీ ఓడించాలని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తుకారం గేట్ భవన నిర్మాణ కార్మికుల కార్నర్ మీటింగ్ సాయిబాబా ఆలయంలో బుధవారం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక నాయకులు గౌరీ నాగరాజ్ అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక పోరాటాలతో, త్యాగాలతో కొట్లాడి కార్మికులు సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించేందుకు ప్రతీ కార్యకర్త క్రియాశీలకంగా పని చేయాలని కోరారు. పదేండ్లలో కేంద్రంలో ఉన్న బీజేపీ.. ప్రజలకు ఉపయోగపడే ఏ పని చేయలేదని, నిరంతరం మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయా లబ్ది పొందుతూ ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాలను అస్థిరపరచడం, ప్రశ్నించే ప్రతిపక్ష నేతల గొంతులను నొక్కుతూ ఈడీ, సీబీఐలను ఉసిగోల్పుతూ అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు తాకట్టు పెట్టడం చేస్తుంది అన్నారు. కానీ దేశ అభివృద్ధి కోసం ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రిజర్వేషన్లు తొలగించాలని బీజేపీ కుట్ర చేస్తున్నదన్నారు. ఇక బీజేపీ తోక పార్టీ బీఆర్ఎస్‌కు ఓటేస్తే మోరీలో వేసినట్టే అని ఎన్నికల తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్ కనుమరుగు కాబోతుందన్నారు. ఈ కార్నర్ మీటింగ్ లో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి చెట్టుకింద శ్రీనివాస్, సీపీఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు, భవన నిర్మాణ కార్మిక నాయకులు రవి, కుమారస్వామి, రాములు, సాయిలు, నాగరాజు రమేష్, రాజు, మోసీన్, శేఖర్, మల్లేష్, సల్మాన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి
- ఫిల్లింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎండీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి పరిధిలోని పలు వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లను ఎండీ సుదర్శన్ రెడ్డి బుధవారం సందర్శించారు. కొండాపూర్, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, బంజారాహిల్స్, సోమాజిగూడ ఫిల్లింగ్ స్టేషన్స్ పరిశీలించారు. ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తున్న నీటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 5 ఫిల్లింగ్ స్టేషన్స్‌లోని ట్యాంకర్ డెలివరీకి సంబంధించిన ఇన్ అండ్ ఔట్ లాగ్ బుక్స్ తనిఖీ చేశారు. ట్యాంకర్లు, డ్రైవర్ల సంఖ్య, నీటి పరిమాణం తదితర వివరాల గురించి ఆరా తీశారు. రాత్రి సమయాల్లోనూ నీటి సరఫరా చేసి ట్యాంకర్ల డెలివరీ సమయాన్ని తగ్గించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ ట్యాంకర్ బుకింగ్, డెలివరీ టైమింగ్స్‌ను కచ్చితంగా లాగ్ బుక్‌లో రాయాలన్నారు. మరో 3 రోజులు వర్షాలు పడే అవకాశ ముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆపరేషన్స్ డైరెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సూచించారు. నీటి కలుషిత నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వర్షం కారణంగా నీళ్లు నిలిచే ప్రాంతాల్లో డీసిల్టింగ్ చేయాలని చెప్పారు. మ్యాన్ హెూల్స్ ఓవర్ ఫ్లో అవ్వకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం టీవీ శ్రీధర్, జీఎం హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దానం నాగేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం



- కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్‌లో, హెచ్ఎఫ్ నగర్, సైట్ వన్, శ్రీరామ్ నగర్ బస్తీలలో, కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు యువకులు భారీగా పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు.

మల్కాజిగిరిని అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే



- బీఆర్ఎస్ నాయకురాలు రాగిడి మౌనిక రెడ్డి

నవతెలంగాణ-బేగంపేట్

మల్కాజిగిరిని అభివృద్ధి చేసిన ఘనత, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని బీఆర్ఎస్ నాయకురాలు రాగిడి మౌనికరెడ్డి అన్నారు. బుధవారం బేగంపేట్ డివిజన్‌లో మయూరి మార్గ్‌లో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదలకు ఎటువంటి సంక్షేమ పథకాలను అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని చెప్పి గ్యారెంటీలను పక్కన పెట్టారని ఆరోపించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే కాంగ్రెస్‌కే మా మద్దతు



- రాష్ట్ర గంగిరెద్దుల సంక్షేమ సంఘం

నవతెలంగాణ - బంజారాహిల్స్

దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే కాంగ్రెస్‌కే తమ సంపూర్ణ మద్దతని రాష్ట్ర గంగిరెద్దుల సంచార కుల సంక్షేమ సంఘం తెలిపింది. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష,ఉపాధ్యక్షులు జిల్లెల్ల నరసింహ,ఆవుల ఎల్లయ్యలు మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసే పార్టీని గెలిపించుకునేందుకు తమ సంఘం సమావేశం నిర్వహించిందని తెలిపారు. ఎల్బీనగర్ మల్కాజిగిరి మేడ్చల్ తదితర ప్రాంతాలలో సుమారు 50 వేల మందికి పైగా తమ సామాజిక వర్గానికి చెందిన ప్రజల నివసిస్తున్నారని తెలిపారు. వారందరినీ ప్రజాస్వామ్య విలువలను లౌకిక వాదాన్ని పరిరక్షిస్తామని హామీ ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసేలా చైతన్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. వివిధ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్న తాము మల్కాజిగిరి ప్రాంతంలో సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం సంపూర్ణ మద్దతు ఇస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో సంగం వెంకటమ్మ లక్ష్మయ్య, నరసమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

టీచర్లకు ఉచితంగా క్వెస్ట్ ట్రైనింగ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులు బాగుంటే ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతుందని లయన్స్ ఇంటర్నేషనల్ క్వెస్ట్ ప్రోగ్రాంను డిజైన్ చేశారని లయన్ డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్‌లో బుధవారం వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇటీవలే 320 లయన్స్ క్వెస్ట్ ఫౌండేషన్ మల్టీ పుల్ కో- ఆర్డినేటర్ పి.డి.జి శివప్రసాద్ ఆధ్వర్యంలో ఓరియెంటేషన్, ప్లానింగ్ ప్రోగ్రామ్‌ను సికింద్రాబాద్‌లోని హెూటల్ మినర్వా గ్రాండ్‌లో నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో 320 ఏ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్లు డి.కోటేశ్వరరావు, డా.జి.మహేంద్రకుమార్ రెడ్డి 2024-2025 సంవత్సరానికి గాను క్వెస్ట్ ప్రోగ్రాంకు చైర్‌పర్సన్‌గా మాధవరావు, కో - ఆర్డినేటర్స్ గా మహబూబ్ నగర్ జిల్లాకి చెందిన శ్రీహరిని, తనను (డా.హిప్నో పద్మా కమలాకర్)ను నియమించారన్నారు. విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, క్యారెక్టర్ ఎడ్యుకేషన్, పాజిటివ్ బిహేవియర్, సోషల్ అండ్ ఎమోషనల్ లెర్నింగ్ ,అభ్యసనా సామర్థ్యాలు, సేవా తత్వాన్ని, అలాగే నైపుణ్యవృద్ధి, యువకుల సాధికారతకు మద్దతు ఇవ్వడం కోసం, వారిని విలక్షణంగా తీర్చి దిద్దడం కోసం , ప్రభుత్వ/ ప్రయివేటు టీచర్లకు ఉచితంగా క్వెస్ట్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ట్రైనింగ్ ఇవ్వడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువతలో ఆధునిక జీవనంలోని సంక్లిష్టతలను , సవాళ్లను ఎదుర్కొనే తత్వం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీజీఆర్ సునీల్ కుమార్, లయన్ కె.రేణుక, డాక్టర్ లక్ష్మీమూర్తి , పి.డి.జి.గోవింద రాజు క్వెస్ట్ ప్రోగ్రాం ఆవశ్యకత , విశిష్టతల గురించి వివరించారన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

- సీపీఐ(ఎం) సికింద్రబాద్ జోన్ నాయకులు టి.మహేందర్



నవతెలంగాణ-ఓయూ

బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) సికింద్రబాద్ జోన్ నాయకులు టి.మహేందర్ పిలుపునిచ్చారు. బీజేపీ బంధిఖాన నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం ,ఓటు తో బీజేపీ ని ఒడిద్దాం అని బుధవారం బుక్ లెట్ ను సీపీఐ(ఎం) సికింద్రాబాద్ జోన్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా టి.మహేందర్ మాట్లాడుతూ. బీజేపీ ప్రభుత్వం మతోన్మాద విధానాలను అమలు చేస్తూ దేశంలో ఐక్యత లేకుండా విచ్చనం చేసే కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు,మైనార్టీలను బీసీలను అవమాన పరుస్తూ దళిత సామాజిక వర్గానికి అడుగు అడుగునా అవమానాలకు గురిచేస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వంలో మహిళల కు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్ళీ బీజేపీని గెలిపిస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందన్నారు. మతం పేరుతో దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్న బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి పది సంవత్సరాలు దాటినా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. అందుకే బీజేపీ అభ్యర్థులను ఓడించాలని, సికింద్రబాద్ పార్లమెంటు నియోజకవర్గం లో ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపాల్,మధు, సాయిలు,పాతిమా , గోవిదమ్మ లు పాల్గొన్నారు.



నిరుపేదలతో కనుమత రెడ్డి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో ఉండే నాయకులు చాలా అరుదుగా ఉంటారు. ఆ కోవకు చెందిన వారే కనుమత రెడ్డి కృష్ణారెడ్డి. బుధవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా వేడుకలను నిరుపేదలతో జరుపుకున్నారు. అనంతరం బంజారాహిల్స్‌లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేసే అవకాశం అందరికీ దక్కదని దక్కిన అవకాశాన్ని అందిపుచ్చుకోవడం కొందరికే సొంతమవుతుందన్నారు. ఆ అవకాశం ప్రజల రూపంలో దేవుడు మనకు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. నిరుపేదలతో కలిసి భోజనం చేస్తున్న అనుభూతి ఎప్పటికీ మరువలేనిది తెలిపారు.

ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

● తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో ఈ నెల 13న జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారా యణ్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల తలరాతను మార్చే విలువైన ఆయుధం ఓటు అని అన్నారు. ప్రస్తుతం యువతతో పాటు ఎందరో విద్యావంతులు బాధ్యతయుతంగా వారి ఓటు హక్కును వినియోగించుకుని చక్కటి భవిష్యత్తుతో పాటు దేశం, సమా జం, కుటుంబ భద్రత కోసం ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త జ్ఞాన భారతి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.ప్రభాకర్ రావు, దక్షిణ మండలం శాంతి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లయన్ జె.రామరాజు, శారద స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ సి.లక్ష్మణ చారి పాల్గొన్నారు.

పద్మారావు గౌడ్ గెలుపు ఖాయం

● ముషీరాబాద్ మీడియా ఇన్‌చార్జీ ముచ్చకుర్తి ప్రభాకర్



నవతెలంగాణ-ముషీరాబాద్

పార్లమెంటు ఎన్నికల్లో లస్కర్ నుండి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్ గెలుపు ఖాయమని ముషీరాబాద్ నియోజకవర్గం మీడియా ఇన్‌చార్జీ ముచ్చుకుర్తి ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి వల్లనే నగరంలో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు గెలిచామన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్న వాస్తవాన్ని ప్రజలు గుర్తించారని తెలిపారు. ఉద్యమకారుడిగా తెలంగాణ ప్రజలకు మద్దతుగా పార్లమెంటులో పోరాడేందుకు పద్మారావు గౌడ్ అవసరం ఎంతో ఉందని అందుకోసం ఆయనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

● జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో పని చేసే సంబంధిత డీ.ఆర్.సీ బృందాలు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జూబ్లీహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసి భవన్‌లో డీ.ఆర్.సీ బందాల అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధులు, భాధ్యతలను డిస్ట్రిబ్యూషన్, రిసెప్ష న్ సెంటర్లలో చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి వివరిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ గత ఎన్నికల అనుభవాలను దష్టిలో పెట్టుకొని డీ.ఆర్.సీ కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సాఫీగా జరిగేలా చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ టీం అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు అందించాల్సిన పోలింగ్ మెటీరియల్ బ్యాగ్‌ను చెక్ లిస్ట్‌తో సహా ముందుగా సిద్ధం చేసుకోవాలన్నారు. రిసెప్షన్ కౌంటర్ ఇన్‌చార్జి మెటీరియల్, డాక్యుమెంట్స్‌కు సంబంధించిన అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి నాణ్యమైన రుచికరమైన ఫుడ్ అందించాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో సెక్టర్ వారీగా ఈవీఎం, పోల్ మెటీరియల్ పంపిణీ చేయాలని, రిసెప్షన్ సెంటర్లలో కౌంటర్ వారీగా పీయస్ వారీగా తీసుకోవాలని తెలిపారు. డీ.ఆర్.సీ సెంటర్‌లో కనీస మౌలిక వసతులు అన్ని ఉండే లా చూడాలని, చల్లటి తాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిట ర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంబంధిత అధికారుల విధులు, బాధ్యతలు గురించి వివరించారు. పోలింగ్ బూత్ లకు పంపడానికి అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బంది ఈవీఎం, పోలింగ్ మెటీరియల్ వాహనాలు ఎస్కార్ట్‌తో బయలు దేరాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, సిఈఓ మధుకర్ నాయక్, జిల్లా ఎన్నికల శిక్షణ తరగతుల నోడల్ అధికారి, అడిషనల్ కమిషనర్ (యుబిడి) సునంద, జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, హైదరాబాద్ డీ.ఆర్.ఓ వెంకటాచారి పాల్గొన్నారు. శిక్షణ తరగతుల్లో ఏ.ఆర్.ఓలు, సెక్టార్ అధికారులు, ఇంజనీర్లు, ఏ.ఎల్.ఎం.టిలు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ప్రత్యేక తనిఖీలు

● భారీగా నగదు పట్టివేత, విలువైన వస్తువులు

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 22 కోట్ల 50 లక్షల 97 వేల 312 రూపాయల నగదుతోపాటు రూ.17,93,97,270ల విలువగల ఇతర వస్తువులు, 26,832.805 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. అక్రమ మద్యం అరికట్టడంలో భాగంగా 297 మందిపై కేసులు నమోదు చేసి 294 మందిని అరెస్ట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.28 లక్షల 43 వేల 735 ల నగదు, రూ.5 లక్షల 55 వేల 605ల విలువ గల ఇతర వస్తువులు, 33.50 లీటర్ల మద్యం పట్టుకుని 2 కేసులు నమోదు చేసి ఒకరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి 14 ఫిర్యాదులు రాగా వాటిని పరిశీలించి పరిష్కారం చేసినట్లు, 6 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బందాల ద్వారా రూ.5,91,28,955ల నగదు, 3,57,78,042 రుపాయల విలువ గల ఇతర వస్తువులు, ఇతర పోలీస్ అథారిటీ, ఐటీ శాఖ ద్వారా 16,29,74,117 రూపాయల నగదు, 13,59,19,228 రూపాయల విలువ గల ఇతర వస్తువులు ఇతర పోలీస్ అథారిటీ ద్వారా పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎస్ఎస్‌టీ బందాలు రూ. 29,94,240 నగదు, 77 లక్షల రూపాయల విలువైన ఇతర వస్తువులు పట్టుకుని సీజ్ చేశారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎన్నికలకు సంబంధించి 632 ఫిర్యాదులు రాగా వాటన్నింటినీ పరిష్కారం చేశారు. 406 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించి 46 ఫిర్యాదులపైరాగా వాటన్నింటి పై చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు.

జలమే మానవాళికి జీవనాధారం..

● గౌలిగూడ సెక్షన్ జలమండలి మేనేజర్ బి. సందీప్ కుమార్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

జలమే మానవాళికి జీవనాధారమని త్రాగు నీటిని పొదుపుగా వాడుకోవాలని గౌలిగూడ సెక్షన్ జలమండలి మేనేజర్ బి. సందీప్ కుమార్ అన్నారు. బుధవారం అఫ్జల్ గంజ్‌లోని జలమండలి కార్యాలయం వద్ద త్రాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు దాహార్తిని తీర్చేందుకు త్రాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. బాటసారులు, ప్రజలు, బస్సు ప్రయాణికులకు ఉచితంగా త్రాగునీరును అందిస్తున్నామన్నారు. ప్రజలు మంచినీటిని వృధా చేయరాదని, నీటిని ఒడిసిపట్టి పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని సూచించారు. తాగునీటి సరఫరాపై నీటి ఆదాపై ఎప్పటికప్పుడు జలమండలి అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. జలమండలి పరిధిలో ఎక్కడ మంచినీటి లీకేజీ లు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. తమ జలమండలి పరిధిలో 3500 మంచినీటి నల్ల కలెక్షన్లు ఉన్నాయని తెలిపారు. 1500 నల్ల కలెక్షన్లుకు ప్రతీ ఒక్కొక్క నల్ల కనెక్షన్‌కు ఉచితంగా 20 వేల లీటర్ల మంచినీటిని ప్రతి నెల లబిదారులకు అందిస్తున్నామన్నారు. మంచినీటిని ఎవరు వృధా చేయరా దని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ మురళి కృష్ణ, లింగేశ్వర్, జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా ఎడ్ల విశాల్ పటేల్



నవతెలంగాణ-ముషీరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా ఎడ్ల విశాల్ పటేల్‌ను నియమించి బుధవారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎడ్ల విశాల్ పటేల్ మాట్లాడుతూ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షునిగా నియమించినందుకు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణ య్య జాతీయ బీసీ విద్యార్థి సంఘం కోఆర్డినేటర్ అరుణ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గువ్వల భరత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు సాయం కళాశాలలో తెలుగు కోర్సులో ప్రవేశాలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాల (సాయంత్రం) లో వివిధ తెలుగు కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల కరస్పాండెంట్, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1965 లో ప్రారంభమైన ఈ కళాశాలలో తెలుగు భాషా సాహిత్యాలలో పీడీసీ (ప్రీ డిగ్రీ) కోర్సు, బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్ కోర్సులు ఉన్నాయి. ఈ కోర్సు లు చదివిన వారు తెలుగు పండితులుగా, కళాశాలల, విశ్వవిద్యాలయాల అధ్యా పకులుగా, అధికారులుగా, పాత్రికేయులుగా స్థిరపడ్డారు. పదో తరగతి ఉత్తీర్ణు లైన వారు రెండేండ్ల పీడీసీ కోర్సుకు అర్హులు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు బీఏ లాంగ్వేజెస్‌లో డిగ్రీ ఆన్‌లైన్ సిస్టం (దోస్త్) ద్వారా ప్రవేశం పొందవచ్చు. తెలుగు ద్వితీయ భాషగా డిగ్రీ ఉత్తీర్ణులైనవారు ఎంఏ లాంగ్వేజేస్‌కు అర్హులు. పూర్తి వివరాల కోసం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సిల్మా నాయక్ (941085114/9032812971) నెంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా పేరెపల్లి రాజేంద్రప్రసాద్ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా పేరెపల్లి రాజేంద్రప్రసాద్ గౌడ్ నియమితులైయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. లీగల్ సెల్ కన్వీనర్‌గా నియమితులైన రాజేంద్రప్రసాద్ గౌడ్ బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రాజేంద్రప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులుగా పని చేశానని ఇటీవల శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సమక్షం లో కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. తనకు ఈ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి, లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, జగదీశ్వర్‌గౌడ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

మహమ్మద్ వలి ఉల్లా సమీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

● కాంగ్రెస్ పార్టీ బహదూర్ పుర నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సంజయ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

హైదరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మహమ్మద్ వలి ఉల్లా సమీర్ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పీసీసీ కార్యదర్శి, బహదూర్ పుర అసెంబ్లీ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ సంజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అందిస్తుందని బుధవారం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు త్వరలోనే నెరవేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో జనరంజక పాలన కొనసాగుతోందని, మీకు సేవకులుగా పనిచేసేందుకు అహర్నిశలూ కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మహమ్మద్ వల్లి ఉల్లా సమీర్ హస్తంగుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్మారకాన్ని ఏర్పాటు చేయాలి

● స్మారకానికి హైదరాబాద్‌లో రెండు ఎకరాల భూమిని కేటాయించాలి
● తెలంగాణ యోధుల చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి
● భూదాన యోధుల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వారసుల విజ్ఞప్తి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భూదాన యోధుల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్మారకాన్ని ఏర్పాటు చేయాలని, స్మారకాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని భూదాన యోధుల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వారసులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూదాన్ రామచంద్రరెడ్డి మెమోరియల్ ట్రస్ట్, ఆలిండియా సర్వ సేవా సంఘ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 'తెలంగాణ పరోపకారులు, వీరులు, వీరవనితల సంస్మరణ, వారసుల సన్మాన సభ తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు తోలుపునూరి కృష్ణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. మగ్ధూం మోహియుద్దీన్ కుమారుడు జాఫర్ మోహియుద్దీన్, చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, ఆరుట్ల కమలాదేవి మనుమడు ఆరుట్ల శ్రీకాంత్ రెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి కుమారుడు ప్రభాకర్ రెడ్డి తదితరులను ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ అధ్యక్షులు, శ్రీభూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ సంస్థ ట్రస్టీ వెదిరె అరవింద్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెదిరే అరవింద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భూదాన యోధులు, సాయుధ పోరాట యోధుల చరిత్రను భావితరాలకు అందించడానికి వారి స్మారకాన్ని, విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నగరంలో రెండు ఎకరాల భూమిని కేటా యించాలని కోరారు. వారి చరిత్రను పాఠ్య పుస్తకాల్లో పొందుపర్చాలని, ప్రస్తుత నాయకులు, రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ సాయుధ పోరాట యోధులను, వారి చరిత్రను రాజకీయాల కోసం ఉపయోగిం చుకుంటున్నారే తప్ప వారికి తగిన గుర్తింపు ఇవ్వడంలేదన్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జాఫర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలను హైదరాబాద్ లో ఒకే చోట ఏర్పాటు చేయాలన్నారు. ఆరుట్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఆరుట్ల కమలాదేవి పుట్టిన చంటి బిడ్డను సైతం కుటుంబ సభ్యు లకు వదిలిపెట్టారే కానీ పోరాటాన్ని మాత్రం వదిలిపెట్టలేదని గుర్తు చేశారు. ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ప్రశ్నించే లక్షణాన్ని ఇచ్చిందే తెలంగాణ సాయుధ పోరాటం, ఉద్యమా లని, ఈ స్ఫూర్తిని నేటి తరంలోకి తీసుకు పోవాల న్నారు. ప్రొఫెసర్ గంట జలంధర్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. తెలంగాణ పోరాట యోధుల చరిత్రతో పుస్తకాలను ప్రచురించా మని, వాటిని విశ్వవిద్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఆలిండియా సర్వ సేవా సంఘ్ కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి మాట్లాడుతూ పేదలకు భూమి దక్కాలనే మహోన్నత లక్ష్యంతో తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నామని, అందులో భాగంగా భూదాన, ప్రభుత్వ భూములలో భూ పోరాటం చేస్తున్నామ న్నారు. ఈ సభలో దత్రపు చందులాల్ పటేల్, అనిగంటి దిలీప్ నేత, తొలుపు నూరి నరేష్, చిట్యాల శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి

● అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు చేపూరి రాజు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తామని తాము మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తా మని, రిజర్వేషన్లను ఎతివేస్తామంటున్న బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఓడించాలని అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చేపూరి రాజు సూచించారు. ఈ లోక్ సభ ఎన్నిక ల్లో తమ పార్టీ జాతీయ అధ్యక్షులు, న్యాయవాది హెచ్. ఫాష్మి ఆదేశాల మేరకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని బుధవారం బషీర్ బాగ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తెలి పారు. బీజేపీ మతాన్ని, దేవుళ్ళను అడ్డుపెట్టుకుని ఓట్లను దండుకునేందుకు ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలో రాజ్యాంగం ఉండదని, రిజర్వేషన్లు అమలు జరగవని, లౌకిక వాదం కనుమరుగవుతుందని, ప్రజాస్వామిక విలువలకు తావు ఉం డదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు చేపూరి శంకర్, భారతీయ భీం సేనా నాయకులు షేక్ మహబూబ్, తెలంగాణ కార్మిక సంఘం నాయకులు కె.అంజయ్య, నర్సింగరావు, చైతన్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం మోహన్ యాదవ్ పర్యటనను అడ్డుకుంటాం

● కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణలో నేడు ఏర్పాటు చేసిన యాదవ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ హాజరు కావడాన్ని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ పర్యటనను అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ కుమార్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. బీజేపీ పార్టీ యాదవులను ఓటు బ్యాంకు రాజకీయంగా వాడుకుంటుందన్నారు. గత పదేళ్ల బీజేపీ పాలనలో తెలంగాణ రాష్ట్రం నుండి యాదవులకు ఎలాంటి సముచిత స్థానం కల్పించలేదన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ యాదవుల కంచుకోట అని, గతంలో సికింద్రాబాద్ లోకసభ స్థానంలో బండారు దత్తాత్రేయ, అంజన్ కుమార్ యాదవ్ గెలవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో యాదవులకు ఒక సీటు కూడా కేటాయించలేదన్నారు. యాదవులకు కంచు కోటగా ఉన్న సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని ఈ ఎన్నిక ల్లో కేటాయించక పోవడంతో యాదవులకు అన్యాయం జరిగిందన్నారు. యాదవులకు సముచిత స్థానం కల్పించడం లేదని, రాష్ట్రంలో బీజేపీ యాదవులకు ఒక నామినేటెడ్ పోస్ట్ కూడా కేటాయించలేదని మండిపడ్డారు. యాదవులకు తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీ నేడు ఓటు బ్యాంకు రాజకీయం కోసం మధ్యప్రదేశ్ నుంచి విచ్చేసిన మోహన్ యాదవ్ పర్యటనను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.

బీజేపీ మళ్లీ వస్తే సార్వత్రిక ఎన్నికలుండవ్

ఆ పార్టీ డబుల్ 'ఏ' కు దోచిపెడుతున్నది

- కేసీఆర్ గురించి మాట్లాడటం టైమ్ వేస్ట్
- కాంగ్రెస్‌కు 15 సీట్లు...బీఆర్ఎస్‌కు డిపాజిట్లు గల్లంతు
- జూన్ 5 తర్వాత కాంగ్రెస్‌లోకి 25మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- త్వరలో నియోజకవర్గాల డీలిమిటేషన్ : మీట్ ది ప్రెస్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే సార్వత్రిక ఎన్నికలనేవే ఉండవని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పదేండ్లలో చేసింది ఏమీ లేకపోవడంతో ఆ పార్టీ నేతలు దేవుడి పేరిట ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ట్రిబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారంటూ మోడీ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలే అయిందనీ, అప్పుడే ట్యాక్స్ ఎలా వసూలు చేస్తామని ప్రశ్నించారు. పదేండ్ల బీజేపీ హయాంలో దేశ సంపదను అదానీ(ఏ), అంబానీ (ఏ)లకు దోచిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు పేదలుగానే ఉన్నారనీ, పెద్దలు మాత్రం లక్షల కోట్లకు పడగలెత్తారని ఆరోపించారు. బుధవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ నిర్వహించిన 'మీట్ ది మీడియా' లో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వస్తే మరో ప్రమాదం కూడా ఉందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చడంతోపాటు రిజర్వేషన్లను కూడా రద్దు చేస్తుందని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు. తమ పార్టీ అధికారం లోకి వస్తే దేశంలో కులగణన ఆధారంగా రిజర్వేషన్లను పెంచుతామన్నారు. తద్వారా దేశ సంపదను ప్రజలకు పంచుతామన్నారు. ఇది బీజేపీకి ఇష్టం లేదన్నారు. అందుకే రాముడ్ని రాజకీయాల్లోకి తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. కులాలు, మతాల మధ్య వైషమ్యాలు పెంచేలా మోడీ మాట్లాడుతున్నా రని విమర్శించారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామంటూ చెప్పి హిందువుల ఓట్లు పొందాలని చూస్తున్నారని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తోందని విమర్శించారు. పేదలకు డబ్బులు పంచుతానంటూ అధికారంలోకి వచ్చిన బీజేపీ...ఇప్పటివరకూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు, బీజేపీకి మధ్యే పోటీ ఉంటుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 లేదా 15 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో నియోజకవర్గాల డీలిమిటేషన్ చేస్తామనీ, అందులో భాగంగా అసెంబ్లీ సీట్లు 154కు పెరగబోతున్నాయనీ, అందులో 120 కాంగ్రెస్ సాధించి మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కేసీఆర్ శకం ముగిసింది

రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ శకం ముగిసిందని మంత్రి కోమటిరెడ్డి ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన ఆయన... ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. వారి కుటుంబమే బాగుపడింది తప్ప ప్రజలు బాగుపడలేదన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి రానున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ రెండు నియోజకవర్గాల్లో డిపాజిట్ల కోసం సర్వశక్తులొడ్డుతున్నదన్నారు. కొన్ని చోట్ల బీజేపీకి లోపాయికారిగా మద్దతు ఇస్తున్నదని ఆరోపించారు. వరంగల్‌లో కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు చూస్తే నవ్వొస్తుందనీ, బ్రహ్మానందం జోకుల్లా కేసీఆర్ మాటలు ఉంటాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ దొంగ దీక్షలు చేశారని ఆరోపించారు. ఆయన దీక్ష సమయంలో నిమ్స్‌లో చేరిన తర్వాత ఏమేమీ మందులు వాడారో త్వరలో రికార్డులు బయట పెడతామన్నారు. తెలంగాణ కోసం తాను కూడా 10 రోజులు దీక్ష చేసినట్టు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని తాను ఉద్యమం చేశానన్నారు. సాగర హారం సందర్భంగా తనకు మూడు రబ్బర్ బుల్లెట్లు తగిలాయన్నారు. ప్రతిసారీ డ్రామాలాడే కేసీఆర్‌కు ఎంత పెద్ద శిక్ష వేసినా తప్పు లేదన్నారు. ఎంపీ సంతోష్‌రావు ఒక్క లైసెన్స్ పేరుతో పది బార్లు నడిపారని ఆరోపించారు. వాటి మీద వేల కోట్లు సంపాదించారని తెలిపారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు సాండ్, ల్యాండ్, లిక్కర్ మాఫియా నడిపారని విమర్శించారు.

పదేండ్లు రేవంతే... సీఎం

పదేండ్లపాటు ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఆయన ప్రతి ఒక్కర్ని గౌరవిస్తారని తెలిపారు. ప్రజల కోసం ఏదో చేయాలనే తపన రేవంత్‌కు ఉందన్నారు. ఆయనలో వైఎస్ రాజశేఖరరెడ్డి కనిపిస్తున్నారని తెలిపారు. తనకు మంత్రి పదవి కావాలని కూడా అడగలేదన్నారు. తనకు ఇష్టమైన శాఖ ఇచ్చారని చెప్పారు. రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళన కోసం పట్టుబట్టి రూ. 50వేల కోట్లు తెచ్చారని తెలిపారు. ట్రిబుల్‌ఆర్‌ను పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. తెలంగాణ ఇవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ నష్ట పోయిందన్నారు. వందేండ్లైనా అక్కడ కాంగ్రెస్ ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా గెలవదని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఐకానిక్ టవర్స్ నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్ నాయుడు, రవికాంత్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ ఓటమే కార్మికవర్గ తక్షణ కర్తవ్యం

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-కాప్రా

ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే కార్మికవర్గ తక్షణ కర్తవ్యమని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని చర్లపల్లిలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా 'పార్లమెంట్ ఎన్నికలు- కార్మికవర్గ కర్తవ్యం' అనే అంశంపై బుధవారం సాయంత్రం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. 138 సంవత్సరాల కిందట కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న పని గంటల దినం మేడే అన్నారు. 1991 తర్వాత పీవీ నరసింహారావు ప్రభుత్వం నూతన సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టి పెట్టుబడిదారీ వర్గానికి లాభాలు చేకూర్చేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రస్తుతం రెండోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చడానికి 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడ్‌లుగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల కార్మికుల ఉద్యోగ భద్రత, హక్కులు ప్రమాదంలో పడ్డాయన్నారు. అలాగే యూనియన్లు లేకుండా చేసి కార్మికులను దోచుకునే ప్రయత్నం జరుగుతోందన్నారు. నాలుగు లేబర్ కోడ్లను అనేక రకాలుగా మార్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. ఈసారి మళ్లీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటిని అమలు చేస్తుందని, అందుకే కార్మికవర్గం ఆలోచించి కార్మిక వ్యతిరేకి బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్మికులకు, యువకులకు, రైతులకు, అందరికీ ద్రోహం చేసిన పార్టీని ఓడించాలన్నారు.

మే డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్మయాస్ చైర్మెన్ రోషిరెడ్డి, సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బివి.సత్యనారాయణ, జి.శ్రీనివాసులు, కోశాధికారి ఎం.శ్రీనివాసరావు, నాయకులు జె.వెంకటేష్, పి.శ్రీనివాస్, టి.నరసింహ, ఆదాం, పాషా, సంతోష్, గణేష్, ఆర్.శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రాణం పోయినా.. సిద్దిపేట జిల్లాను రద్దు కానివ్వను

కుదేలవుతున్న రియల్ ఎస్టేట్ రంగం :మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాలన రివర్స్ గేర్‌లో నడుస్తోందని, జిల్లాలను రద్దు చేస్తామంటున్నారని, ప్రాణం పోయినా సరే సిద్దిపేట జిల్లాను రద్దు చేయించనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని శివానుభవ మండపంలో బీఆర్ఎస్‌కు మద్దతుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అనంతరం ఆర్ఎంపీ, పీఎంపీలు బుధవారం నిర్వహించిన సమావేశాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే, హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. అద్భుతమైన రియల్ ఎస్టేట్ రంగం కుదేలవుతోందని అన్నారు. రాష్ట్రంలో మార్పు వస్తుందని చెబుతున్నారని, కానీ కరెంట్ విషయంలో, కల్యాణ లక్ష్మి ప్రభుత్వ ఆస్పత్రుల్లో మార్పు వచ్చిందని ఆరోపించారు. కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంకా రైతుబంధు రాలేదని, ఇదేనా మార్పు అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు, మతం పేరిట బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దొంగ నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. నేడు టీవీ చూస్తే తిట్లు, దేవుడు మీద ఒట్లు కనబడుతున్నాయన్నారు. ఆరు గ్యారంటీలను ఎగబెట్టాలనే డ్రామాతో రాష్ట్రం దివాళా తీసిందని చెప్పడంతో పెట్టుబడులు రావడం లేదని, అందుకే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందన్నారు. అలాగే, రాష్ట్రంలో మొదటి ఆర్ఎంపీ, పీఎంపీ భవనం సిద్దిపేటలో నిర్మాణం చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.150 కోట్ల పనులు ఆపారని, వెటర్నరీ కళాశాల తరలించారని తెలిపారు. బీజేపీ అభ్యర్థి దుబ్బాకలో ఏమీ చేయలేదన్నారు. సిద్దిపేట అభివద్ధి చూసి కాంగ్రెస్, బీజేపీలు ఓర్వలేదని, ఎన్నికల్లో ఈ పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. వెంకట్రామిరెడ్డి గెలుపు హరీశ్‌రావు గెలుపని, సిద్దిపేట అభివృద్ధి కోసం వెంకట్రామిరెడ్డి నిత్యం పని చేస్తాడన్నారు. తన ఊపిరి ఉన్నంత వరకు సిద్దిపేట కోసం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫారుక్ హుస్సేన్, రవీందర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాజలింగం, దరిపల్లి శ్రీను, రమేష్, ఆర్ఎంపీల సంఘం నాయకులు ముదిగొండ శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం

స్నేహం, జీవితానికి ప్రతిబింబం



సత్యదేవ్

హీరో సత్యదేవ్ నటించిన చిత్రం 'కృష్ణమ్మ'. దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కృష్ణ కొమ్మల పాటి ఈ మూవీని నిర్మించారు. వి.వి.గోపాలకృష్ణ దర్శకత్వం వహించారు. ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ సినిమాను ఈనెల 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నాయి. ఈ సందర్భంగా హీరో సత్యదేవ్ మీడియాతో ముచ్చటించారు.

'విజయవాడ అంటే పాలిటిక్స్, రౌడీయిజం అని చెప్తారు. కానీ అది కాదు అని చెప్పే కథే ఈ కృష్ణమ్మ. ఇది ముఖ్యంగా ముగ్గురు స్నేహితుల కథ. వాళ్ల చిన్న జీవితాలు, వాళ్ళకి ఒక మంచి ఫ్యామిలీ ఉండాలి అనుకునే ముగ్గురు ఫ్రెండ్స్. కానీ అలాంటి డ్రీమ్ చెడగొడితే వీళ్ళు ఏం చేశారు అనేదే ఈ సినిమా. దీంట్లో రౌడీయిజం, పాలిటిక్స్ ఏం ఉండవు. కథ మెయిన్ లైఫ్ గురించే ఉంటుంది. అయితే సందర్భానికి తగ్గట్టు హీరో బాధ నుంచి వచ్చే రివేంజ్‌లో యాక్షన్ సీక్వెన్స్ వస్తాయి. వించిపేట భద్ర క్యారెక్టర్ కోసం, విజయవాడ స్లాంగ్ కోసం, ఆ బాడీ లాంగ్వేజ్ కోసం, కథలో కొన్నేళ్ల తర్వాత 40 ఏళ్ళ వ్యక్తిగా, పొగరు, పగ.. ఇలాంటివి అన్ని చూపించాలి. దీంతో ఈ పాత్ర నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఇప్పటివరకు చేసిన పాత్రలకు ఇది డిఫరెంట్. ఇక ఇది రియల్‌గా జరిగిన కొన్ని సంఘటనల నుంచి తీసుకుని, ఫిక్షనల్‌గా రాసిన పాత్ర, కథ. డబ్బులు తీసుకుని శిక్షలు మీద వేసుకోవడంలాంటి వాటితో గతంలో సినిమాలు వచ్చినా అవి సినిమాలో ఒక సీన్‌లా ఉండేవి. కానీ ఇది కథ మొత్తం అదే పాయింట్ మీదే తిరుగుతుంది. అలాగే ఈ సినిమాలో ఫ్రెండ్షిప్, జీవితం గురించి ఒక మంచి ఎమోషన్ ఉంటుంది. ఈ సినిమా నుంచి బయటకి రాగానే ఫస్ట్ మాట్లాడేది కాల భైరవ గురించే మాట్లాడతారు. చాలా ఇంటెన్స్ ఉన్న సంగీతం ఇచ్చాడు. పాటలు కూడా చాలా బాగా ఇచ్చాడు. నిర్మాత కృష్ణ సినిమా మీద ప్యాషన్‌తో చేశారు. నాయగన్, ఆపద్బాంధవుడు లాంటి సినిమాలు చేయాలని ఉంది' అని సత్యదేవ్ అన్నారు.


ఏకధాటిగా.. 10 గంటలు



అమెరికాలోని డల్లాస్‌లో సుస్వర మ్యూజిక్ అకాడమీని విజయవంతంగా నిర్వహిస్తున్నారు డాక్టర్ మీనాక్షి అనిపిండి. ఈ అకాడమీ 21వ వార్షికోత్సవాన్ని ఇటీవల ఘనంగా నిర్వహించారు. గ్రాండ్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన ఈ సంబరాల్లో తానా ప్రపంచ సాహిత్య వేదిక చైర్మన్ ప్రసాద్ తోటకూర, డల్లాస్‌లో ఇండో అమెరికన్ కౌన్సిల్ సభ్యులు గోపాల్ పోనంగి, వ్యాపారవేత్త కిషోర్ కంచర్ల, శారద సింగిరెడ్డి, ప్రకాష్ రావు అతిథులుగా హాజరయ్యారు. సినీ గేయ రచయిత చంద్రబోస్, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, డైరెక్టర్ వీఎన్ ఆదిత్యతో సహా పలువురు సినీ ప్రముఖులు పాల్గొని సందడి చేశారు.

సుస్వర మ్యూజిక్ అకాడమీ 21వ వార్షిక సంబరాల్లో మీనాక్షి అనిపిండి తన శిష్య బృందంతో 7 సిగ్మెంట్లలో దాదాపు 30కి పైగా సంప్రదాయ సంగీత కీర్తనలకు ప్రదర్శన ఇచ్చారు. 10 గంటల పాటు నిర్విరామంగా సాగిన ఈ సాంస్కృతిక గాన ప్రదర్శన ప్రేక్షకులందరినీ అలరించింది. ఈ వేదికపై చంద్రబోస్‌కు 'సుస్వర సాహిత్య కళానిధి', ఆర్పీ పట్నాయక్‌కు "సుస్వర నాదనిధి' అనే బిరుదులు అందించారు. కుమారి సంహిత అనిపిండి, ప్రత్యూష ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు ఆద్యంతం రక్తి కట్టించారు.

పవర్‌ఫుల్ కంటెంట్‌తో వృషభ



అలేఖ్య, జీవన్ రెడ్డి

వీకే మూవీస్, శ్రీ జె పి ప్రొడక్షన్స్ పతాకాలపై జీవన్ రెడ్డి, అలేఖ్య జంటగా ఉమా శంకర్ రెడ్డి నిర్మాతగా, మల్లికా రెడ్డి కో-ప్రొడ్యూసర్‌గా, అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'వృషభ'. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్, లిరికల్ సాంగ్ లాంచ్ వేడుక నటుడు జయప్రకాష్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. దర్శకులు వి.సముద్ర, రేలంగి నరసింహారావు, నిర్మాత దామోదర్ ప్రసాద్, లయన్ సాయి వెంకట్, నటులు అజయ్ ఘోష్, శివారెడ్డి, విశ్వ కార్తికేయ, శబరి నిర్మాత మహేంద్ర తదితరులు పాల్గొని ఈ చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

నిర్మాత ఉమా శంకర్ రెడ్డి మాట్లాడుతూ, '85 శాతం సినిమా పూర్తయ్యింది. దర్శకుడు ఎక్కడా రాజీ పడకుండా సినిమా చేశారు. టీమ్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. సినిమా కోసం ఎంత వరకు అయినా సరే వెళ్ళే వ్యక్తి మా హీరో. అలాగే మా హీరోయిన్ కూడా ఎంతో కష్టపడ్డారు. మ్యూజిక్ డైరక్టర్ ఎమ్ ఎల్ రాజా అద్భుతమైన సంగీతాన్ని సమ కూర్చారు. త్వరలో సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు వెల్లడిస్తాం' అని అన్నారు.

'ఈ చిత్రాన్ని ఇచ్చి మంచి పాటలు చేయడానికి సపోర్ట్ చేసిన దర్శక, నిర్మాతలకు ధన్య వాదాలు' అని మ్యూజిక్ డైరెక్టర్ ఎమ్ ఎల్ రాజా చెప్పారు. కో-ప్రొడ్యూసర్ మల్లిక రెడ్డి మాట్లాడుతూ, 'మా నాన్న జయంతి రోజు మా సినిమాకు సంబంధించిన పాట, ట్రైలర్ రిలీజ్ చేయడం సంతోషం. ఒక మంచి సినిమాలో పార్ట్ కావడం సంతోషంగా ఉంది' అని తెలిపారు. దర్శకుడు అశ్విన్ కామరాజ్ కొప్పాల మాట్లాడుతూ,'మా ప్రొడ్యూసర్ ఉమా శంకర్ ఒక మంచి కథతో నన్ను అప్రోచ్ అయ్యారు. ఈ కాన్సెప్ట్ మీద చాలా హార్డ్ వర్క్ చేసాం. హీరో జీవన్ రెడ్డి సినిమా కోసం ప్రాణం పెట్టారు. సంగీతం, సినిమాటోగ్రఫీ బాగా కుదిరింది. త్వరలో మిగతా పాటలు రిలీజ్ చేస్తాం' అని అన్నారు.



ఓపెనర్లే ఉతికారేశారు

- ఛేదనలో హెడ్, అభిషేక్ ఊచకోత
- 10 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ గెలుపు
- లక్నో 165/4, హైదరాబాద్ 167/0

ఉప్పల్‌లో సన్‌రైజర్స్ ఉప్పెన. తొలుత బంతితో భువనేశ్వర్ కుమార్ (2/12) విజృంభించగా.. ఛేదనలో బ్యాట్‌తో ఓపెనర్లు ట్రావిశ్ హెడ్ (89 నాటౌట్), అభిషేక్ శర్మ (69 నాటౌట్) ఊచకోత ఇన్నింగ్స్‌లతో చెలరేగారు. 166 పరుగుల లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ 9.4 ఓవర్లలోనే ఊదేసింది. మరో 62 బంతులు మిగిలి ఉండగానే సన్‌రైజర్స్ హైదరాబాద్ 10 వికెట్ల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది. లక్నో సూపర్‌జెయింట్స్ తొలుత 165/4 పరుగులు చేయగా.. సన్‌రైజర్స్ 9.4 ఓవర్లలోనే 167/0 పరుగులు చేసింది.





నవతెలంగాణ-హైదరాబాద్

ఐపీఎల్ 17వ సీజన్ ప్లే ఆఫ్స్ రేసులో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓ అడుగు ముందుకేసింది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో లక్నో సూపర్‌జెయింట్స్‌తో కీలక మ్యాచ్‌లో ఏకపక్ష విజయం సాధించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ పాయింట్ల పట్టికలో టాప్-3లోకి చేరుకుంది. 166 పరుగుల లక్ష్యాన్ని 9.4 ఓవర్లలోనే ఉతికారేసిన హైదరాబాద్ కీలక నెట్‌రన్‌రేట్‌ను గణనీయంగా పెంచుకుంది. సన్‌రైజర్స్ ఓపెనర్లు ట్రావిశ్ హెడ్ (89 నాటౌట్, 30 బంతుల్లో 8 ఫోర్లు, 8 సిక్సులు), అభిషేక్ శర్మ (69 నాటౌట్, 27 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సులు) అజేయ అర్ధ సెంచరీలతో విశ్వరూపం చూపించారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్‌జెయింట్స్ ఆయుశ్ బదోని (55 నాటౌట్, 30 బంతుల్లో 9 ఫోర్లు), నికోలస్ పూరన్ (48 నాటౌట్, 26 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 165 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ సీమర్ భువనేశ్వర్ కుమార్ (2/12) దెబ్బకు లక్నో సూపర్‌జెయింట్స్ 13 ఓవర్లలో 73/4తో పీకల్లోతు కష్టాల్లో కూరుకోగా.. చివరి ఏడు ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 92 పరుగులు సాధించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఏడో విజయం కాగా.. లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఇది ఆరో పరాజయం.

ఓపెనర్లే ఊదేశారు : లక్ష్యం 166 పరుగులు. సన్‌రైజర్స్‌కు విజయంతో పాటు నెట్ రన్‌రేట్‌ను మెరుగుపర్చుకోవటం అవసరం. విధ్వంసం, ఊచకోతకు సరికొత్త నిర్వచనం చెప్పిన సన్‌రైజర్స్ ఓపెనర్లు ట్రావిశ్ హెడ్ (89 నాటౌట్), అభిషేక్ శర్మ (75 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగారు. తొలి రెండు ఓవర్లలో సాధారణంగా సాగిన ఇన్నింగ్స్.. మూడో ఓవర్ నుంచి మలుపు తిరిగింది. కృష్ణప్ప గౌతమ్ వేసిన ఓవర్లో ట్రావిశ్ హెడ్ విరుచుకుపడ్డాడు. మూడు సిక్సులు, ఓ ఫోర్‌తో 22 పరుగులుపిండుకున్నాడు. ఆ తర్వాత రవి బిష్ణోయ్‌కి అభిషేక్, హెడ్‌లు కలిసి పంచ్ ఇచ్చారు. రెండు సిక్సర్లు, ఓ ఫోర్‌తో 17 పరుగులు పిండుకున్నారు. ఇక నవీన్ ఉల్ హాక్‌కు ట్రావిశ్ హెడ్ చుక్కలు చూపించాడు. అతడు వేసిన ఓవర్లో నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్‌తో ఏకంగా 23 పరుగులు సాధించాడు. ట్రావిశ్ హెడ్ ఐదు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 16 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేశాడు. ఇందులో బౌండరీలు మాత్రమే ఉండటం గమనార్హం. ఇక అభిషేక్ శర్మ సైతం ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 19 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. పవర్‌ప్లేలోనే 107 పరుగులు సాధించిన సన్‌రైజర్స్ ఏకపక్ష విజయం లాంఛనం చేసుకుంది. 9.4 ఓవర్లలో 167 పరుగులు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

బరిలో బల్లెం వీరుడు!



12 నుంచి ఫెడరేషన్ కప్

భువనేశ్వర్ (ఒడిశా) : ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్, భారత సూపర్‌స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా మూడేండ్లలో తొలిసారి ఓ దేశవాళీ టోర్నమెంట్‌లో పోటీపడుతున్నాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో పసిడి పతకం నిలబెట్టుకునేందుకు కఠోర సాధన చేస్తున్న నీరజ్ చోప్రా ఈ నెల 12 నుంచి 15 వరకు ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరుగనున్న 27వ ఫెడరేషన్ కప్ నేషనల్ చాంపియన్‌షిప్స్‌లో బరిలోకి దిగుతున్నాడు. ఈ మేరకు భారత అథ్లెటిక్స్ సమాఖ్య సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మే 14, 15న మెన్స్ జావెలిన్ త్రో ఈవెంట్లు షెడ్యూల్ చేయగా.. 14న క్వాలిఫికేషన్ రౌండ్, 15న మెడల్ పోటీలు ఉంటాయి. 'వచ్చిన ఎంట్రీల ప్రకారం నీరజ్ చోప్రా, కిషోర్ కుమార్ ఝూ మే 12 నుంచి భువనేశ్వర్‌లో జరిగే దేశవాళీ ఫెడరేషన్ కప్‌లో పోటీపడనున్నారు' అని అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోస్ట్ చేసింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఎమ్మెల్సీ విఠల్ ఎన్నిక చెల్లదన్న హైకోర్టు తీర్పుపై పిటిషన్

సుప్రీంలో పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి కేవియట్ దాఖలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నిక చెల్లదన్న హైకోర్టు తీర్పుపై తమ వాదన వినకుండా ఎలాంటి ఆదేశాలు ఇవ్వొద్దని ఆదిలాబాద్ కాంగ్రెస్ నేత పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ మేరకు బుధవారం సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ... దండె విఠల్ ఒకవేళ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలను పరిగణన లోకి తీసుకోవాలని ఈ పిటిషన్‌లో కోరారు. కాగా, ఆదిలాబాద్ స్థానిక సంస్థల కోటా బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా దండె విఠల్ ఎన్నిక చెల్లదని ఈ నెల 3న రాష్ట్ర హైకోర్టు తీర్పునిచ్చింది. అలాగే విఠల్‌కు రూ. 50 వేల జరిమానా విధించింది. ఈ తీర్పుపై అప్పీల్‌కు నాలుగు వారాల సమయం ఇచ్చింది. 2021లో ఆదిలాబాద్ స్థానిక సంస్థల కోటా నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా విఠల్ నామినేషన్ వేశారు. దీంతో టికెట్ ఆశించి భంగపడ్డ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశారు. తాను నామినేషన్ విత్ డ్రా చేసుకోకపోయినా, తన సంతకాన్ని దండె విఠల్ ఫోర్జరీ చేశారని రాజేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం, సంతకం ఫోర్జరీ జరిగిందన్న సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబోరేటరీ ఇచ్చిన నివేదిక ఆధారంగా విఠల్ ఎన్నిక చెల్లదని తీర్పును వెలువరించింది. అయితే హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేస్తానని దండె విఠల్ ఇప్పటికే వెల్లడించారు. ఆ తీర్పును అప్పీల్ చేసేందుకు నాలుగు వారాల సమయం ఉన్నందున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో... పిటిషనర్ పత్తిరెడ్డి ముందుగానే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేశారు.

ఐదో విడతలో 695 మంది అభ్యర్థులు

- ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 49 స్థానాలకు..
- మే 20న పోలింగ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఐదో విడత పోలింగ్ మే 20న జరగనుంది. ఈ విడతలో ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 49 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 695 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మొత్తం 1,586 మంది నామినేషన్లు దాఖలు చేయగా, అందులో నామినేషన్ల పరిశీలన తరువాత 749 నామినేషన్లు ఆమోదం పొందాయి. నామినేషన్ల ఉపసంహరణ తరువాత 695 మంది మిగిలారు. ఉత్తరప్రదేశ్ (14) 144, మహారాష్ట్ర (13) 264, పశ్చిమ బెంగాల్ (7) 88, బీహార్ (5) 80, ఒరిస్సా (5) 40, జార్ఖండ్ (3) 54, జమ్మూకాశ్మీర్ (1) 22, లఢక్ (1) ముగ్గురు పోటీ చేస్తున్నారు.



దేవాలయ భూముల్ని స్వాధీనం చేసుకోండి

- అధికారులకు ఎండోమెంట్ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ అదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. బుధవారం దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఆమె ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎండోమెంట్ కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావుతో పాటు అడిషనల్ కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, ప్రధాన దేవాలయాల కార్యనిర్వాహక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శైలజా రామయ్యర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆదీనంలో ఉన్న దేవాలయాల భూముల వివరాలను సేకరించి, అవి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో భక్తులకు తాగు నీరు, గ్రీన్ మ్యాట్స్, కార్పెట్స్, చలువ పందిళు ఏర్పాటు చేయాలని సూచించారు. దేవాలయ నిధులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

బీజేపీ, కాంగ్రెస్ కలిసి బీఆర్ఎస్‌ను ఓడించే యత్నం

- రావుల శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ, కాంగ్రెస్ కలిసి బీఆపర్ఎస్ ను ఓడించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆ పార్టీ సీనియర్ నేత రావుల శ్రీదర్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభమైన తర్వాత ఆ రెండు పార్టీల నేతలకు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి సర్వే రిపోర్టులు చూసి సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి దిమ్మతిరిందని తెలిపారు. వాగ్దానాల వరద, అబద్ధాల బురద తప్ప రేవంత్ రెడ్డి దగ్గర చెప్పుకోవడానికి ఏమీ లేదని విమర్శించారు. దేవుళ్లపై ఎందుకు ప్రమాణం చేస్తున్నారో చెప్పాలని సీఎంను ప్రశ్నించారు. కేసీఆర్ భయంతోనే కాంగ్రెస్ మళ్లీ రైతుబంధు మొదలెట్టిందనీ, ఆ విషయంలో బీఆర్ఎస్ ఎక్కడా ఫిర్యాదు చేయలేదని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం పని చేసిన తమ పార్టీ వెంటే రైతులు ఉన్నారన్నారు. రాష్ట్రంలో మహిళలకు రూ.2,500 ఇస్తున్నట్టు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావంలో ఉందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం అవినీతి చేసిందని ఆరోపణలు చేస్తున్న బీజేపీ పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉండి రాష్ట్రానికి ఏం ఒరగబెట్టిందని ప్రశ్నించారు. ప్రధాని మోడీ... పదేండ్లలో విభజన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో 37 ఫ్లైఓవర్లు నిర్మిస్తే, కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న రెండు ఫ్లైఓవర్లు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. నిజామాబాద్‌కు పసుపు బోర్డు తీసుకు వస్తానని అరవింద్ మోసం చేశారని గుర్తుచేశారు. పార్లమెంటులో తెలంగాణ గొంతుక బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

దాడికి కారకులైన వారిపై చర్యలు తీసుకోండి

- ఐఎంఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కోరుట్ల ఏరియా ఆస్పత్రి డాక్టర్, వైద్య సిబ్బందిపై దాడికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.కాళీ ప్రసాద్ రావు, గౌరవ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జె.విజయ్ రావు ఒక ప్రకటన విడుదల చేశారు

డాక్టర్ శ్రవణ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు. ప్రభుత్వ వైద్యుల పోరాటానికి మద్దతు తెలిపారు. దాన్ని ఎత్తివేసే వరకు ప్రభుత్వ వైద్యులతో కలిసి పోరాటం చేస్తామని చెప్పారు.

క్యాన్సర్ గుప్పెట్లో భారత్

క్యాన్సర్ పరిశోధన, నివారణ, చికిత్స రంగంలో సైన్స్ అభివృద్ధిని సాధించినా..భారీ సంఖ్యలో ప్రజలు ఆ వ్యాధి బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాలు బెంగళూరులోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్ఫర్మేటిక్స్ అండ్ రీసెర్చ్‌లో బయటపడ్డాయి. ఈ నివేదిక ప్రకారం భారతదేశంలో క్యాన్సర్ కేసుల పెరుగుదలను ధ్రువీకరిస్తూ.. రాబోయే కాలంలో దాదాపు 12 శాతం పెరుగుతాయని అంచనా వేయటంతో..సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

ఈ వ్యాధి ప్రబలటానికి కారణాలేంటీ..?
రెండు దశాబ్దాల్లో రోగుల సంఖ్య పైపైకి..
ఆరోగ్య నిపుణుల హెచ్చరిక



ముంబయి : భారత్‌లో వైద్యం అందనంత ఖరీదైపోతోంది. గతంలో ఏ జబ్బు వచ్చినా..సర్కారు దవాఖానాకే వెళ్లేవారు. కానీ ఇపుడు ప్రయివేట్ వైద్యశాలలకు పాలకులు వత్తాసు పలుకుతున్నారు. ప్రభుత్వ వైద్యం అందించలేమన్నట్టుగా చేతులెత్తేస్తున్నారు. ఇలాంటి మరెన్నో కారణాలతో.. పిల్లలు, పెద్దలనే తేడా లేకుండా క్యాన్సర్ బారిన పడుతున్నారు. అపోలో హాస్పిటల్స్ గత నెలలో విడుదల చేసిన ఒక నివేదికలో "ప్రపంచంలోనే భారత్ క్యాన్సర్ రాజధాని"గా మారిందని పేర్కొందంటే.. వ్యాధి ఏవిధంగా ప్రబలుతుందో పరిశీలిస్తేనే భయమేస్తోంది.

ప్రతి ముగ్గురిలో ఒకరికి ప్రీ-దయాబెటిక్..

ప్రస్తుతం భారతీయుల్లో ముగ్గురిలో ఒకరు ప్రీ-దయాబెటిక్‌తో బాధపడుతుండగా, ముగ్గురిలో ఇద్దరు ప్రీ-హైపర్‌టెన్సివ్‌తో బాధపడుతున్నారు. 10 మందిలో ఒకరు డిప్రెషన్ సమస్యతో జీవిస్తున్నారని నివేదిక పేర్కొన్నది. క్యాన్సర్, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, హృదయ సంబంధ వ్యాధులు, మానసిక ఆరోగ్య రుగ్మతలు వంటి దీర్ఘకాలిక పరిస్థితులు ఇప్పుడు చాలా ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నది.

....దక్షిణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రొఫెషనల్ ప్రఫుల్ రెడ్డి (49), ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. రెండేండ్ల క్రితం క్యాన్సర్‌గా నిర్ధారణ అయినప్పటి నుంచి దాని వ్యాప్తిని ఆపడానికి టార్గెట్ థెరపీ, కీమోథెరపీ, రేడియేషన్ చేయించుకుంటున్నాడు. వాంతులు, తలనొప్పి, అల్సర్‌లు వంటి దుష్ప్రభావాలను ఎదుర్కొంటున్నాడు. వ్యాధి వ్యాప్తిని నిరోధించడానికి వైద్యులు మందులు ఇస్తున్నారు అయితే చికిత్సకు క్యాన్సర్ కణాలు కట్టడి కాకపోతే ఒక ఊపిరితిత్తుల మొత్తం లోబ్‌ను తొలగించాల్సి రావచ్చని వైద్యులు చెబుతున్నారని రెడ్డి పేర్కొన్నారు. - కర్నాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరంలో, 12 ఏండ్ల అమ్మాయి దీప్తి కిడ్నీలను ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్ విల్మ్స్ ట్యూమర్‌కు చికిత్స పొందుతోంది. "ఆమె ప్రస్తుతం రేడియేషన్ థెరపీలో ఉంది, దీని వల్ల ఆమె చర్మం దెబ్బతినడం, జుట్టు రాలడం వంటి దుష్ప్రభావాలకు గురైందని ఆమెకు చికిత్స చేస్తున్న వైద్యుడు పేర్కొన్నారు.

చెస్ట్ క్యాన్సర్ ఎలా వేళ్లూనుకుంటుందంటే..

ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క సగటు వయస్సు భారతదేశంలో 59, అయితే చైనాలో 68 యునైటెడ్ స్టేట్స్‌లో 70 కింగ్‌డమ్‌లో 75 సంవత్సరాలకు క్యాన్సర్ బారిన గురవుతున్నారు

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఒక మిలియన్ కొత్త క్యాన్సర్ కేసులు నిర్ధారణ అవుతున్నాయి, అందులో 4శాతం మంది పిల్లలే. దేశంలో ముఖ్యంగా ఆస్పత్రుల్లో పీడియాట్రిక్ ఆంకాలజీ సౌకర్యాల కొరత ఉందని వైద్యులు, ఇతర ఆరోగ్య నిపుణులు పేర్కొన్నారు."చాలా ప్రయివేట్ ఆస్పత్రులు పీడియాట్రిక్ ఆంకాలజిస్టులకు శిక్షణనిచ్చాయి, అయితే ఇది వైద్య కళాశాలలు లేదా ప్రభుత్వ ఆస్పత్రులలో ఉండకపోవచ్చు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కేవలం 41శాతం మాత్రమే పిల్లల ఆంకాలజీ విభాగాలను కలిగి ఉన్నాయని ముంబైలోని పిల్లల ఆస్పత్రిలో పీడియాట్రిక్ ఆంకాలజిస్, సీనియర్ కన్సల్టెంట్ రుచిరా మిశ్రా అన్నారు.క్యాన్సర్‌కు రెగ్యులర్ స్క్రీనింగ్ అవసరం. తల్లిదండ్రులు చికిత్సను భరించలేనందున వల్ల రెగ్యులగా చికిత్స అందక పోవడం వల్ల కూడా ఈ కేసులు పెరుగుతున్నాయని, ఆరోగ్య నిపుణులు తెలిపారు

అధ్యయనం ప్రకారం..

వార్షిక క్యాన్సర్ కేసుల సంఖ్య దాదాపు 2020లో దాదాపు 1.4 మిలియన్ల నుంచి 2025 నాటికి 1.57 మిలియన్లకు పెరుగుతుందని అధ్యయనం అంచనా వేసింది. రొమ్ము, గర్భాశయం, అండాశయ క్యాన్సర్ మహిళలపై ప్రభావితం చూపితే, పురుషులలో ఊపిరితిత్తుల, నోటి క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ బారిన పడుతున్నారు. రాబోయే రెండు దశాబ్దాలలో "క్యాన్సర్ కేసులు, మరణాలు మరింత పెరుగుతాయని పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి భావిస్తున్నారు" వద్ధాప్యం, అనారోగ్యకరమైన ఆహారం, క్యాన్సర్ కారకాలతో నిండిన వాయు కాలుష్యానికి గురికావడం, వాతావరణ మార్పు వల్ల కూడా ఈ కేసులు పెరుగుతున్నాయి. అపోలో హాస్పిటల్స్ నివేదిక ప్రకారం ఇతర దేశాల కంటే భారతదేశంలోని కొన్ని క్యాన్సర్లు తక్కువ వయస్సున్న వారిపై ప్రభావం చూపుతున్నాయి.

నివారణ చర్యలకే ప్రాధాన్యం..

"క్యాన్సర్ పెరుగుతోందనడంలో సందేహం లేదు. ప్రతిఒక్కరూ నివారణ చర్యకు ప్రాధాన్యతను ఇవ్వాలి. ఉదాహరణకు ప్రభుత్వం మొదటి చర్యగా స్క్రీనింగ్‌ను ప్రోత్సహించాలి. ఆర్థిక రక్షణను అందించడానికి, క్యాన్సర్ కోసం స్క్రీనింగ్, నివారణ సేవలను విస్తరించడానికి పాలసీల అవసరం కూడా ఉంది," అని ఫోర్టిస్ మెమోరియల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో మెడికల్ ఆంకాలజీ సీనియర్ డైరెక్టర్ నితేష్ రోహత్గి అన్నారు.

భారతదేశంలో నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ కోసం స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ఉంది, అయితే జాతీయ డేటా ప్రకారం, కనీసం 70శాతం మంది మహిళలు పరీక్షించబడాలని డబ్ల్యూహెచ్ఓ సిఫార్సు చేసినప్పటికీ, స్క్రీనింగ్ రేట్లు 1 శాతం కంటే తక్కువగా ఉన్నాయి.

"నేను దీనిని అంటువ్యాధి అని పిలవడం ఇష్టం లేదు, అయితే 2020తో పోలిస్తే 2040 నాటికి క్యాన్సర్ కేసులు రెట్టింపు అవుతాయి. వ్యక్తిగతంగా, సామాజికంగా, ప్రభుత్వ స్థాయిలో చాలా వరకు వాటిని నివారించవచ్చు" అని ఢిల్లీలోని క్యాన్సర్ కేర్ డైరెక్టర్ అసిత్ అరోరా అన్నారు . మోడీ సర్కార్ తెచ్చిన పథకాలు రోగులకు ఏమాత్రం ఉపయోగపడలేదన్న వాదన వినిపిస్తోంది. పీఎం కేర్‌కు ఫండ్స్ అడిగితే.. ఆ వివరాలివ్వలేమని కేంద్రం బుకాయించింది. ఇక ఆయుష్మాన్ భారత్ పేరిట వైద్యం అందిస్తామన్నా..అది కాస్త ప్రయివేట్ ఆస్పత్రులకు, బీమా సంస్థలకు ప్రయోజనం చేకూరేలా మలిచింది. దీంతో దేశ ప్రజలు రోగాల బారిన పడుతుంటే..పెద్దలకు మేలు చేసే ప్రయోజనాల గురించే బీజేపీ సర్కార్ తర్జన భర్జనపడుతోందని ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

మత్తుపై ఆబ్కారీ కొరడా

- నాలుగు నెలల్లో రూ.7 కోట్ల గంజాయి, హెరాయిన్ పట్టివేత
- 47 వేల లీటర్ల గుడుంబా ధ్వంసం
- రూ.61 లక్షల అక్రమ మద్యం పట్టివేత
- 9,843 కేసులు నమోదు, 553 మంది బైండోవర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మత్తు పదార్థాలు, గుడుంబా, నకిలీ మద్యంపై ఆబ్కారీ శాఖ కొరఢా ఝుళిపించింది. గంజాయి, హెరాయిన్, చరాస్, తదితర మత్తుపదార్థాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక దృష్టి పెట్టింది. నాటు సారా తయారీని అరికట్టేందుకు జిల్లాల వారీగా స్పెషల్ డ్రైవ్‌లను చేపట్టింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం రవాణా, అమ్మకాలపై కఠిన చర్యలకు ఉపక్రమించింది.

గత నాలుగు నెలల కాలంలో రాష్ట్రంలో పెద్ద మొత్తంలో మత్తు పదార్థాలను ఆబ్కారీ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పట్టుకుంది. 33 జిల్లాల్లో 350 మందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నాయి. ఆయా టీంలు ఇప్పటి వరకు రూ.7.20,92,740 విలువ చేసే మత్తు పదార్థాలను సీజ్ చేసి, 396 మందిపై కేసులు నమోదు చేశాయి. అలాగే 553 మందిని ముందస్తుగా బైండోవర్ చేశారు. 2,283.764 కేజీల గంజాయి, 1.25 కేజీల హషీష్, 30.33 గ్రాముల ఎండీఎంఏ, 80 గ్రాముల హెరాయిన్, 117.2 గ్రాముల చరాస్, 1,56,565 గ్రాముల పప్పిస్ట్రాను పట్టుకున్నారు. వీటిని అక్రమంగా తరలిస్తున్న 133 వాహనాలను సీజ్ చేశారు. నాటు సారా తయారీ కేంద్రాలు, అక్రమ రవాణాపై దాడులు నిర్వహించి 47,640 లీటర్ల గుడుంబాను సీజ్ చేశారు. 9,145 కేసు నమోదు చేసి, 4,010మందిని నిందితులుగా చేర్చారు. 2,48,094 కిలోల నల్ల బెల్లాన్ని, 29,04,094 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. 14,302 కేజీల అలంను పట్టుకున్నారు. వీటి రవాణాకు ఉపయోగించిన 593 వాహనాలను సీజ్ చేసి, రూ.39,15,35, 990 విలువ కలిగిన గుడుంబా తయారీకి వాడే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యంపై 302 కేసులు నమోదు చేసి 165 మందిని అరెస్ట్ చేశారు. రూ. 61,13,000 విలువ కలిగిన 3,740 లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కల్తీ కల్లు తయారీపై దాడులు నిర్వహించి 565.6 కేజీల క్లోరల్ హైడ్రేటును సీజ్ చేశారు. 7,41,281 లీటర్ల కల్లును ధ్వంసం చేశారు. 5.463 కేజీల అల్ప్రోజోలమ్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రూ. 47.83 కోట్లుంటుందని ఆబ్కారీ శాఖ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్రంలో డ్రగ్ అనే పదం వినపడకూడదనే సీఎం ఆదేశాల మేరకు ఆబ్కారీ శాఖ స్పెషల్ డ్రైవ్ చేపట్టింది.

మత్తు పదార్థాలపై కఠిన చర్యలు : కమలాసన్ రెడ్డి, అబ్కారి శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్

రాష్ట్రంలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, అమ్మకంపై కఠిన చర్యలు చేపట్టాం. రాష్ట్ర వ్యాప్తంగా 350 మందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నాయి. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ, నాన్ పేయిడ్ మద్యం రాకుండా సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేశాం. గత నాలుగు నెలల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద మొత్తంలో గంజాయి, హెరాయిన్, ఇతర మత్తు పదార్థాలు, నాటు సారా, అక్రమ మద్యాన్ని పట్టుకున్నాం. ఈ నిఘా నిరంతరం కొనసాగుతుంది. విద్యార్థులు, యువకులు మత్తు బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోకుండా వారికి అవగాహన కల్పిస్తున్నాం.

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ప్రభుత్వానికి తెలంగాణ రైతు సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి.సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం కురిసిన భారీ వర్షం వల్ల యాసంగి వరి కోతలకు నష్టం కలిగిందనీ, జొన్న, వేరుశనగ, మొక్కజొన్న, కూరగాయలు, పండ్ల తోటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని కోరారు. మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడవడంతోపాటు, నీటిలో కొట్టుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సంగారెడ్డి, మెదక్, పెద్దపల్లి, సిద్ధిపేట, భద్రాచలం, నల్లగొండ జిల్లాల్లో ఈదురుగాలులకు చెట్లు నేలకొరగడంతో పాటు కరెంటు స్తంభాలు విరిగిపోయాయని పేర్కొన్నారు. గతేడాది కురిసిన వర్షాలకు రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని తెలిపారు. అప్పటి సర్కార్ రూ.500 కోట్ల పరిహారం ప్రకటించి కేవలం 26 మంది రైతులకు రూ.4 లక్షలు మాత్రమే పంపిణీ చేసిందని గుర్తు చేశారు. పదేండ్లుగా ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏటా రైతులు సగటున రూ.5 వేల కోట్ల విలువ చేసే పంటలను నష్టపోతున్నారని పేర్కొన్నారు. 14, 15వ ఆర్థిక సంఘం ఇచ్చిన పరిహారాన్ని కూడా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని ఆరోపించారు. ప్రస్తుత పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి ఆహార ధాన్యాలకు ఎకరానికి రూ.20 వేలు, వాణిజ్య పంటలకు రూ.40 వేల చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు. మరణించిన వారికి రూ.5 లక్షలు పరిహారం ఇవ్వడంతో పాటు పంటలు దెబ్బతిన్న రైతులకు రుణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మార్కెట్లలో రైతులు నష్టపోకుండా టార్‌పాలీన్, తాత్కాలిక షెడ్లు వేసి రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఫోన్‌ట్యాపింగ్ కేసులో నాకెలాంటి సంబంధమూ లేదు

- నా విధులన్నీ డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌ల పర్యవేక్షణలోనే జరిగాయి
- నాంపల్లి కోర్టుకు అఫిడవిట్ ద్వారా తెలిపిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసు బుధవారం మరో మలుపు తిరిగింది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో తనకు ఎలాంటి సంబంధమూ లేదంటూ ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావు ఒక అఫిడవిట్‌ను నాంపల్లి కోర్టులో దాఖలు చేశారు. ఈ అఫిడవిట్ ఆయన తరపు న్యాయవాది సమర్పించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రధాన అనుమానితుడిగా పేర్కొనబడ్డ ప్రభాకర్‌రావు కోసం రెడ్ కార్నర్ నోటీసును జారీ చేసే అంశంపై నాంపల్లి కోర్టులో వాదనలు జరుగుతున్న సమయంలో ప్రభాకర్‌రావు తరఫున అఫిడవిట్‌ను ఆయన తరపు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. తాను కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బాధితుడినేననీ, తన కులం, ఆయన కులం ఒకటే కావటం వలన ఈ కేసుకు సంబంధించి అనుమానాలు తనపై వచ్చాయని ప్రభాకర్‌రావు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తాను నల్గొండ ఎస్పీగా ఉన్న సమయంలో ఎలాంటి కారణం లేకుండా ఆకస్మికంగా బదిలీ చేసి వీఆర్‌లో ఉంచారనీ, తర్వాత తనకు ప్రమోషన్ లభించాక ఎస్ఐబీలో నియమించారని ఆయన వివరించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసుతో తనకు ఎలాంటి సంబంధమూ లేదని ఆయన తెలిపారు. యాంటీ నక్సలైట్ వింగ్ ఎస్ఐబీకి తాను చీఫ్‌గా ఉన్నప్పటికీ తన విధులను అప్పటి తన పైఅధికారులైన ఇంటెలిజెన్స్ చీఫ్, రాష్ట్ర డీజీపీలు పర్యవేక్షించేవారని చెప్పారు. తాను ఎస్ఐబీలో విధి నిర్వహణ పరంగా ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. తన పైఅధికారుల దృష్టికి తెచ్చేవాడినని ప్రభాకర్‌రావు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తనకు ఉన్న క్యాన్సర్ వ్యాధికి వైద్యం కోసం అమెరికాకు వచ్చాననీ, వైద్యం పూర్తి కాగానే దేశానికి తిరిగి వస్తానని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో తన కోసం రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయొద్దని ఆయన తన అఫిడవిట్‌లో విజ్ఞప్తి చేశారు. కాగా, ఈ అఫిడవిట్‌పై కేసు దర్యాప్తు జరుపుతున్న పంజాగుట్ట స్పెషల్ టీమ్ తరపు న్యాయవాది కూడా తమ వైపు వాదనలను వినిపించినట్టు తెలిసింది. ముఖ్యంగా, ఈ కేసులో ఇదివరకే అరెస్టయిన నలుగురు అధికారులు ప్రభాకర్‌రావుపై ఇచ్చిన వాంగ్మూలాన్ని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చినట్టు సమాచారం. అయితే, వీటిపై వాదనలను న్యాయమూర్తి వాయిదా వేసినట్టు తెలిసింది.

ఆవాసాలపై కూరగాయల పెంపకానికి శిక్షణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటి ఆవాసాలపై కూరగాయల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ఒక రోజు పాటు శిక్షణను అందించనున్నట్టు ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో ఇంటి ఆవాసాలు, బాల్కానీల్లో కూరగాయల పెంపకంపై అవగాహన కల్పించేందుకు అర్బన్ ఫామింగ్ పథకం ద్వారా ఒక రోజు పాటు శిక్షణ అందించనున్నట్టు తెలిపారు. ఈనెల 11న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రెడ్‌హిల్స్‌లోని ఉద్యానవన కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి గలవారు రూ. వంద ఎంట్రీ ఫీజు చెల్లించి రావాలని పేర్కొన్నారు.

కార్డియో పల్మనరీ అరెస్ట్‌తోనే రాజయ్య మరణం

- ఆర్.వి.కర్ణన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కరీంనగర్ ఎల్లన్‌కుంట మండలం, చిన్న కోమటిపల్లె గ్రామానికి చెందిన ముడెడ్ల రాజయ్య (50) కార్డియో పల్మనరీ అరెస్ట్ తో మరణించినట్టు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. వడదెబ్బతో ఒకరు మృతి శీర్షికన ఈ నెల 6న నవతెలంగాణ పత్రికలో వచ్చిన వార్తకు ఆయన స్పందించారు. రాజయ్య మానసిక రోగంతో ఇంటివద్దనే ఉంటుండగా, ఈ నెల 4న అతను కాల్స్‌కు స్పందించడం లేదని స్థానికులు గుర్తించి జమ్మికుంట సివిల్ ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు. వైద్యులు పరిశీలించి కార్డియో పల్మనరీ అరెస్ట్‌తో అతను చనిపోయినట్టు ప్రకటించారనీ, అతనిలో హార్ట్‌స్ట్రోక్‌కు సంబంధించి ఎలాంటి సంకేతాలు గానీ, లక్షణాలు గానీ లేవని వివరించారు.

కేసీఆర్ బస్సు యాత్రతో బీఆర్ఎస్‌కు పూర్వవైభవం

- మహేష్ బిగాల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేసీఆర్ బస్సు యాత్రతో బీఆర్ఎస్‌కు పూర్వవైభవం వచ్చిందని ఆ పార్టీ గ్లోబల్ ఎన్.ఆర్.ఐ సెల్ అధ్యక్షులు మహేష్ బిగాల తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆ సెల్ కార్యదర్శి అనిల్ కుర్మాచలంతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయనీ, తెలంగాణ ఎన్నారైలు కేసీఆర్ వెంట నడుస్తున్నారని చెప్పారు. కేసీఆర్ యాత్రతో భయపడ్డ కాంగ్రెస్, బీజేపీలు విష ప్రచారం మొదలు పెట్టాయని విమర్శించారు. బీఆర్ఎస్ కు 8 నుంచి 12 సీట్లు వస్తాయనీ, కేంద్రంలో కీలక పాత్ర పోషించబోతున్నదని చెప్పారు.

అనిల్ కుర్మాచలం మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపు కోసం ఎన్నారైలు పని చేస్తున్నారని తెలిపారు. తెలంగాణను దేశంలో తిరుగులేని రాష్ట్రంగా కేసీఆర్ తీర్చిదిద్దారని చెప్పారు. తెలంగాణ వెనుకబాటుకు కాంగ్రెస్ పార్టీయే ప్రధాన కారణమని విమర్శించారు. బీఆర్ఎస్‌ను ఓడించినందుకు ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి వ్యక్తిగత దూషణలతో తెలంగాణ పరువు పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు అంబేద్కర్ వర్సిటీ టెలీకాన్ఫరెన్స్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అకడమిక్, అభివృద్ధి కార్యకలాపాలపై గురువారం మధ్యాహ్నం రెండు నుంచి మూడు గంటల వరకు టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ ఈఎంఆర్ ఆర్‌సి డైరెక్టర్ వడ్డాణం శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ యూ ట్యూబ్ ఛానల్, (www.braou), టీ-శాట్ నిపుణ ద్వారా టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు , అధ్యయన కేంద్రాల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. టెలిఫోన్ నెంబర్ 040-23680456 ద్వారా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి కె సీతారామరావు, అకడమిక్ డైరెక్టర్ జి పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ ఎవిఆర్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొని అకడమిక్, విద్యాభివృద్ధి కార్యకలాపాలపై చర్చించి విద్యార్థుల సందేహాలకు సమాధానాలిస్తారని వెల్లడించారు. ఇక నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రతి గురువారం నిర్వహించనున్నట్టు తెలిపారు.

ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్‌లో చేరాలి

-గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో చేరి సమాజానికి సేవలందించాలని రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ వీడియో సందేశాన్ని పంపించారు. ప్రతినిధులకు, వాలంటీర్లకు రెడ్ క్రాస్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. సంక్షోభ సమయాలలో రెడ్ క్రాస్ వాలంటీర్లు చేపడుతున్న సేవ సహాయ కార్యక్రమాలు వెలకట్టలేనివని ప్రశంసించారు. ఈ ఏడాది రెడ్‌క్రాస్ డే థీమ్ "మానవత్వాన్ని సజీవంగా ఉంచడం" .

ఈ థీమ్ కమ్యూనిటీలు, దేశాలకు సేవ చేయడం ద్వారా సమాజంలోని నిజమైన మానవత్వాన్ని ప్రతిబింబించే భావనను ప్రోత్సహిస్తుందని తెలిపారు. అందరూ గొప్ప సంకల్పంతో, సమిష్టితత్వంతో, మొక్కవోని దీక్షతో, సమన్వయంగా చైతన్య పరిచే కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేపట్టినప్పుడే సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కోగలమని గవర్నర్ అభిప్రాయపడ్డారు.

గవర్నర్ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్సీఎస్) రాష్ట్ర శాఖ చైర్ పర్సన్ అజయ్ మిశ్రాలు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం అనగా 2025 మే 5 నాటికి జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ సభ్యులు 5 లక్షలకు పైగా నమోదు కావాలని ఆ దిశగా రెడ్ క్రాస్ యంత్రాగం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రతినిధులు, జిల్లాల ప్రతినిధులు, రాజ్‌భవన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మోడీ భజన తప్ప.. కరీంనగర్‌కు ఏంకావాలో సంజయ్ అడగలేదు..

- వారణాసికి రూ.వందకోట్లు ఇచ్చిన ప్రధాని
- వేములవాడకు నయాపైసా ఇవ్వలేదు.. : బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి వినోద్‌కుమార్ విమర్శ



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

'వేములవాడ బీజేపీ ఎన్నికల ప్రచార సభలో ఆ పార్టీ అభ్యర్థి బండి సంజయ్ ప్రధాని మోడీ జపం చేస్తూ భజన చేశారే తప్ప.. కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గానికి, రాష్ట్రానికి ఏం కావాలో అడగలేకపోయారు. అభివృద్ధి కాంక్ష కాసింత కూడా లేని సంజయ్ ఈ ఐదేండ్ల పదవీకాలంలో ఐదుకొత్తలు కూడా తేలేదు. ఇప్పుడు ఆయన గెలుపు కోసం వచ్చిన మోడీ సైతం వారణాసికి రూ.వందకోట్లు ఇచ్చినట్టుగా.. దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడకు నయాపైసా ప్రకటించలేదు' అని బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెయ్యేండ్ల చరిత్ర ఉన్న వేములవాడ ఆలయానికి ఏమైనా అభివృద్ధి నిధులు ఇస్తారని తాను ఆశించానని, కనీసం ఆలయ ప్రతిష్ట గురించి ప్రస్తావించకుండా వెళ్లిపోవడం దురదృష్టకరమని అన్నారు. దేవుడి పేరుతో రాజకీయం చేసే బండి సంజయ్ కూడా వేములవాడ గుడి కోసం నిధులు ఇవ్వాలని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే వేములవాడ ఆలయ అభివృద్ధి జరిగిందని, పక్కనే ఉన్న 32 ఎకరాల గుడి చెరువును పునరుద్ధరించి ఎంతో అభివృద్ధి చేశామని చెప్పారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కేంద్రం ప్రసాద్ స్కీమ్‌ను తీసుకొస్తే ఉమ్మడి జిల్లాలోని వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం ఆలయాలకు ఒక సర్క్యూట్ జారీ చేయాలని కొట్లాడానని తెలిపారు. ఇక్కడకు ప్రధాని వచ్చినా ఒక్క హామీ దక్కలేదని, రాష్ట్రానికి నవోదయ విద్యాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల జాతీయ హోదా, ఇలా ఒక్క జాతీయ ప్రాజెక్టునూ అడగలేకపోయిన సంజయ్‌ని ప్రజలు ఎందుకు గెలిపించాలని ప్రశ్నించారు. మరోవైపు దేశంలో బీజేపీ సర్కారు రాదనే అసహనం ప్రధాని మొహంలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. దేశంలో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు గుంజుకునే హక్కు ఎవరికీ లేదని, వీటిపై కాంగ్రెస్, బీజేపీ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీలు ఎల్.రమణ, భానుప్రసాద్ రావు, మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరి శంకర్, పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ సర్దార్ రవిందర్ సింగ్ ఉన్నారు.



ప్రజల కోసం పనిచేసే వారినే ఎన్నుకోవాలి

- భువనగిరి అభ్యర్థి జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపించండి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య, మల్లు లక్ష్మి, సాగర్

నవతెలంగాణ-నకిరేకల్/ మద్దిరాల/ఆలేరు టౌన్

ప్రజా సమస్యలపై పోరాడుతూ.. వారి కోసం పనిచేసే నేతనే ఎన్నుకోవాలని, అలాంటి నాయకుడు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సభ్యులు జి.నాగయ్య, మల్లు లక్ష్మి, తీగల సాగర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఇంటింటికీ తిరిగి ఓటు ప్రాధాన్యత, జహంగీర్ గురించి వివరించారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నకిరేకల్ పట్టణంలోని 2, 3 వార్డులలో నాగయ్య ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. సమస్యలపై పోరాడలేని అసమర్థులకు ఓటు వేయొద్దని నాగయ్య అన్నారు. పోరాడే వారికి ఓటు అనే ఆయుధాన్ని ఇస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల, చౌల్లతండా గ్రామాల్లో మల్లు లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి ప్రజలపై అనేక భారాలు పడుతున్నా పార్లమెంట్‌లో ప్రశ్నించేవారి వారి సంఖ్య తగ్గుతోందని, మెజార్టీ సభ్యులు పెట్టుబడిదారులు, కార్పొరేట్ల ప్రయోజనాల గురించి ఆలోచించేవారని చెప్పారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కొనసాగుతున్న మోడీ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు.

అవకాశవాద పార్టీలను ఓడించండి

అవకాశవాద పార్టీలను ఓడించండని తీగల సాగర్ పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలోని కొలనుపాక రోడ్డు, సంతోషిమాత గుడి ఆవరణలో ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. డబ్బులు, కులం, మతం అడ్డుపెట్టుకొని వచ్చే అవకాశవాద పార్టీలను చిత్తుగా ఓడించి.. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించే ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అకాల వర్షానికి కుదేలైన రైతు

- తడిసి మొలకెత్తిన వేరుశనగ
- దళారులకు ధాన్యం అమ్మకాలు



నవతెలంగాణ-అశ్వారావుపేట

వ్యయ ప్రయాసలకోర్చి ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే తరుణంలో అకాల వర్షాలకు తడిసి ముద్దవడంతో రైతు పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో రబీ పంటగా వరి 1500 ఎకరాల్లో, వేరుశనగ 1000 ఎకరాల్లో సాగు చేశారు. వరి కోసి కల్లాల్లో ఉంచగా, వేరుశనగను యంత్రాలతో వొన్ను చేసుకుంటు న్నారు. మంగళవారం మధ్యాహ్నం అరగంట పాటు గాలులతో కూడిన భారీ వర్షానికి కల్లాల్లో ఉన్న వరి ధాన్యం, పొలంలో ఉన్న వేరుశనగ పంట పూర్తిగా తడిచిపోయింది. దాంతో తడిచిన ధాన్యాన్ని రైతులు దళారులకు ఎంతోకొంతకు అమ్మకానికి పెట్టారు. తడిచిన వేరుశనగ పంటను తిరగేసి ఆరబెడుతు న్నారు. వరి ధాన్యం కాంటాలైన లోడింగ్ కాకపోవడంతో తడిసింది.

అకాల వానలతో అపార నష్టం : సత్తెనపల్లి వెంకటేశ్వరరావు, రైతు

ఎనిమిది ఎకరాల్లో వేరుశనగ వేశా. ఎకరానికి కౌలుతో సహా రూ.80 వేలు పెట్టుబడితో సుమారు రూ.7 లక్షలు వ్యయమైంది. గత మూడు రోజులుగా వేరుశనగ తీసి యంత్రం ద్వారా పంటను వేరు చేస్తున్నాం. మంగళవారం వచ్చిన అకాల వర్షానికి తడిసి మొలకెత్తే పరిస్థితి ఏర్పడింది. అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు గానీ రైతుల వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదు.

'కమలం'.. కలవరం

- గౌరవప్రద ఓట్ల కోసం టీడీపీతో 'బేరం'
- ఆంధ్రాలో పొత్తును సాకుగా చూపి ఖమ్మంలో మద్దతుకు యత్నాలు
- తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలు
- ఎన్నికలకు వారముండగా ఇప్పుడీ మద్దతేంటని ప్రశ్న
- అసెంబ్లీ తరహాలోనే కాంగ్రెస్‌తోనే అంటున్న మెజార్టీ క్యాడర్



ఖమ్మంలో బుధవారం బీజేపీ, టీడీపీ నిర్వహించిన ర్యాలీలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు రామనాథం, బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు తదితరులు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో 'కమలం' శ్రేణుల్లో కలవరం నెలకొంది. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల కన్నా కమ్యూనిస్టు, కాంగ్రెస్ కోటగా చెప్పుకునే ఖమ్మంలో పాగా వేయాలని ఆ పార్టీ ఎత్తుగడ వేసింది. ఇందుకోసం సంపన్నుడైన తాండ్ర వినోద్‌రావును అభ్యర్థిగా ఎంచుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని ప్రకటించడం ఆలస్యమయ్యే సరికి.. రకరకాల అంచనాలతో ఉత్సాహంగా ప్రచారం నిర్వహించింది. ఒక దశలో ప్రస్తుతం బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న నామ నాగేశ్వరరావును తమవైపు తిప్పుకోవాలనే ప్రయత్నాలూ బీజేపీ నాయకత్వం చేసింది. ఎలాంటి పొత్తులు లేకుండానే ఒంటరిగా బరిలో ఉంటామన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. ఇప్పుడు ఖమ్మంలో టీడీపీతో జట్టు కట్టేందుకు నియోజకవర్గ నాయకత్వానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుంది. గౌరవప్రదమైన ఓట్లు దక్కాలంటే ఏదో ఒక పార్టీతో జత కట్టక తప్పని స్థితిలో ఆంధ్రప్రదేశ్‌లో పొత్తులను సాకుగా చూపి టీడీపీని తమ వైపు తిప్పుకునే యత్నాలు చేస్తోంది.

> "రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సిద్ధాంతాన్ని నమ్మిన బీజేపీ లోక్‌సభ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు ఏ పార్టీ మద్దతు లేకుండానే ఖమ్మంలో కాషాయ జెండా ఎగురవేస్తానని ప్రకటించారు. చివరకు గౌరవప్రద ఓట్లు దక్కితే చాలనే స్థాయికి వచ్చారు. ఒంటరిగా వెళ్తే కనీస ఓట్లూ రావని ఎన్నికలు వారం ఉండగా టీడీపీ ఆఫీస్ మెట్లెక్కారని తెలుగు తమ్ముళ్లు విమర్శిస్తున్నారు. ఆయనిచ్చే ఎంగిలి డబ్బులకు ఆశ పడేవాళ్లం కాదంటున్నారు ఆ పార్టీ నాయకులు. తమకూ రాజకీయాలు తెలుసని టీడీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు అంటున్నారు."
> ఈ అంశం తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలకు దారితీసింది.

ఎన్నికలకు సరిగ్గా వారం ఉండగా తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయానికి మంగళవారం వెళ్లిన బీజేపీ నాయకత్వం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అధికారికంగా మద్దతు కోరింది. పనిలో పనిగా బుధవారం టీడీపీతో, బీజేపీ కలిసి ఖమ్మంలో ర్యాలీ తీసింది. దీనికి టీడీపీ మెజార్టీ నాయకత్వం, కేడర్ దూరంగానే ఉంది.

బీజేపీతో పొత్తుకు మెజార్టీ టీడీపీ క్యాడర్ విముఖత

బీజేపీతో పొత్తుకు మెజార్టీ టీడీపీ క్యాడర్ విముఖత వ్యక్తం చేస్తోంది. జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం గ్రూపు మినహా మిగిలిన వారు దీనిపై విముఖతతోనే ఉన్నట్టు తెలుస్తోంది. బీజేపీతో కలిసి టీడీపీ ఆఫీస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు సహా సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం ఇన్‌చార్జీలు దూరంగానే ఉన్నారు. మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి రామనాథంతో పాటు వైరా, పాలేరు ఇన్‌చార్జీలు చెరుకూరి చలపతిరావు, కొండబాల కరుణాకర్ మాత్రమే హాజరయ్యారు. బుధవారం ఖమ్మంలో నిర్వహించిన ర్యాలీలో రామనాథం మినహా మిగిలిన వారు కనిపించక పోవడం గమనార్హం. అశ్వారావుపేట ఇన్‌చార్జి స్వామి బీజేపీతో కలిసేది లేదని పత్రికాముఖంగా ప్రకటించారు. ఇంకా మెజార్టీ నాయకత్వం కూడా ఇదే అభిప్రాయంతో ఉంది. టీడీపీ జిల్లా వాట్సాప్ గ్రూప్‌లో వివిధ హోదాలో ఉన్న అనేక మంది బీజేపీతో పొత్తును వ్యతిరేకిస్తున్నారు. వినోద్‌రావు ఇచ్చే డబ్బులకు ఆశపడి తమ పార్టీలో కొందరు ఎన్నికలు వారం ఉన్నాయనగా బీజేపీతో కలిసి వెళ్తున్నారని.. దీనికి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఆదేశాలు ఉన్నట్టు 'మసిపూసి మారేడు కాయ' చందంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

కాంగ్రెస్ వైపే మెజార్టీ క్యాడర్ మొగ్గు..

ఖమ్మం లోక్‌సభ పరిధిలో టీడీపీకి 50వేలకు పైగా కచ్చితమైన ఓటు బ్యాంక్ ఉంది. వీరిలో 80శాతం మందికి పైగా కాంగ్రెస్‌తోనే కలిసి వెళ్లాలనే అభిప్రాయాన్ని వివిధ సందర్భాల్లో వెలిబుచ్చుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌తో కలిసి వెళ్లిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థిత్వం ఖరారు అయిన వెంటనే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా టీడీపీ కార్యాలయానికి వెళ్లి మద్దతు కోరారు. ఐదారు రోజుల క్రితం బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు సైతం టీడీపీ కార్యాలయాన్ని సందర్శించి తన రాజకీయ ప్రస్థానం ఇక్కడి నుంచే ప్రారంభమైందని.. తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. సీపీఐ(ఎం), సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి సపోర్టుగా నిలవాలనే అభిప్రాయంతో మెజార్టీ టీడీపీ కేడర్ ఉన్న విషయాన్ని పసిగట్టిన బీజేపీ నాయకత్వం ఎలాగైనా ఆ పార్టీ ఓట్లను తమ వైపు తిప్పుకోవాలనే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. రాష్ట్రంలో ఎక్కడా లేనిది బీజేపీ ఖమ్మంలోనే తమతో కలవాలని ఒత్తిడి చేస్తుండటాన్ని టీడీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. ఆంధ్రా రాజకీయాలతో ముడిపెట్టి తమను లొంగదీసుకోవాలనే ప్రయత్నాలను మెజార్టీ నాయకత్వం, కేడర్ వ్యతిరేకిస్తోంది. మోడీ మార్కు రాజకీయాలు ఖమ్మంలో సాగవని, ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

రాజ్యాంగ సంస్థలే ఆయుధాలుగా రాజకీయాలు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో బీజేపీని ఓడించాలి : సీపీఐ(ఎం) జాతీయ నాయకులు సాయిబాబు

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

దేశంలో రాజ్యాంగ సంస్థలనే ఆయుధాలుగా చేసుకుని రాజకీయాలు చేస్తున్నారని, రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర జరుగుతోందని సీపీఐ(ఎం) జాతీయ నాయకులు సాయిబాబు అన్నారు. భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రసాదం విష్ణు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ చైతన్యవంతమైన ప్రాంతమని, ఎర్రజెండా నాయకత్వంలో దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిన గడ్డ అని అన్నారు. అదే స్ఫూర్తితో బీజేపీని గద్దెదించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. విద్య, వైద్య రంగాలను కార్పొరేట్‌లోకి వదలడంతో సామాన్యుడి బతుకు భారమైందన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకొచ్చాక దళితులు, మహిళలు, మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. కార్మిక వర్గంపై బీజేపీ యుద్ధం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల పాలనలో లక్ష మందికిపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, స్వామినాథన్ సిఫారసులు అమలుపై అడుగు కూడా ముందుకు



వేయలేదని అన్నారు. తెలంగాణలో నల్లమలపై కేంద్రం కన్ను పడిందని చెప్పారు. అటవీ హక్కుల ప్రకారం గిరిజనులకు హక్కుపత్రాలు ఇవ్వలేదన్నారు. మణిపూర్‌లో గిరిజన మహిళలపై దారుణ ఘటనలు జరిగినా ప్రధాని మోడీ స్పందించలేదని విమర్శించారు. దేశంలో అత్యంత అవినీతి పార్టీగా బీజేపీ మారిందన్నారు.


సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వాదులు, మేధావులు అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తే మోడీ ప్రభుత్వం దేశద్రోహులుగా చూపుతూ వారిని జైళ్లలో పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించే బడ్జెట్ కేటాయింపులపై కూడా చర్చ లేదని, అలాంటి బీజేపీ నాయకులను గెలిపించడం అంటే ప్రజాస్వామ్యాన్ని చేతులారా నియంతలకు అప్పజెప్పడమేనని అన్నారు. మతోన్మాద బీజేపీని ఓడించి ప్రజా గొంతుక.. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం పోచంపల్లి మండలానికి చెందిన సీపీఐ నాయకులు సీపీఐ(ఎం) ప్రజాసంఘాల్లో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, వెంకటేష్, కూరపాటి రమేశ్, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, నాయకులు పగిళ్ల లింగారెడ్డి, కోడే బాలనర్సింహ, కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, ఎస్‌డబ్ల్యూఎఫ్, సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు కుంభం జనార్దన్, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

12 ఎంపీ స్థానాలిస్తే మళ్లీ కేసీఆర్‌దే హవా..

- ఆరు నెలల్లో రాష్ట్రంలో పెను మార్పులు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ-కల్వకుర్తి/అచ్చంపేట

పార్లమెంటు ఎన్నికలలో రాష్ట్రంలో 12 ఎంపీ స్థానాలలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే మళ్లీ కేసీఆర్‌దే హవా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా బుధవారం కల్వకుర్తి, అచ్చంపేటలో నిర్వహించిన రోడ్ షోల్లో కేటీఆర్ ప్రసంగించారు. ఆరు నెలల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించ బోతున్నాయని చెప్పారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ బడేభాయి, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చోటాభాయి మాదిరిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కాలేదన్నారు. మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం ఇవ్వకున్నా హామీలన్నీ అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు. పచ్చి అబద్ధాలు చెబుతున్న కాంగ్రెస్‌ను ఎన్నికల్లో ఓడించాలని కోరారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని ఇప్పటికీ దిక్కులేదని అన్నారు. ఊసరవెల్లి రంగులు మార్చినట్టుగా రేవంత్ రెడ్డి తారీకు మారుస్తారని, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతుబంధు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని నడపడం



అంటే పాను డబ్బా నడపడం కాదని ఎద్దేవా చేశారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి బీజేపీలోకి పోతాడని ఆరోపించారు.

ప్రవీణ్ కుమార్‌ను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి గౌరవం పెరుగుతుందని, అభివృద్ధిలో ముందుంటుందని అన్నారు. గురుకులాల కార్యదర్శిగా లక్షలాదిమంది విద్యార్థులకు సేవ చేసిన వ్యక్తి ప్రవీణ్ కుమార్ అని, అచ్చంపేట ప్రాంతంలో చదువుకున్న వ్యక్తికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకుండా తెలంగాణ సాధించిన కేసీఆర్ పక్కన నిలబడి మీ ముందుకు వచ్చాడన్నారు. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపోతే మరిన్ని ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. మోడీ పాలనలో దేశంలో 2 కోట్ల ఉద్యోగాలు రాలేదని, బీజేపీకి మత విద్వేషం తప్ప, అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మతం పేరుతో విషం చిమ్ముతున్న బీజేపీకి ఓటు వేయొద్దని సూచించారు. నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు పార్టీకి వెన్నుపోటు పొడిచి బీజేపీలో చేరారని, బీఆర్ఎస్ ఆయనకు ఏం తక్కువ చేసిందని పార్టీ వీడారో అచ్చంపేట ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దవుతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రిజర్వేషన్లు కోల్పోతారని చెప్పారు. రిజర్వేషన్లు రద్దు చేస్తానన్న మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ రోడ్ షోలో మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజు, మున్సిపల్ చైర్మెన్ నరసింహ గౌడ్, నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పచ్చి మాంసం తినే పులి స్తోత్రాలు వల్లించినట్టుంది

- అబద్ధానికి, అవినీతికి అంగిలాగేస్తే సంజయ్.. కుర్తా వేస్తే మోడీ
- అవినీతి పరులంతా బీజేపీలో చేరగానే పునీతులవుతారు.. : రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

"ప్రధాని మోడీ వేములవాడ రాజన్న సాక్షిగా.. పచ్చిమాంసం తినే పులి స్తోత్రాలు వల్లించినట్టు గా కాంగ్రెస్‌పై అబద్ధాల ప్రచారం చేసి జారుకున్నారే తప్ప.. ఇక్కడి ప్రజల కోసం ఒక్క హామీ ఇవ్వలేదు.. కనీసం అభివృద్ధి సోయి లేని బీజేపీ అభ్యర్థి కూడా మోడీ భజనతోనే సరిపెట్టుకున్నారు. రక్షణ రంగంలో ఆయుధాలు దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామని మాట్లాడిన మోడీ అబద్ధాలకు హద్దు లేదా? అబద్ధానికి, అవినీతికి అంగిలాగేస్తే బండి సంజయ్, కుర్తా పైజామా ఇస్తే నరేంద్ర మోడీ" అంటూ రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. వేములవాడలో బుధవారం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం మోడీపైనా, బండి సంజయ్‌పైనా విమర్శలు గుప్పించారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేశామన్న మోడీ అక్కడ శాంతి నెలకొందా? అనేది చెప్పాలని, నిజంగా అక్కడ శాంతి నెలకొంటే బీజేపీ ఎందుకు ఎన్నికల్లో పోటీ చేయలేదని ప్రశ్నించారు. కాశ్మీర్‌లో మూడు లోక్‌సభ సీట్లు ఉంటే.. ఒక్క సీటులోనూ అభ్యర్థిని పోటీలో పెట్టకుండా పారిపోయింది వాస్తవం కాదా? అని నిలదీశారు. రాజకీయాల కోసం రక్షణ బలగాలను వాడుకున్న ద్రోహ చరిత్ర మీదంటూ విమర్శించారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన విద్యుత్ కేపాసిటీ కేవలం 1300 మెగావాట్లని, దాన్ని 4 లక్షల మెగావాట్లకు పెంచింది కాంగ్రెస్ పార్టీనేనని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, కరెంటు, హరిత విప్లవం, రైతులకు బ్యాంకు లోన్లు, సబ్సిడీ, కనీస మద్దతు ధర వంటి ఏర్పాట్లు చేసి 40 కోట్ల ఎకరాలు సాగయ్యే స్థితికి దేశాన్ని తెచ్చామని తెలిపారు. తిండి గింజల దిగుమతి నుంచి అన్నపూర్ణ దేశంగా మార్చామని చెప్పారు. కానీ, అవినీతికి మారు పేరుగా ఉన్న బీజేపీ ఈడీ, సీబీఐ విచారణ జరుగుతున్న నేతలు తమ పార్టీలో చేరగానే పునీతులను చేస్తున్నారని విమర్శించారు. ఆదర్శ స్కాం ఆద్యుడు అశోక్ చవాన్‌కు రాజ్యసభ సీటు, కోల్ స్కాం కింగ్ పిన్ మధు కోడాకు, రూ.70 వేల కోట్ల ఇరిగేషన్ స్కాంలో ఉన్న అజీత్ పవార్ సతీమణికి, ఢిల్లీ లిక్కర్ కేసు అప్రూవర్ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి లోక్‌సభ సీటు ఇచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఆంధ్రా మాల్యాలుగా పేరున్న సీఎం రమేష్‌కు ఎంపీ టికెట్, సుజనా చౌదరికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని, ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలోని అవినీతిపరులంతా బీజేపీలో చేరగానే కేసులు ఎత్తివేసిన చరిత్ర ప్రధాని మోడీదని అన్నారు. కరీంనగర్‌కు ఒక్క జాతీయ ప్రాజెక్టు, కంపెనీ ఇవ్వకున్నా.. తనకు టికెట్ వస్తే చాలన్నట్టు ఎప్పుడూ మోడీ జపం చేయడం తప్ప సంజయ్ ఏం చేశారని ప్రశ్నించారు. పరస్పర డబ్బా తప్ప.. ఆత్మస్తుతి, పరనిందలతో పూట గడుపుకుంటున్న మోడీకి, ఇక్కడ సంజయ్‌కి ఓటమి తప్పదని హెచ్చరించారు.

రేవంత్‌రెడ్డిది బాధ్యతారహిత ఆరోపణ

- శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు
- రాష్ట్రానికి నేడు అమిత్‌షా, రేపు మోడీ రాక : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి రిజర్వేషన్లపై బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. ఇది శాంతిభద్రతలకు సంబంధించిన అంశమన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు గురువారం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, శుక్రవారం ప్రధాని మోడీ, 11న రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాష్ట్రానికి రాబోతున్నారని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్లపై బీజేపీని టార్గెట్ చేసి ఇరకాటంలో పెట్టే కుట్రను కాంగ్రెస్ చేసిందన్నారు. ఆ పార్టీ ఫెయిల్యూర్‌ను తమ మీద మోపాలని చూసిందని విమర్శించారు. రిజర్వేషన్ల సమస్యను ప్రజలెవ్వరూ సీరియస్‌గా తీసుకోవడం లేదన్నారు. బీజేపీ అభ్యర్థులకు పెరుగుతున్న ఆదరణను చూసి సీఎం రేవంత్‌రెడ్డిలో కలవరం మొదలైందని చెప్పారు. ముగ్గురు జర్నలిస్టులను జైలు లో వేస్తే సర్దుకుంటుందని సీఎం అహంకారంతో మాట్లాడటాన్ని తప్పుబట్టారు. ఆయన ఒక రీసెర్చ్ టీమ్‌ను పెట్టుకున్నారనీ, ఆ టీమ్ అందించే కొత్తకొత్త తిట్లను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ అనే నిజాం పోయి కొత్త నిజాంగా తానొచ్చినట్టు రేవంత్‌రెడ్డి ఫీలవుతున్నారని దెప్పిపొడిచారు.



అబద్ధాలను ప్రచారం చేయడంలో కేసీఆర్ కుటుంబంతో రేవంత్‌రెడ్డి పోటీపడుతున్నారని విమర్శించారు. ఈ విషయంలో వారికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చన్నారు. రైతు భరోసాపై తాము ఈసీకి ఫిర్యాదు చేయలేదనీ, ఈ విషయంలో తమపై బురద జల్లేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని చెప్పారు. ఎన్నికల కోడ్ వస్తుందని తెలియదా? ముందే రైతు భరోసా నిధులను ఎందుకు విడుదల చేయలేదు? అని ప్రశ్నించారు. దక్షిణ భారతీయులు ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారని కాంగ్రెస్ నేత శ్యామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. హైదరాబాద్‌ను యూటీ చేస్తారంటూ బీఆర్ఎస్ నేతలు అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చించేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. భువనగిరి అభివృద్ధి కోసం వంద కోట్ల రూపాయలతో డీపీఆర్ సిద్ధమైందనీ, దీనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. అనంతగిరి కొండల అభివృద్ధికి కేంద్రం రూ.100 కోట్లకు అనుమతి ఇచ్చిందని గుర్తుచేశారు. కోమటిరెడ్డి టూరిజం మంత్రి కాదు కాబట్టి ఆయనకు ఈ విషయం తెలియదన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా జి.ప్రేమేందర్‌రెడ్డి

ప్రకాశ్‌రెడ్డి, కాసంకు నిరాశే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ స్థానం నుంచి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి పోటీచేయనున్నారు. ఈ మేరకు బుధవారం ఆ పార్టీ జాతీయ నాయకత్వం ప్రకటించింది. ఆయన గురువారం ఆయన నల్లగొండలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్లకు దాఖలుకు గురువారమే చివరి రోజు. వాస్తవానికి ఈ స్థానం నుంచి టికెట్ కోసం బీజేపీ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు తదితరులు ప్రయత్నించినప్పటికీ నిరాశే మిగిలింది. చివరగా కిషన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన వ్యక్తి ఎంపిక జరిగింది. వారిద్దరి కంటే ఆర్థిక వనరులు ప్రేమేందర్‌రెడ్డి వద్ద ఎక్కువగా ఉండటం వల్లనే జాతీయ నాయకత్వం ఆయన వైపు మొగ్గు చూపినట్టు ప్రచారం జరుగుతున్నది.